పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్
(సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ..



ప్రకాశం జిల్లా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం భూ బదిలీ పత్రం, ఇళ్లు కట్టుకోడానికి మంజూరు పత్రాలు నేడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్
(సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ..



'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసిన 31.19 లక్షల ఇళ్ల స్థలాలను ఆ పేద అక్కచెల్లెమ్మల పేరు మీద సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ కూడా చేసి కన్వేయన్స్ డీడ్స్ అందించే కార్యక్రమాన్ని నేడు ఒంగోలులో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 23 పేజీలు: 12 వెల: 6.50

పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కలను సాకారం చేస్తూ.. రికార్డు స్థాయిలో 31 లక్షలకు పైగా ఇళ్లపట్టాలు అందించడమే గాక దేశంలోనే తొలిసారిగా లబ్ధిదారులకు ఆ స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ వారి పేరు మీదనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

# పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం భూ బదిలీ పత్రం, కట్టుకోడానికి ఇళ్లు కూడా మంజూరు చేసి, ఆ పత్రాలు కూడా పంపిణీ.. దీంతోపాటు 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసిన 31.19 లక్షల ఇళ్ల స్థలాలను ఆ పేద అక్కచెల్లెమ్మల పేరు మీదుగానే సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ కూడా చేసి కన్వేయన్స్ డీడ్స్ అందించే కార్యక్రమాన్ని నేడు ఒంగోలులో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

## రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ ద్వారా కలిగే ప్రయోజనాలు..

- పదేళ్ల తర్వాత ఇంటి స్థలంపై అన్ని హక్కులు ఉండేలా లబ్ధిదారుల పేరిట గ్రామ/వార్డు సచివాలయాల్లోనే, ఇప్పుడే ఉచితంగా స్థలాల రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్ కూడా అందజేత..
- రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ.. ఇప్పటికే దాదాపు 15 లక్షల రిజిస్ట్రేషన్లు పూర్తి.. శరవేగంగా మిగిలిన రిజిస్ట్రేషన్లు కూడా పూర్తి..
- గ్రామ/వార్డు సచివాలయాల్లో ఉన్న జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ (జెఎస్ఆర్వో) డేటాబేస్‌లో వివరాలన్నీ పదిలం.. ఎప్పుడైనా ఈ జెఎస్ఆర్వోలలో సర్టిఫైడ్ కాపీ పొందే అవకాశం.. ఫోర్జరీ గానీ, ట్యాంపర్ చేయడానికి గానీ ఆస్కారమే ఉండదు..
- పదేళ్ల తర్వాత ఆటోమేటిక్‌గా క్రయ, విక్రయ, దాన, వారసత్వ హక్కులతో సహా పూర్తి హక్కులు.. అత్యవసర సమయాల్లో ఇంటిని అమ్ముకునే వీలు.. అమ్ముకునే సమయంలో ఎన్వోసీ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు..
- ఎలాంటి లింకు డాక్యుమెంట్ల అవసరం లేకుండానే నేరుగా రిజిస్ట్రేషన్..

## పేదలకు పక్కా గృహాల కల్పనలో దేశంలోనే అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్..

- అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా 71,811 ఎకరాల్లో 31.19 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల పట్టాల పంపిణీ..
- ఒక్కో ప్లాట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ. 2.5 లక్షల నుంచి రూ.15 లక్షల దాకా పలుకుతున్న నేపథ్యంలో ఆ కనీస విలువ రూ. 2.5 లక్షల చొప్పున లెక్కించినా ఇళ్ల పట్టాల విలువ రూ. 76,000 కోట్ల పైమాటే..
- దీంతో పాటు సుమారు రూ. 60,000 కోట్ల వ్యయంతో 22 లక్షల ఇళ్ల నిర్మాణం..
- ఇందులో ఇప్పటికే 8.9 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించిన జగనన్న ప్రభుత్వం..
- రాష్ట్రవ్యాప్తంగా 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్లలో రూ. 32,909 కోట్ల వ్యయంతో నీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజీ, సీవరేజ్, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన..
- ఇంటి స్థలం ఉచితంగా ఇవ్వడమే కాకుండా యూనిట్ కు రూ.1.80 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తూనే.. మరోవైపు పావలా వడ్డీకి రూ.35 వేలు చొప్పున బ్యాంకు రుణం.. దీంతో పాటు ఉచితంగా ఇసుక ఇవ్వడం ద్వారా రూ.15 వేలు, సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించడంతో ఇంకో రూ. 40 వేల మేర లబ్ధి.. మొత్తంగా ఒక్కో లబ్ధిదారునికి రూ. 2.70 లక్షల మేర లబ్ధి చేకూరుస్తున్న జగనన్న ప్రభుత్వం.. మౌలిక వసతుల కల్పనతో ప్రతి ఇంటికి సగటున మరో రూ. 1 లక్ష లబ్ధి..
- తద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు ప్రాంతాన్ని బట్టి ఆ ఇంటి విలువ రూపేణా కనీసం రూ. 6 లక్షల నుండి రూ.20 లక్షల వరకు లబ్ధి.. రాష్ట్ర వ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో కనీసం రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల సంపద.. అడ్డంకులను అధిగమిస్తూ రాష్ట్రంలో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు..

## ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. నేడు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ..

అర్హులైన 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ..


మల్లేశ్వరపురం, అగ్రహారం, యరజర్ల, వెంగముక్కలపాలెం గ్రామాల్లో 536.11 ఎకరాల భూసేకరణ చేసి రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్ అందజేత..

భూమి కొనుగోలు, జగనన్న టౌన్‌షిప్‌ల అభివృద్ధికి రూ. 210 కోట్లు.. లే అవుట్ల అభివృద్ధికి రూ. 21.33 కోట్లు కేటాయించిన జగనన్న ప్రభుత్వం..





వైఎస్సార్ జగనన్న కాలనీ, సామర్లకోట



వైఎస్సార్ జగనన్న కాలనీ, సజ్జలదిన్నె

ఇళ్లు, ఇళ్ల పట్టాలకు సంబంధించిన సహాయం, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్



వైఎస్సార్ జగనన్న కాలనీ, బొబ్బిలి



వైఎస్సార్ జగనన్న కాలనీ, పరవాడ

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు, శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మాన ప్రసాద రావు, రెవెన్యూ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా ఒంగోలులో 23 ఫిబ్రవరి 2024న ఉదయం 10 గంటలకు 'పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వహక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ' ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

23-2pg2exHMNWJQETC.qxd:23-2pg2exHMNWJQETC.qxd 01/01/01 7:50 AM Page 1





గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# ప్రజాదరణలో మోడీ టాప్!

## అంతర్జాతీయ సర్వేలో వెల్లడి

### రెండో స్థానంలో మెక్సికో అధ్యక్షుడు, మూడో స్థానంలో స్విస్ ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రజాదరణలోప్రధాని నరేంద్రమోడీకి తిరుగులేని ఆదరణ ఉన్నట్లు మరోసారి రుజువు అయింది. దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా మోడీకి ఆదరణ ఉన్నట్లు ఒక అంతర్జాతీయ సర్వేలో తేలింది. మార్నింగ్ కన్సల్ట్ సర్వే విడుదలచేసిన ర్యాంకింగ్స్ జాబితాలో భారత ప్రధాని నరేంద్రమోడీ 77శాతం రేటింగ్‌తో టాప్‌లో నిలిచారు. భారత ప్రజాస్వామ్య కేంద్రప్రభుత్వ విధానాలు, సంస్కరణలు దేశాన్ని అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి. ఈ ఏడాది తొలిక్వార్టర్కు సంబంధించి సేకరించిన డేటాతో ఈ లిస్టును వెలువరించినట్లు మార్నింగ్ కన్సల్టేషన్స్ తెలిపింది. ఆయా దేశాలకు చెందిన పౌరుల అభిప్రాయాలను క్రోడీకరించి వారం రోజుల సగటు అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని నివేదిక తయారుచేసినట్లు వెల్లడించింది. మోడీ తర్వాతస్థానంలో 64శాతం రేటింగ్‌తో మెక్సికో అధ్యక్షుడు మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ నిలిచారు. స్విట్జర్లాండ్‌ప్రధాని అలైన్ బెర్సెట్ 57శాతం రేటింగ్‌తోమూడో ర్యాంకును దక్కించుకోగా పోలండ్‌ప్రధాని డొనాల్డ్ టస్క్ 50శాతం రేటింగ్‌తో నాలుగోస్థానంలోను ఐదో స్థానంలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా 47శాతం రేటింగ్‌తో నిలిచారు. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని అల్బనీస్ 45శాతంరేటింగ్‌తో ఆరోస్థానంలో ఉంటే తర్వాత స్థానాల్లో వరుసగా ఇటలీప్రధాని జార్జియా మెలోని 44శాతం, స్పెయిన్‌ప్రధాని పెడ్రో సాంచెజ్ 38శాతంతో ఉన్నారు. కాగా ఈ జాబితాలో భారత సంతతికి చెందిన వ్యక్తి బ్రిటన్ ప్రధాని రిషి సునక్ 27శాతం జనాదరణతో 12వ స్థానం దక్కించుకున్నారు.

## 15 యేళ్లలో భారీగా ఆస్తులు కూడబెట్టిన ఎంపీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలోని 23 మంది ఎంపీల ఆస్తుల విలువలు గడచిన 15 ఏళ్లలో భారీగా పెరిగాయి. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మేనకాగాంధీలు ఆస్తులు సగటున వృద్ధిచెందాయని సర్వేలో తేలింది. 2004నుంచి ఆ ఎంపీలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ ఎంపీల ఆస్తులు సగటున 35.18 కోట్లనుంచి సుమారు 402 కోట్లవరకూ గడచిన 15 ఏళ్లలోపెరిగాయని అంచనావేసారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఏ డిఆర్ సంస్థ ఈనివేదిక విడుదలచేసింది. కర్ణాటకకు చెందిన బీజెపి ఎంపి రమేష్ జిగజిణాగి ఆస్తులు అత్యధికంగా వృద్ధిని నమోదుచేసాయి. ఆయన ఆస్తుల విలువ సగటున 9098శాతంపెరిగింది. 2004లో 54.8 లక్షలు మాత్రమే ఉన్న ఆయన ఆస్తులు 4019 నాటికి 50.41 కోట్లకు పెరిగాయి. ఆరాష్ట్రానికి చెందిన మరో ఐదుగురు ఎంపీలు తమ ఆస్తుల్ని వృద్ధిచేసిన వారిలో ఉన్నారు. జీఎం సిద్దేశ్వర్ ఆస్తులు 5.02 కోట్లనుంచి 38.01 కోట్లకుపెరిగాయి. అంటే ఆస్తులవిలువ సుమారు 656 శాతంపెరిగింది. డీవీ సదానందగౌడ ఆస్తులు 46.39 లక్షలనుంచి 20.93 కోట్లకు చేరాయి. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి ఆస్తులు 77 లక్షలనుంచి 11కోట్లకు పెరిగాయి. అంటే 1335శాతం వృద్ధిని నమోదుచేసింది.

# రేషన్‌తో రాగిపిండి పంపిణి

>>జొన్నల కొనుగోలుకు పౌరసంబంధాల సంస్థ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. దీని ప్రకారం మరో 20వేల టన్నుల వరకు జొన్నలను సేకరించనుంది. ఇందులో రాష్ట్ర అవసరాలకు పోనూ మిగిలిన వాటిని ఎఫ్‌సిఐకి అందించనుంది. తద్వారా రాష్ట్ర రైతులకు పూర్తి మద్దతు దక్కేలా చర్యలు చేపడుతుంది. పిడిఎస్‌లో పౌష్టికాహారం అందిచాలన్నదే తమ లక్ష్యమని సిఎం జగన్ స్పష్టం చేసారు. అందుకే నాణ్యమైన ఫోర్టిఫైడ్ బియ్యంతో పాటు రాగులు, జొన్నలు, ఫోర్టిఫైడ్ గోధుమ పిండిని సరఫరా చేస్తున్నామన్నారు. రాగులకు వినియోగదారుల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. వాటిని మిల్లింగ్ చేసుకుని వాడుకునేందుకు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై పలు విజ్ఞప్తులు ప్రభుత్వం నుంచి వచ్చినట్లు సిఎం జగన్ తెలిపారు. అందుకే రాగిపిండిని ఇవ్వాలని నిర్ణయించారన్నారు. కిలో ప్యాకెట్లు రూపంలో రూ.11కే మార్చి నుంచి అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రాగులను ప్రాసెసింగ్ చేసి, పిండి ఆడించి, ప్యాకింగ్, రవాణా చేసేందుకయ్యే ఖర్చులకు మాత్రమే ధరగా నిర్ణయించామన్నారు. గోధుమ పిండికి మంచి డిమాండ్ ఉందన్నారు. పిడిఎస్‌లో అందిస్తున్న పోర్టిఫైడ్ గోధుమ పిండికి మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రతి నెలా 2,500ల టన్నులనుంచి 5000వేల టన్నుల వరకు వినియోగం ఉంటుందన్నారు. ఇదే గొదుమ పిండినని కేంద్ర ప్రభుత్వం భారత్ బ్రాండ్ పేరుతో కిలో రూ.27.50 ఇస్తుంటే ,రాష్ట్రంలో కిలో రూ.16కు అందిస్తున్నారన్నారు. మార్కెట్ రేటు కంటే తక్కువకే నాణ్యమైన గోదమపిండి లభిస్తుందన్నారు. రేషన్ డీలర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రోత్సాహకాన్ని ఇస్తునే రేషన్‌దారులకు ప్రత్యేక వాహనాల్లో ఇంటికి బియ్యం, రాగిపిండి, ఇతర రేషన్ పంపిస్తున్నామన్నారు. ఏ విధంగానైనా పేద ప్రజలకు పూర్తి స్థాయి సంతృప్తి కలిగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోర్టిఫైడ్ రైస్, పోర్టిఫైడ్ గోదుమలపై మంచి ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు. రేషన్‌తో పాటు రాగి పిండి పంపిణీని క్రమంగా రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు. క్షేత్ర స్థాయి నుంచి సివిల్ సప్లయిస్ అధికారులు రేషన్ గిడ్డంగులపైన, పంపిణీ విధానంపైన దృష్టి పెట్టాలన్నారు.

# ఆకాశంలో యుద్ధవిమానాల విన్యాసాలు

## ప్రతిష్టాత్మకంగా మిలాన్24.. సత్తా చూపిన భారత నావికాదళం

**విశాఖసిటీ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** యుద్ధ విమానాల మెరుపు వేగంతో విన్యాసాలు ఆకాశం దద్దరిల్లిపోయింది. మిలాన్-24 లో భాగంగా గురువారం ఆర్‌కె బీచ్ రోడ్డులో ఘనంగా భారత నావికాదళం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర సహాయ మంత్రి ఆజయ్‌భట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మిలాన్ 24 అంతర్జాతీయ నగర పరేడ్‌లో గర్వించదగిన దేశాలకు ప్రాతినిధ్యం వహించినందుకు విదేశీ ప్రతినిధులకు, నౌకలు, విమాన సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. భారత నేవీ తన యొక్క ఎయిర్ క్రాఫ్ట్ ద్వారా విస్మయపరిచే ఎయిర్ పవర్ డెమోని చూసామని అద్భుతమైన ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌తో ఆకర్షితులయ్యామని తెలిపారు. విశాఖపట్నం సముద్రానికి గొప్ప చరిత్ర ఉందని సంప్రదాయంతో భారతీయ నావికాదళంతో సత్ సంబంధాన్ని కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్ మాట్లాడుతూ ఐఎన్ఎస్ విశాఖపట్టణం నౌక స్వదేశీపరిజ్ఞానంతో రూపొందించినట్టు తెలిపారు. నేవీ లాంగ్ స్టాండింగ్ విదానం ఎంతో ప్రయోజనకరమన్నారు. యాంటి పాలసీ, అరేబియన్ సీ తదితర



అంశాలు మన దేశ వాణిజ్య విభాగాలకు ఎంతో ఉపకరించనున్నట్టు ఆయన తెలిపారు. భారత్ మారిటైం విధానాలు ఫలప్రదమవుతున్నట్టు ఆయన తెలిపారు. మారిటైం విధానాలు ప్రపంచ దేశాలతో సంయుక్త ఆపరేషన్స్ ద్వారా మరింత బలోపేతం చేయడం దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపకరిస్తుందన్నారు.
సముద్రంలో యుద్ద నౌకలు ఏర్పాటు చేసి వాటికి మిరమిట్లుగొలిపే విద్యుత్ దీపాలు అలంకరించారు. అలాగే బానాసంచా కాల్పులతో బీచ్ హోరెత్తింది.




గురువారం విజయవాడలో ప్లకార్డులతో ధర్నా చేస్తున్న పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

# 'చలో సచివాలయం' ఉద్రిక్తం

>> పూర్తి స్థాయిలో నిర్వహించాలని పోరాడుతున్నాం, ఇందుకు మా పార్టీ శ్రేణులు తరలివస్తున్నాయి. ఎందుకు తమను ఆపాలని ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. మేము ఉగ్రవాదులమా, అరాచక శక్తులమా అంటూ మండిపడ్డారు. ఎపిలో నియంత్రత్వం రాజ్యమేలుతుంది. ఎందుకు తమ పార్టీ నేతలను ఆయా జిల్లాలో నిర్బంధించారో చెప్పాలన్నారు. ఈ ప్రభత్వాన్ని గద్దెదించి తీరుతామన్నారు. తమ ఆందోళన డిఎస్సీ విషయంలో కొనసాగుతుందన్నారు. పోలీసులకు బెదిరిపోయే రకం తాము కాదన్నారు. భయం తన రక్తంలో లేదని వ్యాఖ్యానించారు. వైకాంగ్రెస్ పార్టీ నియంత పాలనలో మెగా డిఎస్సీని దగా డిఎస్సీ చేసారన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా నిలబడితే అరెస్ట్ చేస్తున్నారు. మమ్మల్ని ఆపాలని చూసే మీరు ముమ్మాటికి నియంతలే, 23వేల పోస్టులు భర్తీ చేస్తామనిచెప్పి, కేవలం 6వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలన్నారు. సీనియర్ నేత గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ రాత్రి నుంచి పోలీసుల దమన కాండ కొనసాగుతుంది. అక్రమంగా కేసులు పెడుతున్నారు. పార్టీ కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్ట్ చేస్తున్నారు. జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిల దీక్ష కొనసాగుతుందన్నారు. షర్మిల దీక్షకు తమ మద్దతు ఉంటుందని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ స్పష్టం చేసారు. సిఎం జగన్ మోసాలతో కాలక్షేపం చేస్తున్నారన్నారు. చలో సచివాలయం నిర్వహించి తీరతామన్నారు. ఉదయం నుంచి ఆంధ్రరత్న భవన్ వద్ద పోలీసులు మోహరించి ఉన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షర్మిల ఇతర నాయకులను అరెస్ట్ చేసారు. కార్యకర్తల తీవ్ర ప్రతిఘటన నడుమ షర్మిలను పోలీసు అరెస్ట్ చేసి ప్రత్యేక వాహనంలో తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంలో షర్మిల వాహనం మెట్లు ఎక్కుతూ రెండుసార్లు కిందపడ బోయారు. పోలీసులు ఆమెను చాకచక్యంగా కిందపడకుండా వాహనంలోకి ఎక్కించారు.
ఇది గమనించి కార్యకర్తలు రెచ్చి పోయి పోలీసులపైకి దూసుకుని వచ్చారు. కాంగ్రెస్ నేతలు వారిని వారించి వెనక్కి పంపారు. పోలీసులు షర్మిలతో సహా కాంగ్రెస్ నేతలకు 151 నోటీసు ఇచ్చి విడిచిపెట్టారు. బయటకు వచ్చిన తరువాత పోలీసు అరెస్ట్ చేసిన సందర్భంలో జరిగిన తోపులాటలో నా చేతికి గాయమందని షర్మిల తెలిపారు. తనను అరెస్ట్ చేయించిన వారి అంతు చూస్తానని హెచ్చరించారు.

# 'స్వాముల' కోల్డ్‌వార్

>>గోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు రమణ దీక్షితులు వ్యవహారంపై తీవ్రంగా మండి పడ్డారు. మాజీ అయిన ఆలయ ప్రధాన అర్చకునికి ప్రస్తుత వైసిపి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి గౌరవ ప్రధానఅర్చకులుగా ఐదేళ్ళక్రిందట నియమించిందని, అయితే ఆయన ఆయన కుమారులు ఎవరూ విధులకు రావడం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. వేతనాలు మాత్రం తీసుకుంటున్నారని చెప్పారు. అయితే సోషల్‌మీడియాలో వీడియో గొంతు తనది కాదని రమణదీక్షితులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. అయినా వీడియోపై పూర్తిస్థాయిలో సమగ్రదర్యాప్తుకు టిటిడి కూడా ముందడుగు వేస్తోంది. ఇప్పుడు తిరుమల ఆలయ అర్చకులు, జీయంగార్లు కూడా కలసి మాజీ ప్రధాన అర్చకునిపై యుద్ధం ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయి. 2019లో టిటిడిలో ఆలయ అర్చకులు పదవీవిరమణ చేయాల్సిందేనని అప్పటి టిటిడి పాలకమండలి తీర్మానం చేసి, ఆ స్థానంలో ఉన్న మరికొందరిని ఆలయ ప్రధాన అర్చకులూగా నాలుగు కుటుంబాలనుండి నియమించిన విషయం విదితమే. దీన్ని జీర్ణించుకోలేని రమణదీక్షితులు అప్పట్లోనే వైఎస్సార్సీ అధినేత జగన్‌ను కలసి ఆలయంలో తవ్వకాలు, ఇంకా కొన్ని బలమైన ఆరోపణలు గుప్పించిన విషయం విదితమే.
సాక్షాత్తు దేవుని చెంత నిత్యకైంకర్యాలు, సేవలు చేసే ఆలయ అర్చకులు భక్తులకు దేవునితో సమానంగానే భావిస్తారు. తమ స్వహస్తాలతో దేవుని రూపాన్ని తాకి ఆయన సేవలో తరించే స్వాములకు కూడా భక్తులు అంతే గౌరవం, భక్తిబావం చూపుతారు. ఆలయాల్లో అర్చకులకు కూడా సముచిత స్థానం కల్పించి ,తగిన విధంగా గుర్తింపునిస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయంలో అర్చకుల మధ్య వ్యాఖ్యలు ఎక్కడకు దారితీస్తాయనేది చూడాల్సిందే.

## ఎస్ఐ బ్యాక్ ల్యాగ్ పోస్టుల భర్తీపై సిఎస్, డిజిపిలకు హైకోర్టు నోటీసులు

**విజయవాడ.ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఐ నియామకాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన ఫిర్యాదుపై ఏపీ హైకోర్టు స్పందించింది. ఇందుకు సంబంధించిఇ సాధారణ పరిపాలనాశాఖ ముఖ్య కార్యదర్శి ,హోంశాఖ ముఖ్య కార్యదర్శి,. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు చైర్మన్, డీజీపీలకు నోటీసులు హైకోర్టు జారీ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్.రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ఐ నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు చెందిన 246 బ్యాక్‌ల్యాగ్ పోస్టులను భర్తీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అనుముల వంశీకృష్ణ పిల్ దాఖలు చేసారు. దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మాదాసు జయప్రకాశ్ వాదనలు విన్పించారు. గతంలో ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినప్పటికి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు.

# ఇక 'పరీక్షా' కాలం

>> బాలురు, 3,05,153 మంది బాలికలు హాజరవుతారన్నారు. 6,23,092 లక్షల మంది విద్యార్థులు 3473 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తారన్నారు. వీళ్లు కాక రీ ఎన్రోల్ చేసుకున్న 1,02,958 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు 683 మంది సిట్టింగ్ స్క్వాడ్స్,156 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసామన్నారు. ఓపెన్ స్కూళ్లకు సంబంధించి ఇంటర్ పరీక్షలు మార్చి18 నుంచి 26వరకు మధ్యాహ్నం 2,30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరుగుతాయని తెలిపారు. వీరి కోసం 176 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు76572 మంది పరీక్షలు రాస్తారన్నారు. ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షలు 327 కేంద్రాల్లో జరుగుతాయని తెలిపారు. 34635 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. టెట్ పరీక్షలు 120 కేంద్రాల్లో జరుగుతాయన్నారు. 279685 మంది హాజరవుతారన్నారు. గతరెండేళ్ళగా పూర్తి కట్టుదిట్టమైన చర్యలతో పకడ్బందిగా పరీక్షలను నిర్వహించినట్లే ఈసారి కుడా పరీక్షలను నిర్వహించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును ముందుగానే పరిశీలించి మరోసారి అన్ని సక్రమంగా ఉన్నట్లుగా నిర్ధారించుకోవాలని సూచించారు. కింది స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికారులంతా పూర్తి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. పాఠశాల విద్యా ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, ఇంటర్మీడియట్ విద్యా కమీషనర్ సౌరబ్ గౌర్, పాఠశాల విద్యా శాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, విద్యాశాఖకు సంబంధించిన అధికారులు పి.పార్వతి, డాక్టర్ కెవి శ్రీనివాసుల రెడ్డి, దేవానందరెడ్డి, డాక్టర్ మేరీ చంద్రిక, నాగేశ్వరరావు, ఎంవి కృష్ణారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిడిపి, జనసేన బహిరంగ సభలు

>> జనసేనాధిపతి పవన్‌కళ్యాణ్‌లు పాల్గొంటారని నాయకులు తెలిపారు. ఇంకా ఈసమావేశంలో ఉమ్మడి మానిఫెస్టో రూపకల్పన, ఎన్నికల ప్రచారం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై ఇరుపార్టీల నాయకులు చర్చలు జరిపారు. డ్వాక్రా రుణమాఫిపై సుదీర్ఘంగా చర్చించారు. వాలంటీర్ల వ్యవస్థను కట్టడి చేసేందుకు ఇరుపార్టీలు ప్రత్యేకంగా దృష్టిసారించాయి. వాలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా పెట్టాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వాఖ్యలపై నాయకులు స్పందిస్తూ వాలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా నియమించ వద్దని ఎన్నికల కమీషన్ ఇప్పటికే స్పష్టం చేసిన అంశం చర్చకు వచ్చింది. ధర్మాన వాఖ్యలకు ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకెవెళ్లాలని సమావేశంలో తీర్మానించారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇక జగన్ పాలన అంతం కానున్నదన్నారు. ఆ పార్టీ వర్గాలో అపజయం భయం పట్టుకుందన్నారు. ఎన్నికల ప్రణాళికలో కొన్ని కొత్త అంశాలు చేర్చాలని నిర్ణయించారు. యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తంగిరాల సౌమ్య, జనసేన తరపున కందుల దుర్గేశ్, బొమ్మి నాయకర్, గోవిందరావు, యశస్విని హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య సమన్వయం, ఉమ్మడి కార్యాచరణ, ఉమ్మడి మేనిఫోస్టో రూపకల్నపై చర్చించనున్నారు. జిల్లాల్లో ప్రచార వ్యూహాల కూట్ మ్యాప్‌పైనా ఈ సమావేశంలో చర్చించారు.

## వారం - వర్జ్యం

తేది : 23-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.3.34, ఆశ్లేష రా.7.24
వ.ఉ.6.57-8.44, దు.ఉ.8.59-9.46
2) మ.12.53-1.40, శతభిష కార్తె
శుభసమయం ఉ.9.40-10.15
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సుదూరప్రాంత ప్రయాణాలు సానుకూల పడతాయి. విందులో పాల్గొంటారు

**వృషభం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాదులలో అధిక శ్రమను కలిగి ఉంటారు. దైవదర్శనం.

**మిథునం :** సంజాయిషీలను ఇవ్వవలసి రావచ్చు. ఆర్థికంగా ఈ రోజు అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** జీవితభాగస్వామితో విభేదాలు సమసి పోతాయి. క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

**సింహం :** ప్రభుత్వ పరంగా లాభించవలసిన అంశాలు ఓ కొలిక్కి వస్తాయి. వస్తు కొనుగోలు.

**కన్య :** సరికొత్త వ్యాపారాలు చేసే వారు సన్నిహితమవుతారు. మీ వ్యూహాలు ఫలిస్తాయి.

**తుల :** పెద్దగా అనుభవం లేని అంశాలపట్ల ఈ రోజు దృష్టిని సారిస్తారు. సభలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలం. రుణాలు చేస్తారు.

**ధనుస్సు :** విలువైన కాలాన్ని ఉపయోగించుకుంటారు. కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి.

**మకరం :** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం. ఆర్థిక స్థితిగతులు బాగుంటాయి.

**కుంభం :** సలహాలు సూచనలతో ఇతరులను మార్చలేమని తెలుసుకుంటారు. ధనలాభం.

**మీనం :** సర్వసాధారణమైన విషయాలకు భావోద్వేగం కలిగి ఉంటారు. ఇష్ట దైవదర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 784823
2nd Prize Rs.7000/- 44955
3rd Prize Rs.3500/-
00735 02381 11905 19841 40776
43013 43720 78448 84293 85203
4th Prize Rs.200/-
0364 0437 2149 2301 3945 5229 5990
8887 8891 9596
5th Prize Rs.100/-
1507 3309 3954 4329 6369 6438 6460
7452 8021 9500
6th Prize Rs.50/-
0086 1556 2773 3907 6063 7767 9159
0101 1683 3018 4019 6393 7956 9180
0197 1843 3229 4153 6536 7983 9191
0431 1864 3281 4214 6680 8098 9368
0493 1901 3327 4346 6863 8178 9388
0536 2022 3350 4412 6914 8512 9430
0582 2034 3515 4491 6917 8647 9433
0815 2175 3534 4534 6997 8663 9638
0952 2182 3643 4635 7069 8677 9663
0979 2277 3715 5098 7082 8811 9823
1011 2351 3765 5104 7316 8852
1186 2428 3766 5326 7540 8892
1371 2655 3844 5340 7609 9063
1452 2692 3846 5508 7698 9083
1469 2704 3866 6021 7738 9142

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 482302
2nd Prize Rs.7000/- 65470
3rd Prize Rs.3500/-
10411 16187 32631 42634 68982
75204 82224 83780 86423 95903
4th Prize Rs.200/-
2647 3067 4361 4445 6627 7346 7668
8939 9024 9203
5th Prize Rs.100/-
2387 3430 3515 4368 4744 5329 5350
6175 8445 9483
6th Prize Rs.50/-
0022 1618 3694 5265 6491 7872 9438
0037 1689 3709 5368 6634 7943 9487
0119 1755 3726 5374 6642 8193 9514
0125 1909 3829 5387 6869 8323 9588
0212 2090 3849 5463 6955 8478 9705
0252 2185 3850 5482 7048 8510 9713
0561 2403 3966 5656 7070 8627 9766
0698 2606 4293 5663 7276 8657 9841
0815 2613 4348 5684 7367 8665 9852
0921 2700 4461 5688 7385 8803 9972
0924 2775 4468 5703 7633 8994
0977 3076 4560 5936 7655 9098
1026 3132 4623 6210 7683 9229
1259 3248 4736 6238 7753 9277
1512 3459 4874 6481 7829 9374

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:22/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 135326
2nd Prize Rs.7000/- 91757
3rd Prize Rs.3500/-
00584 00878 05102 23136 33616
38175 42138 56525 62515 83318
4th Prize Rs.200/-
1711 1863 2657 2820 3572 4904 5511
5963 8348 8630
5th Prize Rs.100/-
1546 2415 3209 3520 3588 4154 4637
7340 7882 8774
6th Prize Rs.50/-
0045 1695 3030 4768 6691 7887 9417
0050 1709 3177 4797 6778 7889 9498
0071 1732 3206 4852 6860 7978 9623
0117 1955 3211 4920 6969 8001 9649
0302 2018 3241 4944 7084 8077 9676
0603 2125 3310 5138 7134 8279 9680
0709 2345 3370 5428 7155 8455 9767
0832 2346 3395 5852 7160 8513 9831
0846 2401 3446 6091 7269 8520 9849
0985 2421 3563 6099 7293 8682 9865
1005 2494 3636 6406 7617 8759
1205 2788 3661 6461 7640 8896
1287 2879 3706 6587 7708 8961
1583 2902 4161 6593 7743 9037
1689 2959 4318 6607 7829 9232

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 251600
2nd Prize Rs.7000/- 08852
3rd Prize Rs.3500/-
08330 10302 20346 34130 34581
45165 45813 76330 77977 82773
4th Prize Rs.200/-
0011 0132 2128 2436 4966 5573 5790
7317 7367 9579
5th Prize Rs.100/-
1381 2671 2897 4502 5489 5518 6867
7061 7469 9877
6th Prize Rs.50/-
0013 1648 3144 4866 6612 8202 9358
0027 1772 3147 4956 6636 8268 9445
0336 2015 3161 4964 6718 8290 9473
0379 2204 3226 4969 6813 8350 9497
0533 2211 3233 4981 6860 8521 9555
0582 2275 3480 5002 6905 8591 9717
0606 2341 3662 5121 7038 8609 9786
0749 2362 3688 5207 7064 8651 9873
0877 2534 3881 5338 7071 8656 9875
0976 2609 3968 5439 7082 8682 9975
1342 2704 4087 5740 7119 8796
1383 2927 4266 5786 7180 8816
1512 2935 4315 6388 7395 8966
1523 2962 4391 6504 7398 9009
1610 3117 4567 6534 7424 9052

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 368173
2nd Prize Rs.7000/- 17558
3rd Prize Rs.3500/-
05496 12364 13886 59261 62963
63270 75065 84363 85295 89793
4th Prize Rs.200/-
0507 0739 4982 5006 5535 7690 8688
9211 9488 9527
5th Prize Rs.100/-
1780 1986 5692 6707 7002 7062 7641
8947 9180 9361
6th Prize Rs.50/-
0007 1179 2547 4321 5468 6662 9173
0046 1188 2554 4352 5473 6796 9293
0068 1272 2605 4559 5475 7430 9325
0157 1336 2668 4630 5490 7440 9517
0180 1365 2704 4736 5616 7458 9623
0330 1420 2733 4738 5646 7469 9689
0464 1473 2764 4763 5688 7709 9698
0513 1489 2775 4770 5733 7897 9785
0746 1909 2829 4773 5915 8176 9786
0771 1946 3055 4914 6365 8550 9829
0918 2153 3176 4975 6438 8598
0940 2177 3815 4992 6454 8848
0958 2230 3868 5035 6484 8884
1033 2494 4060 5137 6504 8918
1115 2504 4131 5396 6561 9100

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 863783
2nd Prize Rs.7000/- 77167
3rd Prize Rs.3500/-
24008 29939 35864 47169 52944
57139 59546 80341 83447 97360
4th Prize Rs.200/-
2072 2181 2611 4455 8125 8885 8916
9310 9494 9812
5th Prize Rs.100/-
0491 1671 1815 2890 5539 6359 7242
8097 8637 9065
6th Prize Rs.50/-
0022 1436 3621 5340 6697 7954 9539
0113 1757 3622 5377 6735 8218 9548
0254 1783 3706 5546 6786 8240 9624
0326 1985 3803 5582 6790 8241 9653
0470 2059 3978 5688 6923 8344 9725
0579 2127 3989 5720 6957 8374 9835
0581 2236 4203 5740 6967 8498 9919
0664 2688 4231 5894 7054 8719 9923
0758 2799 4346 6063 7147 8806 9941
1026 3126 4757 6227 7217 8811 9963
1133 3255 4821 6241 7448 8859
1185 3296 4862 6313 7739 9231
1229 3406 5106 6330 7770 9348
1377 3452 5176 6630 7815 9388
1398 3560 5245 6655 7847 9435

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 567884
2nd Prize Rs.7000/- 35853
3rd Prize Rs.3500/-
03771 04682 07807 10327 25519
34533 43277 54483 62953 94121
4th Prize Rs.200/-
1692 1868 1969 3594 4062 4226 6281
6742 9148 9617
5th Prize Rs.100/-
0364 3269 3813 4117 4469 4646 6502
7306 9149 9521
6th Prize Rs.50/-
0066 1211 2545 3718 5630 7819 9199
0076 1264 2578 3963 6020 7949 9230
0092 1276 2580 3982 6033 8108 9390
0099 1347 2671 4173 6149 8228 9407
0148 1444 2690 4290 6496 8360 9499
0171 1451 2707 4407 6553 8362 9522
0433 1531 2765 4421 6661 8463 9531
0601 1537 3013 4429 6765 8586 9535
0614 1549 3352 4906 6773 8608 9601
0644 1763 3419 4907 6856 8817 9823
0648 1978 3449 4938 6914 8820
0718 2023 3460 5031 7030 8830
0848 2081 3497 5249 7050 8846
0893 2227 3504 5254 7153 8905
1159 2253 3534 5431 7437 9075

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 952442
2nd Prize Rs.7000/- 77687
3rd Prize Rs.3500/-
00235 03035 15656 70741 73087
76843 86082 86412 86648 87420
4th Prize Rs.200/-
1043 2199 2511 3182 4573 5265 6709
7218 7252 7859
5th Prize Rs.100/-
1434 2648 4335 5469 5537 6111 6151
6836 6908 9217
6th Prize Rs.50/-
0116 1441 2888 4577 6363 7857 9058
0128 1625 2922 4835 6452 7973 9233
0141 1779 2962 5165 6655 8111 9503
0169 1811 3141 5174 6931 8132 9511
0444 1839 3176 5239 7014 8263 9559
0458 1884 3397 5402 7036 8307 9672
0482 1905 3549 5416 7168 8337 9728
0635 1906 3627 5483 7200 8572 9740
0732 1913 3777 5605 7296 8612 9848
0900 2183 3845 5884 7381 8752 9921
0914 2373 4021 5930 7616 8802
0939 2542 4093 6032 7670 8824
1292 2763 4102 6154 7712 8951
1348 2783 4115 6178 7740 8965
1440 2879 4279 6267 7786 9050

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 665239
2nd Prize Rs.7000/- 43804
3rd Prize Rs.3500/-
14849 22704 30618 44600 51392
57747 58056 68518 91328 93859
4th Prize Rs.200/-
1892 2838 4020 5242 5992 7972 8197
8300 9540 9551
5th Prize Rs.100/-
0169 2647 4057 4572 4998 5543 6412
8301 9429 9487
6th Prize Rs.50/-
0067 1433 2394 3707 5268 7025 8751
0153 1484 2733 3869 5317 7050 8879
0296 1504 2786 3894 5344 7111 9278
0406 1528 2836 3895 5670 7179 9502
0663 1564 3029 3901 5797 7201 9590
0670 1598 3078 4112 5855 7202 9738
0812 1772 3185 4160 6044 7267 9740
0859 1829 3284 4332 6046 7735 9785
0866 1869 3397 4381 6085 7746 9796
1066 1898 3437 4397 6389 8022 9812
1098 2016 3524 4784 6471 8025
1223 2042 3552 4877 6764 8109
1227 2147 3654 4910 6858 8581
1265 2261 3674 5178 6885 8714
1353 2340 3699 5188 6942 8746

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 368965
2nd Prize Rs.7000/- 57924
3rd Prize Rs.3500/-
31814 55974 72343 73123 77008
77684 80423 84261 97608 99400
4th Prize Rs.200/-
0778 1638 2608 3362 4967 6028 6602
6769 7511 9997
5th Prize Rs.100/-
0875 2139 2360 2930 4522 4878 5589
6449 9662 9788
6th Prize Rs.50/-
0198 1630 3130 4630 6321 7777 9121
0225 1677 3246 4668 6407 7902 9130
0325 1722 3409 4688 6522 8345 9245
0399 1776 3424 4865 6611 8547 9273
0501 1778 3431 4881 6668 8558 9369
0574 1880 3536 4935 6961 8635 9550
0630 2052 3573 5008 7381 8652 9617
1024 2152 3895 5013 7432 8699 9777
1025 2181 4008 5183 7482 8765 9856
1068 2316 4034 5187 7485 8910 9923
1099 2337 4102 5280 7556 8963
1266 2589 4364 5306 7623 8995
1290 2596 4370 5645 7653 9002
1368 2918 4405 5887 7734 9018
1374 3044 4471 6237 7758 9116

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 929600
2nd Prize Rs.7000/- 53101
3rd Prize Rs.3500/-
18369 18827 31506 42211 64132
64589 75482 86267 86984 97679
4th Prize Rs.200/-
1095 1454 1665 1681 2171 3292 3632
4834 5254 7565
5th Prize Rs.100/-
0674 1402 2418 3739 3909 3989 4644
8150 8936 9608
6th Prize Rs.50/-
0008 1912 3554 4688 6185 7866 9351
0104 1921 3703 4747 6406 8018 9407
0114 2022 3771 4883 6521 8061 9540
0216 2128 3810 4898 6608 8107 9618
0280 2284 3878 5019 6613 8218 9667
0416 2312 3885 5023 6709 8243 9672
0494 2357 3974 5078 6990 8292 9793
0721 2461 4096 5267 7182 8353 9821
1102 2748 4103 5372 7195 8372 9937
1275 2777 4147 5462 7345 8420 9983
1335 2782 4342 5567 7358 8595
1651 2847 4505 5640 7392 8861
1659 3035 4533 5945 7551 8934
1722 3046 4534 5990 7579 9192
1859 3514 4557 6020 7792 9279

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 417878
2nd Prize Rs.7000/- 63956
3rd Prize Rs.3500/-
17361 28333 28737 39117 41777
52678 63576 74373 85953 96225
4th Prize Rs.200/-
0140 0887 1479 2932 4462 5113 5477
7017 8141 9910
5th Prize Rs.100/-
1232 1831 3494 4303 5351 6237 6392
8539 9799 9819
6th Prize Rs.50/-
0059 1442 3232 4855 5951 7466 9106
0230 1503 3244 5021 5968 7580 9175
0241 1756 3325 5031 6020 7596 9285
0369 1778 3362 5080 6045 7717 9325
0398 1862 3433 5152 6099 7747 9622
0442 1904 3491 5281 6239 7884 9662
0528 2009 3523 5291 6489 7886 9745
0615 2254 3607 5490 6507 7997 9839
0886 2285 3655 5622 6549 8308 9843
0888 2308 3934 5731 6683 8363 9964
1108 2409 4055 5756 6764 8672
1151 3050 4190 5807 7199 8732
1233 3061 4543 5824 7245 8768
1258 3111 4615 5894 7348 8801
1282 3197 4750 5917 7371 8960

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు  : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 23 పేజీలు: 12 వెల: 6.50

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థులు మృతి
నౌక ఢీకొని భారీ వంతెన రెండు ముక్కలు
9లో




# రేషన్‌తో రాగిపిండి పంపిణి

## మార్చి 1 నుంచి పౌర సరఫరాలలో పలు సంస్కరణలు

### చిరుధాన్యాలు, పౌష్టికాహారం సరఫరా

### మంత్రులు, అధికారులతో సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో పలు సంస్కరణలు తీసుకుని వచ్చామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పౌరసరఫరాల శాఖ ప్రజలకు ప్రయోజనం కలిగించే రీతిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. రేషన్‌ను ఇంటి వద్దకు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన నిత్యావసర వస్తువులు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ లబ్దిదారులకు పౌష్టికాహర భద్రతకు పెద్దపీట వేస్తూ రేషన్‌తో పాటు రాగిపిండిని అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ముందు వెనుకబడిన ఉత్తరాంధ్ర. రాయలసీమ జిల్లాల్లో బలవర్ధక ఆహారంగా రాగిపిండిని సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర పౌర సరఫరాల అధికారులతో సిఎం జగన్ రేషన్‌తో పాటు రాగిపిండిని అందించే అంశంపై గురువారం కీలక ఆదేశాలు జారీ చేసారు. ఇందుకు సంబంధించి ఆయన సివిల్ సప్లయిస్ మంత్రి కారూమూరి నాగేశ్వరరావు, అధికార యంత్రాంగంతో వర్చువల్‌గా మాట్లాడారు. మార్చి1 నుంచి కిలో ప్యాకెట్లు రూపంలో దీన్ని అందించనుంది. బహిరంగ మార్కెట్‌లో కిలో రాగిపిండి రూ.40పైనే పలుకుతుండగా ప్రభుత్వ లబ్దిదారులకు కిలో రూ.11కే పంపిణీ చేసేందుకు సిద్దమవుతోందన్నారు. తొలుత శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకగాపల్లి, విశాఖపట్టణం, రాయలసీమలోని వైఎస్సార్,అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి,చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల జిల్లాలో అందుబాటులో తీసుకోచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఒక్కో కార్డుకు ప్రస్తుతం ఇస్తున్న బియ్యంలో కిలో బియ్యంబదులు రాగులు/ జొన్నలను అందిజేస్తోంది. ఈ క్రమంలోనే కార్డుదారులు వాటిని మిల్లింగ్ చేసుకుని వినియోగించుకుంటున్నారు. ఇకపై లబ్దిదారులకు మరింత సౌకర్యవంతంగా ఉండేవిధంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇలా చేయడం పౌరసరఫరాల శాఖ చరిత్రలో ఇదే ప్రథమం అన్నారు. రేషన్ లబ్దిదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో భాగంగా స్దానిక రైతులకు సంపూర్ణ మద్దతు కల్పిస్తూ పౌరసరఫరాల సంస్ద రాగులు,జొన్నలు కొనుగోలుకు చర్యలు చేపట్టింది.

వ్యవసాయ ద్వారా రైతులు చిరుధాన్యాల సాగు వైపుకు తీసుకుని వెళ్తుందన్నారు. ఇందులో భాగంగానే రాయితీపై చిరుధాన్యాల విత్తనాలను అందిస్తోందన్నారు. కొర్రలు కొనుగోలుకు సైతం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మరీ మద్దతు ధరల జాబితాలో చేర్పించింది. కొర్రలకు మార్కెటింగ్ కల్పించే దిశలోను చర్యలు చేపట్టారు. కొర్రలు కోతలకు వచ్చే సమయంలో వాటిని రైతు భరోసా కేంద్రాలు ద్వారా సేకరించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇప్పుడు శ్రీసత్యసాయి, పార్వతీపురం మన్యం, అల్లూరిసీతారామరాజు జిల్లాల్లో రాగులు, అనంతపురం,నంద్యాల,వైఎస్సార్ కడప జిల్లాల్లో జొన్న కొనుగోలును చేపడుతుంది. రైతు భరోసా కేంద్రాలద్వారా ఈ-క్రాప్ ప్రామాణికంగా వ్యవసాయ క్షేత్రం నుంచే పంట ఉత్పత్తులు కొనుగోలు చేస్తూ రైతుకు బాసటగా నిలుస్తోంది,వాటిని ప్రాసెసింగ్ చేసి తిరిగి స్దానిక ప్రజలకు ఉపయోగపడేలా ప్రజా పంపిణీ వ్యవస్ద(పీడీఎస్) ద్వారా పంపిణీ చేస్తోందన్నారు. దీంతో పాటు భారత ఆహర సంస్ద (ఎఫ్‌సిఐ) ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి రాగులను దిగుమతి చేసుకుంటుందన్నారు. ఈ ఖరీఫ్‌లో ఇప్పటి వరకు రాగులు, జొన్నలు కలిపి 6,500 టన్నులకుపైగా సేకరించింది. నంద్యాల జిల్లాలో జొన్నలు గురించి దిగుబడులు వచ్చాయన్నారు. డిమాండ్ ఉండటంతో అదనంగా >>2



గురువారం టెన్త్, ఇంటర్ తదితర పరీక్షలపై సమీక్షిస్తున్న విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ

# ఇక 'పరీక్షా' కాలం

## ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి: మంత్రి బొత్స

### ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న 10,62,221 మంది

### టెన్త్ పరీక్షలకు 6,23,092 మంది హాజరవుతారు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టెన్త్,ఇంటర్, ఎపి టెట్, డిఎస్సీ పరీక్షల నిర్వహణకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పకడ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 1559 పరీక్షా కేంద్రాల్లో 10,62.221 మంది ఇంటరు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే 47,921 మంది అధికంగా పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల పమీపంలో 144 సెక్షన్‌ను అమలు చేయాలన్నారు. ఎక్కడ జిరాక్స్ షాపులు తెరవకూడదన్నారు. టెన్త్, ఇంటర్, ఎపిటెట్, డిఎస్సీ పరీక్షల నిర్వహణకు సంబంధించి గురువారం మంత్రి బొత్స సత్యనారాయణ సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంనుంచి జిల్లా కలెక్టర్లు, పోలీసు,వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, విద్యుత్తు, తపాలా, ఎపీఎస్ఆర్టీసీ శాఖాధికారులతో వర్చువల్‌గా మాట్లాడారు. మార్చి ఆరంభం నుంచి పరీక్షల కాలమన్నారు.

దాదాపు 20లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలతో పాటు టెన్త్ పరీక్షలకు పకబ్బంది ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి మార్చి 30వరకు టెన్త్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం9.30కు టెన్త్ రెగ్యులర్ పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,17,939 మంది >>2

# 'చలో సచివాలయం' ఉద్రిక్తం



షర్మిలను అరెస్టుచేసి తీసుకువెళుతున్న పోలీసులు

### పిసిసి చీఫ్ షర్మిల, పద్మశ్రీ, గిడుగు, తులసిరెడ్డి ప్రభృతులను అరెస్టుచేసిన పోలీసులు

### రాష్ట్రంలో నియంత పాలన : షర్మిల

### తోపులాటలో ఆమె చేతికి గాయం

### మెగా డిఎస్సీ ప్రకటించాలనే డిమాండ్‌తో ఆందోళన

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీ ప్రకటించాలనే డిమాండ్‌తో "చలో సచివాలయం" కార్యక్రమానికి కాంగ్రెస్ పిలుపును ఇచ్చింది. ఈ క్రమంలో ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సహా నేతలను పోలీసులు పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో నిర్బంధించారు. బుధవారం రాత్రి నుంచే షర్మిల కార్యకర్తలతో కలిసి, పార్టీ కార్యాలయంలో బసచేసి, నిద్ర చేసారు. ఆమెనుబయటకు రాకుండా భారీగా మోహరించారు. గురువారం పార్టీ కార్యాలయం వద్దకు రావాలని ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలకు చెందిన నాయకులు గిడుగు రుద్రరాజు,తులసిరెడ్డి,మస్తాన్‌వలీలను అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ నేపధ్యంలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ షర్మిల,పార్టీ కార్యనిర్వహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, గిడుగు,మస్తాన్ వలీ.నరహరిశెట్టి నరసింహరావు సహా పలువురు నేతలు కార్యాలయం వెలుపల ఆందోళనకు దిగారు. వారికి మద్దతుగా సిపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ వెలుపల బైఠాయించి నిరసన తెలిపారు.

దీంతో ఆంధ్రరత్న భవన్‌వద్ద ఉద్రిక్తత నెలకొంది. బైఠాయింపులో పాల్గొనేందుకు వస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు,విద్యార్ధి,యువజన సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. వారిని అక్కడ నుంచి తరిమేపేందుకు ప్రయత్నించారు. దాంతో పోలీసులు,కాంగ్రెస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఈ క్రమంలో పోలీసులపై షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. తమ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందిజరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె ఉద్వేగంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కు, సమస్య లపై ఉద్యమించేందుకు అవకాశం లేదా?, మేము డిఎస్సీను >>2



టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశ దృశ్యం

# 28 నుంచి టిడిపి-జనసేన బహిరంగ సభలు

### సమన్వయ కమిటి సమావేశంలో నిర్ణయం

**విజయవాడ.ఫిబ్రవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్న టిడిపి-జనసేనపార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. ఎట్టి పరిస్ధితుల్లో సిఎం జగన్ తిరిగి అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలనే తలంపుతో పనిచేస్తున్నాయి. రెండు పార్టీల నడుమ క్షేత్రస్ధాయిలో కార్యకర్తల మధ్య అపోహలున్నా తొలిగించి పొత్తులో ముందుకు అడుగుల వేస్తున్నారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యం ఉభయపార్టీలు ముందుకు సాగుతున్నాయి.

ఈ క్రమంలో గురువారం విజయవాడలోని ఓహోటల్‌లో టిడిపి-జనసేన సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈనెల 28వతేదీ నుండి ఉమ్మడి బహిరంగసభలు నిర్వహించాలని నిర్ణయించారు. ముందుగా 28వతేదీ తాడేపల్లిగూడెంలో బహిరంగసభ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈసభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, >>2

# టిటిడిలో ఆలయ 'స్వాముల' కోల్డ్‌వార్

### జీయంగార్ల వ్యవస్థను కించపరిచేలా మాజీ ప్రధాన అర్చకుని వ్యాఖ్యలంటూ ఆగ్రహం

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా ఆవిర్భవించి వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్నారనేది కోట్లాదిమంది హిందు భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢవిశ్వాసంతోనే ఆలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించే ప్రధాన అర్చకులు, అర్చకులు, స్వాములు కూడా నిత్యం స్వామివారి సేవలో తరిస్తుంటారు. ఆలయంలో ఐదు సంవత్సరాల క్రిందట చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు చిలికిచిలికి గాలివానగా మారినట్లు తాజాగా తిరుమల ఆలయంలో స్వామివారి కైంకర్యాల్లో కీలకంగా ఉన్న ప్రధాన అర్చకులు, ఓమాజీ ప్రధాన అర్చకుని మధ్య మాటల యుద్ధం కోల్డ్‌వార్‌గామారింది. ఏకంగా పోలీసుకేసు నమోదు చేసేవరకు పరిస్థితి దారితీస్తోంది. ఇందుకు బుధవారం సోషల్‌మీడియాలో మాజీ ప్రధాన అర్చకులు డాక్టర్ ఏవి రమణదీక్షితులు పేరుతో, ఆయన గొంతుతో ఉన్న ఓవీడియో హల్‌చల్ చేయడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గామారింది. ఏకంగా టిటిడి అధికారులపై, ఆలయంలో నిత్యకైంకర్యాలు నిర్వహించే ప్రధాన అర్చకులు, పర్యవేక్షించే పెద్ద జీయంగారు, చిన్నజీయంగారులపై, ఆలయం లోపల తవ్వకాలు పేరుతో చేసిన వీడియో గుప్పుమంది. చివరకు సిఎం జగన్‌ను కూడా లక్ష్యంగా చేసుకుని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.

దీనిపై ఏకంగా బిసివై పార్టీనేత రామచంద్రయాదవ్ కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు లేఖరాసి సిబిఐ విచారణ కోరడం మరింతగా వివాదాస్పదంగా మారింది. ఇప్పుడు ఈసోషల్‌మీడియాలో వీడియో వివాదంతో తిరుమల ఆలయంలో ప్రధాన అర్చకులు, జీయంగార్లు, పోటు కార్మికులు మండిపడుతున్నారు. అర్చకులు ఆగ్రహంగా ఉన్నారు. రమణ దీక్షితులపై చర్యలు తీసుకోవాలని టిటిడికి విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు టిటిడికూడా అదేస్థాయిలో ఆయనపై పోలీసు కేసువరకు వెళ్ళాలని యోచిస్తుండటం మరో విశేషం. ఈ నేపధ్యంలో గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు వేణు >>2



వార్త


నిజమైన బలం అనేది శారీరక శక్తికాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.

-మహాత్మాగాంధీ

# ఏదీ 'భూ' పరిష్కారం?

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులుచేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి గతంలో తెలంగాణప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇంకా సమస్యల వలయంలో నుంచి బయటపడలేకపోతున్నది. రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి సమస్యల పరిష్కారాలపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కమిటీని నియమించారు. కమిటీ దాదాపు రెండునెలలుగా అన్ని కోణాల్లో అన్ని వర్గాలను సంప్రదించి చర్చించి నివేదిక ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధమైనట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ధరణిలో ఉన్న లోటుపాట్లను సవరించి సమస్యల పరిష్కారంవైపు అడుగులేస్తుందనే ఆశాభావంతో బాధితులు ఎదురుచూస్తున్నారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణి పోర్టల్ కొందరు భూ యజమానులకు కొత్తకష్టాలు తెచ్చిపెట్టాయి. సంస్కరణలు, చట్టాలు ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణ సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? ఆ మేరకు వారికి నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ గతప్రభుత్వం ఈచట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో భూ యజమానులు ఆది నుంచి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్న చిన్న పొరపాట్లకు రైతులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమేకాక ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో అధికారులు చేసి పొరపాట్లకు ఆనాటి నుంచి ఇప్పటివరకు రైతులు ప్రభుత్వాల నుంచి పొందాల్సి న ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అంతేకాదు భూముల విలువలు పెరిగిపోవడంతో ధరణిలో చేతివాటం ప్రదర్శించే కొందరు దళారులు ప్రవేశించి కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజాం కాలం నాటి పటిష్టమైన చట్టం లేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ఆరంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం 1346 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్‌రాష్ట్రంలో భూహక్కుల రికార్డురెగ్యులేషన్, 1358ఫస్లీ పేరుతో మరొక చట్టాన్నితెచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులుచేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిహక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు రూపొందించారు. ఇన్ని చేసినా కచ్చితమైన రికార్డు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాదిఎకరాలు ఆక్రమణలకు గురైనా ఏమీచేయలేని నిస్సహాయకస్థితి. భూముల విషయంలో రాజుల మధ్యకొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూకామందుల మధ్య, చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనంకూడా ఈ పోరాటంలో పాలు పంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటదన్నది నిర్వివాదం. అధికారంలో పార్టీలు మారినప్పుడు, వారి ఆలోచనా ధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూ పోతున్నారు. కానీ ఇప్పటికీ ఏ కేటగిరిలో ఎంత భూమి ఉందో? ప్రభుత్వ భూమిఎంత?అటవీ భూములు ఎంత? ఎవరి ఆధీనంలో ఉన్నాయి?స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనేచెప్పొచ్చు. ఇక పోడు భూముల సమస్య రావణ కాష్ఠంగానే రగులుతున్నది. వాటి పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నట్లు ప్రకటిస్తున్నా సమస్య ఒక కొలిక్కిరాలేదనే చెప్పొచ్చు. 1971లో కేంద్ర ప్రభుత్వం భూగరిష్ట పరిమితి తీసుకురావడంతో భూముల విషయంలో కొంతకదలిక వచ్చిందని చెప్పొచ్చు. 1973 జనవరి ఒకటిన అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం చట్టం చేసింది. కానీ ఆ చట్టాన్ని అమలు చేయడానికి రెండేళ్లు సమయం తీసుకొని 1975 జనవరి నుంచి అమలుకు శ్రీకారం చుట్టడంతో ఆ రెండేళ్ల వ్యవధిలో చాలామంది భూస్వాములకు తమభూములను సర్దుబాటు చేసుకునే అవకాశం దొరికింది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు చివరకు ఎనిమిదిలక్షల ఎకరాలభూమిని సేకరించినట్లు రికార్డుల్లో నమోదుచేసుకొని అందులో ఆరులక్షలనలభైవేల ఎకరాలను భూమిని స్వాధీనంచేసుకొని ఐదులక్షల తొంభై వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేసినట్లు రికార్డుల్లో నమోదుచేశారు. అందులోఅధికశాతం కొండలు, గుట్టలు, సాగు యోగ్యంకానివే ఎక్కువగా ఉన్నాయి. సాగుయోగ్య మైన భూములు లేవనిచెప్పడం లేదు కానీ, వాటిపై ఎన్నో వివాదాలు ఉన్నాయి. ఇలా భూసంబంధమైన సమస్యలపై ఎన్నోచట్టాలు, మార్పులు చేర్పులు చేస్తూనే వచ్చారు. మొన్న గతప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ రికార్డుపరంగా బాగుందనిపించినా క్షేత్రస్థాయిలో భూయజమానులకు రకరకాల సమస్యలు తెచ్చిపెట్టాయి. నూతన ప్రభుత్వం నియమించిన కమిటీ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి ప్రతిపాదనలు చేయాలి. పాలకులు ఏ నిర్ణయం తీసుకున్నా అన్నికోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. భూముల విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లుకాల్చుకున్న పెద్దలెందరో ఉన్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్థిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.



ఆడమ్‌స్మిత్

నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరువళ్లువర్

# ప్రజావాక్కు



## సుప్రీం తీర్పుతో ప్రజాస్వామ్యానికి గెలుపు

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో జరిగిన అక్రమాన్ని నిలువరించి, నిజమైన విజేతకు పట్టం కడుతూ సుప్రీం వెలువరించినతీర్పుఅభినందనీయం. ప్రజాస్వామ్యస్ఫూర్తికి ఆలంబన. జనవరి 30న జరిగిన ఆ ఎన్నికలో రిటర్నింగ్ అధికారి బహిరంగంగా, నిర్లజ్జగా నిబంధనల్నితోసిపుచ్చి, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్‌లకు చెందిన ఎనిమిది ఓట్లని ఉద్దేశ్యపూర్వకంగా చెల్లనివిగా ప్రకటించి అసలువిజేతను వెనక్కినెట్టాడు. పరాజిత బిజెపిఅభ్యర్థిని మేయర్‌గా ప్రకటించాడు. పట్టపగలు, వీడియోల సాక్షిగా బయటపడ్డ ఆ అన్యాయపు ఎన్నికను బిజెపిఏ శషభిషలు లేకుండా తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు సుప్రీంకోర్టు 142ఆర్టికల్ ద్వారా తనకున్న అధికారాన్ని వినియోగించి ఆ ఎన్నిక చెల్లనేరదని చెప్పడమే కాకుండా రిటర్నింగ్ అధికారి రద్దు చేసిన ఓట్లను లెక్కలోకి తీసుకుని అసలు విజేతగా మేయర్‌గా ప్రకటించింది. తప్పు చేసిన అధికారిపై కన్నెర్ర చేసింది.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## నీటి ఎద్దడి

ఈ యేడాది సరిగా వర్షాలు పడకపోవడం, ఫిబ్రవరి నెల నుండే ఎండలు దంచికొడుతుండడంతో భూగర్భజలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడుతుంది. దాదాపు చాలా బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో నీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుంది. మున్సిపల్ పట్టణాల్లో రోజు విడిచి రోజు నల్లా నీరువస్తున్నప్పటికీ ఏమాత్రం సరిపోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో వేసవి తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో నీటి సమస్య తీవ్రం అయ్యే అవకాశం ఉంది. వేసవి పూర్తయ్యేవరకు రోజు నల్లాలు ఇచ్చి నీటి సమస్యను పరిష్కరించాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## బిటి రోడ్లు వేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. కాబట్టి ప్రజా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, ఈరోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి.

-అరుణసాగర్, జోగుళాంబ, గద్వాలజిల్లా

## జాతర కమర్షియల్ అయిందా?

దాదాపు కోటి మందికిపైగా హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పూర్తిగా కమర్షియల్ అయిందని పలువురు తమ సోషల్ మీడియా వేదికల్లో అభిప్రాయపడుతున్నారు. 2020 సంవత్సరం కన్నా ముందు కూడా 50 లలోపు భక్తులు హాజరయ్యే మేడారం జాతరకు 2020 నుండి ఈ భక్తుల సంఖ్య కోటికి చేరింది. దీనికి కారణం సమ్మక్క సారలమ్మలపై ఉన్న అపార నమ్మకం, విశ్వాసం, కోరిన కోరికలను తీర్చే తల్లులుగా ప్రచారం అయింది. ప్రధానంగా కోటికిపైగా భక్తులు వచ్చే ఇక్కడికి వేలసంఖ్యలో బాటరీఆఫ్ టాప్స్, మరుగుదొడ్లు, వైద్యశిబిరాలను ప్రభుత్వంకల్పించాల్సి ఉంటుంది. కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, మేడారంలో చిన్నచిన్న భూములను షాపింగ్ కాంపెల్స్‌గా మార్చి వాటిని వేలం వేస్తారు.

-కె.వెంకట రమణా, హైదరాబాద్

## ఆర్థిక వ్యవస్థ బలోపేతం

బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని సామాజిక ఆర్థిక కోణంలో చూడవలసిఉంది. ఎందుకంటే మహిళలు బస్సెక్కి కాలేజీలకో, ఉద్యోగానికో లేదా కూలి పనులకు వెళతారు. కరోనా సృష్టించిన విలయతాండవం తరువాత ఉపాధి కూలీలు మరింత విస్తృతం అయ్యారు. ఇది ఒకందుకు మంచిదే. మహాలక్ష్మిపథకంవల్ల మహిళల అక్షరాస్యతపెరగడంతోపాటు శ్రామిక శక్తిలోవారి వాటా పెరుగుతుంది. లేబర్ సర్వే రిపోర్ట్ ప్రకారం శ్రామికశక్తిలో మహిళావాటా 17శాతం మాత్రమే. అదే ప్రభుత్వ లెక్కలప్రకారం20శాతం. అది ఈ పథకంవల్ల ఇంకో 10 నుండి 15 శాతం పెరిగినా ఈ పథకం విజయవంతం అవుతుంది. ఆర్థిక శాస్త్ర పరిభాషలో వినియోగం పెంచడం మీదనే ఆర్థిక వ్యవస్థ గొప్పతనం ఆధారపడి ఉంటుంది. అయితే ఈ పథకం వల్ల వినియోగస్థాయి డిమాండ్ ఉత్పత్తి కూడా పెరిగి ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశం ఉంది.

-అవినాష్, జనగామ

## ఆయుర్వేద ఆస్పత్రులు ఏర్పాటు చేయాలి

హోమియో, ఆయుర్వేద వైద్యం నిర్లక్ష్యానికి గురవుతోంది. చాలా మంది డబ్బులు లేక హోమియో, ఆయుర్వేద వైద్యం వైపు వెళ్లడం లేదు. విశాఖ కెజిహెచ్‌లో ఇవి ఉన్నా నామ మాత్రంగా ఆయుర్వేదం దగ్గరకు వెళ్లితే చూడడం లేదు. ఆయుర్వేద వైద్యం చాలా ఖరీదైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆయుర్వేదం, హోమియో ఆస్పత్రులు ప్రారంభించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# హ్యాట్రిక్ విజయంపై మోడీ ధీమా ఏమిటి?

*బిజెపి ఉత్తర భారతంలో ఉన్న తనపట్టుని యధాతథంగా నిలుపు కొని దక్షిణాదిన పుంజుకుంటే ఇప్పటివరకు దేశ చరిత్రలో 1984లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 404 లోక్‌సభ స్థానాల చరిత్రను తిరగరాసి వరుసగా మూడు పర్యాయాలు అధికా రం చేపట్టిన నెహ్రూరికార్డుని సమం చేయటం ద్వారా బిజెపి ఒక సరికొత్త ఇమేజ్‌ని తేవాలని సంకల్పంతో బిజెపి అగ్ర నాయకత్వం లోక్‌సభ ఎన్నికలకు సన్నిద్ధమవుతుంది. గెలు పు ధీమాతో బిజెపి, అపనమ్మకంతో అనైక్యత వ్యూహాలేమితో గందరగోళంగా ఇండియా కూటమి 18వ లోక్‌సభ ఎన్నికల ను ఎదుర్కోబోతున్న సమయంలో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరికి అధికారం కట్టబెట్టబోతున్నారో ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే.*



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ ఏ పార్టీకి విజయావకాశాలున్నాయి. ఏ పార్టీ ఎన్ని లోక్‌సభ స్థానాలను గెలువగలుగుతుంది. ఏ కూటమి అధికారంలోకి రాబోతుందనే అంశంపై దేశవ్యాప్తంగా విస్తృతమైన చర్చ జరుగుతుంది. గత రెండు దశాబ్దాల కాలంలో 2004 నుండి 2024 వరకు యూపీఏ, ఎన్‌డిఏ కూటముల మధ్య అధికార మార్పిడి జరిగిన నేపథ్యంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ఏపక్షం విజయం సాధించి అధికారంలోకి రాబోతుందనే విషయంపై ఆసక్తి నెలకొంది. మూడోసారి లోక్‌సభ ఎన్నికలలో విజయంపై బిజెపి ధీమాను వ్యక్తం చేస్తుంటే బిజెపి విజయాన్ని అడ్డుకోవడానికి 28 రాజకీయ పార్టీలతో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది. కాని లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇండియా కూటమిలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బిజెపి అడుగులు విజయంవైపుకి పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. ఎన్నడూ లేనివిధంగా భారతదేశ రాజకీయాలలో విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉన్నది. లోక్‌సభ ఎన్నికలు జరగక ముందే ఫలితాలు వెలువడక ముందే మోడీ గెలిచిన హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనే ప్రచారం దేశవ్యాప్తంగా జరుగుతుందనే విషయాన్ని గమనించాలి. రాజకీయ విశ్లేషకులు మీడియా సంస్థ, ప్రీపోల్ సర్వేసంస్థలు కూడా మోడీ మూడోసారివిజయం సాధించబోతున్నారనే విషయాన్ని చెబుతుంటే మరొకవైపు రాబోయే లోక్‌సభఎన్నికలలో భారతీయ జనతాపార్టీ కూటమి 400కు పైగా లోక్‌సభ స్థానాలు గెలిచి మూడో పర్యాయం కూడా అధికారంలోకి రాబోతున్నామని మోడీ చెప్తున్నారు. గత పది సంవత్సరాలలో మేము సాధించిన విజయాలే మమ్మల్ని మరొకసారి గెలిపించబోతున్నాయి. ఇక ప్రతిపక్షాలు మరొక దశాబ్దం పాటు విపక్ష బెంచీలకే పరిమితం కావాలని మోడీ చివరి పార్లమెంటు సమవేశాలలో సభసాక్షిగా మాట్లాడారంటే గెలుపుపై భారతీయ జనతాపార్టీ ఎంత ధీమాగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన 272 లోక్‌సభ స్థానాలలో గెలవటం బిజెపికి పెద్దకష్టమేమి కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్ మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 160 లోక్‌సభ స్థానాలుంటే గత లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలనుండి బిజెపి 140 లోక్‌సభ స్థానాలలో గెలుపొందింది. రాబోయే ఎన్నికలలో కూడా ఈ రాష్ట్రాలలో బిజెపి తనబలాన్ని మరొకసారి నిలబెట్టుకునే అవకాశాలే కనిపిస్తున్నాయి. (గత లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలనుండి బిజెపి99 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది) కాబట్టి బిజెపి సునాయాసంగా మూడోసారి కూడా అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావలిసిన మెజారిటీ మాత్రమేకాదు 400కి పైగా లోక్‌సభ స్థానాలు 50 శాతానికి పైగా ఓట్లుసాధించాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకోవడంతోటే మూడోసారి అధికారంలోకి వస్తున్నామనే బలమైన సంకేతాన్ని ప్రజలలోకి పంపించడంలో బిజెపి విజయం సాధించినట్లుగానే కనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే ఇండియా కూటమి ఓటమిని అంగీకరించినట్లుగానే కనిపిస్తుంది. 2023లో 28 పార్టీలతో ఇండియా కూటమి ఏర్పాటైనప్పుడు భారతీయ జనతాపార్టీకి జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయం ఏర్పాటవుతుందనే ఆశలుకూటమి నేతలు కలిగించారు. ఇండియా కూటమి ఏర్పాటైన సందర్భంలో బలంగా కనిపించిన కూటమి కాంగ్రెస్‌పార్టీ వ్యవహారశైలి వలన కొత్త ఇండియా కూటమిలో చేరిన జనతాదళ్ యునైటెడ్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, ఆమ్



ఆద్మీ పార్టీలు ఇండియా కూటమితో కలిసి సమన్వయంతో పని చేయలేకపోతున్నాయి. కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఉత్తరప్రదేశ్‌లో జాట్ వర్గంలో బలమైన నేత రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు జయంత్ చౌదరి కూడా బయటికి వెళ్లిపోవడం, కూటమిలో బలమైన పార్టీలైన తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాది పార్టీ, వామపక్షాలు బలంగా ఉన్న బెంగాల్, ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో కూటమి బలహీనపడుతున్న ఛాయలు స్పష్టంగా కనబడుతున్నాయి. కూటమిలో పార్టీలను సమన్వయం చేసుకోవడంలో కాంగ్రెస్‌పార్టీ వైఫల్యం వలనఇండియా కూటమి ఒక బలమైన ప్రత్యామ్నాయమనే నమ్మకం ప్రజలకి కల్పించలేకపోయిందనే చెప్పాలి. 13 లోక్‌సభ స్థానాలు ఉన్న పంజాబ్‌లో ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు విడివిడిగా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంటే ఏన్డీయే కూటమి నుండి బయటకు వెళ్లిపోయిన శిరోమణి అకాళీదళ్ పార్టీని ఏన్డీయే కూటమిలో తిరిగి చేర్చుకొని కలిసిపోటీ చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందంటే బిజెపి రాజకీయ వ్యూహం ఎంత బలంగా ఉందో కాంగ్రెస్ రాజకీయ వ్యూహం ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇండియా కూటమిలోని పార్టీ బయటకి వెళ్లిపోతుండటం మరికొన్ని పార్టీలు ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంలో ఇండియా కూటమి బలహీనపడుతుంటే మరొకవైపు జనతాదళ్ సెక్యూలర్ రాష్ట్రీయ లోక్‌దళ్ జనతాదళ్ యునైటెడ్, శివసేన చీలిక వర్గం, నేషనల్ లిస్టు కాంగ్రెస్‌పార్టీ చీలిక వర్గాన్ని కూటమిలో చేర్చుకొని ఏన్డీయే కూటమి బలపడుతుంటే ఎన్నికలకు యుద్ధం ప్రారంభం కాకముందే ఇండియా కూటమి ఓటమిని అంగీకరిస్తున్నట్లుగానే కనిపిస్తుంది. ముఖ్యంగా మధ్యప్రదేశ్ రాజస్థాన్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమి తరువాత ఇండియా కూటమిలోని పార్టీలకి కాంగ్రెస్‌పై నమ్మకం సన్నగిల్లడంతో కూటమి బలహీనపడిందనే చెప్పాలి. ఇండియా కూటమి ఏ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలలోకి బలంగా తీసుకవెళ్లలేకపోవడం వలన కూటమిపై ప్రజలలో ఆదరణ పెరగలేదు నమ్మకం కలగలేదు. మణిపూర్ అల్లర్లు, రైతుల ఉద్యమాన్ని, ధరల పెరుగుదలను, నిరుద్యోగ సమస్యను, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ లాంటి అంశాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచడంలో కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన ఏఅవకాశాన్ని ఇండియా కూటమి ఉపయోగించుకోలేకపోవటం వలన కూటమి బలపడకపోగా మరొకవైపు ప్రభుత్వాన్ని బలహీనపరచలేకపోయింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో గెలుపు కోసం బిజెపి త్రిశూల వ్యూహాన్ని అమలు చేస్తుందనే చెప్పాలి. శతాబ్దాల కల అయిన రామ మందిర నిర్మాణం పూర్తి చేయటంతో పాటు, ప్రపంచంలోనే భారత్‌ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టే వికసిత్ భారత్ నినాదం ప్రజలలోకి తీసుకుపోవాలనేది మొదటి వ్యూహం అయితే ఇక రెండవ వ్యూహంలో భాగంగా ఇండియా కూటమిని సాధ్యమైనంతగా విచ్ఛిన్నం చేయటం. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను కూటమికి దూరంగా చేయటం. ఇండియా కూటమిలోని బలమైన పార్టీ నేతలైన లాలుప్రసాద్ యాదవ్ తేజస్వి యాదవ్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సంజయ్ రౌత్, శరత్‌పవార్, అభిషేక్ బెనర్జీ లాంటి నేతలపై దర్యాప్తు సంస్థలను ప్రయోగించడమే కాదు కూటమిలో బలమైన నాయకులను బిజెపిలో చేర్చుకోవటం లాంటి మూడవ వ్యూహాన్ని బిజెపి అమలు చేస్తుంది. అత్యంత వెనుకబడిన వర్గాల నాయకుడైన కర్పూరి ఠాకూర్‌కి రామమందిర నిర్మాణం కోసం రథయాత్ర చేసిన లాల్ కృష్ణ అద్వానీకి, దేశాన్ని ఆకలిబారి నుండి తప్పించి ఆహార ధాన్యాల ఉత్పత్తితో స్వయం సమృద్ధికి కారకుడైన హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కి, రైతు, జాట్ నాయకుడు చౌదరి చరణ్‌సింగ్‌కి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన తెలుగుతేజం పీవీ నరసింహారావుకి భారత రత్న అవార్డు ప్రకటించడం కూడా భారతీయ జనతాపార్టీకి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కలిసివచ్చేఅంశమే. బిజెపి ఉత్తర భారతంలో ఉన్న తనపట్టుని యధాతథంగా నిలుపుకొని దక్షిణాదిన పుంజుకుంటే ఇప్పటివరకు దేశ చరిత్రలో 1984లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 404 లోక్‌సభ స్థానాల చరిత్రను తిరగరాసి వరుసగా మూడు పర్యాయాలు అధికారం చేపట్టిన నెహ్రూరికార్డుని సమం చేయటం ద్వారా బిజెపి ఒక సరికొత్త ఇమేజ్‌ని తేవాలని సంకల్పంతో బిజెపి అగ్ర నాయకత్వం లోక్‌సభ ఎన్నికలకు సన్నిద్ధమవుతుంది. గెలుపు ధీమాతో బిజెపి, అపనమ్మకంతో అనైక్యత వ్యూహాలేమితో గందరగోళంగా ఇండియా కూటమి 18వ లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోబోతున్న సమయంలో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరికి అధికారం కట్టబెట్టబోతున్నారో ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే. ●

# రైతు సమస్యలకు పరిష్కారం ఎప్పుడు?

ఎన్.సీతారామయ్య

దేశానికి అన్నం పెట్టే రైతన్న మరోసారి దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు సిద్ధమయ్యారు. అన్నదాతలపై కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేస్తుంది. రైతుల ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేస్తుంది. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు గాను నెల రోజులపాటు దేశరాజధానిలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ప్రస్తుతం రైతులు, పోలీసుల మధ్య బీకర యుద్ధం జరుగుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో, ఢిల్లీ సరిహద్దుల్లో యేడాది పాటు ఆందోళనలుచేసిన అన్నదాతలు ఇప్పుడు తమడిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. న్యూఢిల్లీ సరిహద్దులు పచ్చని పంటలు పండించే రైతుల ఉగ్రపద ఘట్టనలతో ఎర్రబారుతున్నాయి. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌ల నుంచి పాతిక వేలమంది రైతులు అత్యాధునిక సౌకర్యాలు కలిగిన ఐదువేల ట్రాక్టర్లతో ఆరునెలలు సరిపడా నిత్యావసర సరుకులు, ఇంధనం, ఇతరత్ర వస్తువులు పట్టుకుని దేశ రాజధానిని ముట్టడికి వచ్చారు. వారిని అడ్డుకోవడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ రాజధాని ఢిల్లీలో యుద్ధ వాతావరణం కనిపిస్తుంది. రైతుల ఢిల్లీ ముట్టడి ఎంత బీషణంగాఉంటుందో 2020 నవంబర్ నుంచి 2021 నవంబర్ వరకు దాని సరిహద్దుల్లో సాగిన చరిత్రాత్మక ఆందోళనను గుర్తుకు తెచ్చుకొంటే తెలుస్తుంది. అప్పుడది ఢిల్లీకి సమాంతరంగా వెలిసిన ఉద్యమ నగరం అయింది. రైతులు తమ ట్రాక్టర్ల కిందే కాపురాలు పెట్టేశారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పంట మీది, పంట భూమి మీది, రైతు ఆనవాళ్లు పూర్తిగా చెరిపివేసి వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తుల పాదాక్రాంతం చేయడానికి, తగిన చర్చ పెట్టకుండానే తెచ్చిన షుగర్ కోటెడ్ బిల్లు




ల్లాంటి మూడు ముష్కర చట్టాలను అంతం చేసేవరకు ఆ ఉద్యమం ఆగలేదు. ఆ ఉద్యమంలో 700మంది రైతులు మరణించారు. అనేకమంది అన్న దాతలను అరెస్టు చేశారు. 2020 జనవరి 26రిపబ్లిక్ డే నాడు ఆందోళనకారుల్లో ఒక బృందం దారితప్పి ఎర్రకోట బురుజులకు చేరుకొన్న ఘట్టం సంచలనం సృష్టించింది. చిట్టచివరకు ఆ మూడుచట్టాలను ఉపసంహరిస్తున్నట్టు ప్రధాని మోడీ ప్రకటించక తప్పలేదు. ఆ సమయంలో ఆయన జాతికి క్షమాపణలు కూడా చెప్పుకొన్నారు. ఆ తర్వాత పార్లమెంట్‌లోనే ఆ మూడు చట్టాలకు ముగింపు పలికారు. అదే సమయంలో రైతులకు జరుగుతున్న ఇతర అన్యాయాలను తొలగించే విషయంలో చర్చల్లో వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదు. కనీస మద్దతు ధరల విధానానికి ప్రత్యేక చట్టం తీసుకురావడం అందులో ఒకటి. ఇంకా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు వంటివి ఉన్నాయి. రైతులు అంత మహోద్యమం జరిపినా వారి దయనీయస్థితి ఇప్పటికీ మారలేదు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి మాదిరిగానే కొనసాగుతున్నది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామన్న వాగ్దానం ఎటుబోయిందో ఎవరికీ తెలియదు. ఉద్యమ సమయంలో రైతు ప్రతినిధులతో జరిపినచర్చల్లో ప్రభుత్వం ఆడినకపట నాటకం అంతా ఇంతా కాదు. తమ అపరిష్కృత సమస్యల విషయంలో, ప్రభుత్వానికి రైతులు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోవడంతో ఇప్పుడు దేశవ్యాప్తంగాగల సుమారు 200రైతుసంఘాలసంఘటిత శక్తితో ఢిల్లీకివచ్చారు. ఢిల్లీ అంతటా 144సెక్షన్ పెట్టారు. అప్పటి మాదిరిగానే ఢిల్లీలో బారికేడ్లు కఠిన ఆంక్షలు పెట్టారు. చర్చలు జరుపుతూనే అణచివేత చర్యలు తప్పవనే ప్రభుత్వం రైతులను హెచ్చరిస్తూఉండడం పరిష్కారానికి ఆస్కారం కలిగించేటట్టులేదు. రైతుల మహోద్యమాలు పదేపదే చోటు చేసుకొంటేగాని వారు మరింత సమైక్యతతో దేశ మంతటా ఒక పెనుశక్తిగా మారితేగాని వారిపై దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడి సాధిస్తున్న దోపిడీ అంతం కాదు. ●

# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచే చర్యలు అవసరం

అనిల్ మేర్జ

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న విద్యార్థుల బలవన్మరణాలు విద్యార్థి వర్గాలను, పౌర సమాజాన్ని తీవ్రమైన ఆందోళనలకు గురి చేస్తున్నది. ఒకనాడు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోనే అధికంగా జరిగిన ఇటువంటి తరహా ఘటనలు నేడు నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వపాఠశాలలు, గురుకులాలకు సైతం విస్తరించాయి. ఇటీవల సూర్యాపేట జిల్లాలోని గురుకులపాఠశాలలో వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. అంతకుముందు భువనగిరి జిల్లాలోని గురుకులంలో ఒకే గదిలో ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం, కామారెడ్డి జిల్లాలోని గురుకులంలో ఒక విద్యార్థి, మహబూబ్‌నగర్ గురుకులంలో మరొక విద్యార్థి, హైదరాబాద్‌లో ప్రైవేట్ కళాశాలలో ఒత్తిడి తట్టుకోలేక ఇద్దరు ఇంటర్మీడియేట్ విద్యార్థులు, వరంగల్ ప్రైవేట్ యూనివర్సిటీలో ఒక విద్యార్థిని, గత సంవత్సరం ఇంటర్ ఫలితాల వెల్లడి తర్వాత ఎనిమిది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం వంటి ఘటనలు చూస్తుంటే విద్యార్థులుఎంతటి మానసిక సంఘర్షణలకు లోనవుతున్నారు అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. జాతీయ నేర నమోదు విభాగం 2023లో వెల్లడించిన గణాంకాల ప్రకారం ఒక్క 2022 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా 10 వేయిలకు పైగా 18 సంవత్సరాలలోపు చిన్నారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2022లో జరిగిన ఆత్మహత్యల్లో దాదాపు ఎనిమిది శాతం విద్యార్థులవే. పైగా ఇందులో దాదాపు 24శాతం మంది విద్యార్థులు 9-10వ తరగతిలోపు చదువుతున్న చిన్నారులే. ఈ గణాంకాలు దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎంతటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నారో తెలియపరుస్తున్నవి. ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అంశాలలో విద్యార్థి ఆత్మహత్యలు సైతం ఒకటి. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో కౌన్సిలర్ల నియామకానికి సంబంధించిన అంశం మరొకసారి తెరమీదకు వచ్చింది. విద్యార్థుల్లో ఆత్మహత్యలకు గల ప్రధాన కారణం ఒత్తిడిని జయించలేకపోవడం అని అనేక సందర్భాల్లో నిరూపితమైంది. ప్రస్తుతం విద్యాబోధన విద్యార్థి కేంద్రంగా జరగడం లేదనేది నిర్వివాదాంశం. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తమ మార్కెట్‌ను మరింతగా విస్తరించుకోవడం కోసం మార్కులు, ర్యాంకులే



ధ్యేయంగా విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతున్నాయి. తమ పిల్లలు మెరుగైన ఉద్యోగాల్లో స్థిరపడాలనే కోరికతో తల్లిదండ్రులు సైతం అందుకు సహకరిస్తున్నారు. కానీ విద్యార్థులు పడుతున్న మనోవేదనను ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారు. మెరుగైన ఫలితాలు రాకపోతే ఏమంటారో అని కొందరు, తల్లిదండ్రులు తమపై పెంచుకున్న ఆశలను నెరవేర్చలేకపోతున్నాం అని మరి కొందరు ఆత్మన్యూనత భావానికి లోనవుతున్నారు. విద్యార్థుల్లో మానసిక సంఘర్షణలను తొలగించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి విద్యాసంస్థలు తీసుకుంటున్న చర్యలు శూన్యంగానే కనబడుతున్నాయి. చాలా వరకు విద్యాసంస్థల్లో తాత్కాలికంగా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నారే తప్ప స్థిరమైన ప్రణాళికలపై దృష్టి సారించడం లేదు. మారుతున్న పరిస్థితిలో ఉపాధిఅవకాశాలకు సంబంధించిన అంశాలను మాత్రమే పాఠ్యప్రణాళికల్లో చేరుస్తూ సామాజిక అంశాలు, మానవీయ విలువలు, జీవన నైపుణ్యాలు వంటి నిజజీవితానికి సంబంధించిన అంశాలను పూర్తిగా విస్మరిస్తున్నారు. దీంతో సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియక, భావోద్వేగాలకు లోనవుతూ అర్థాంతరంగా అసువులు బాస్తున్నారు. పిల్లల్లో మానసికోల్లాసాన్ని పెంపొందించినప్పటికీ క్రీడలు చాలా విద్యాలయాల్లో కనుమరుగైనాయి. తరగతులను బట్టి స్కూల్ బ్యాగుల బరువుపై స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకునేవారే కరవైనారు. విద్యార్థుల వరుస ఆత్మహత్యల తర్వాత ప్రస్తుతం విద్యాలయాల్లో కౌన్సిలర్ల నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇది ఇప్పటికిప్పుడు వచ్చిన డిమాండ్ కాదు. గతంలో అనేక సంవత్సరాలుగా ఈ నియామకాలపై డిమాండ్ ఉన్నప్పటికీ ఎందుకో ప్రభుత్వాలు పెద్దగా ఆ దిశగా ఆసక్తి చూపలేదు. నిజానికి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థుల మానసిక స్థితిగతులపై నిత్యంపర్యవేక్షణ అవసరం. అప్పుడే విద్యార్థుల సమస్యలను ప్రాథమికస్థాయిలోనే గుర్తించి పరిష్కార మార్గాలను చూపగలుగుతాం. విద్యార్థుల్లో మనోధైర్యాన్ని పెంపొందించడంలో, మెరుగైన ఫలితాలను సాధించేలా వారిని ప్రేరేపించడంలో కౌన్సిలర్లు ప్రధానమైన భూమిక పోషిస్తారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులే కేంద్రంగా విద్యాబోధన జరిగేలా విధానాలను రూపొందించి అమలుపరచాలి. జీవన నైపుణ్యాలు, మానవీయ విలువలతో కూడిన అంశాలను పాఠ్యాం శాలలో చేర్చి ప్రాథమిక దశనుండే స్వతహాగా తమ సమ స్యలను తామే పరిష్కరించుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేసినప్పుడే విద్యార్థుల సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడుతుంది. ●

గుంటూరు వార్త



## షర్మిలను అరెస్టు చేసిన పోలీసులు
### -మంగళగిరి స్టేషన్‌కు తరలింపు

మంగళగిరి, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో సచివాలయం వైపు బయలుదేరిన ఏపిసిసి చీఫ్ షర్మిలను గురువారం తాడేపల్లి పరిధి ఉండవల్లి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని మంగళగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.షర్మిల అరెస్టుతో మంగళగిరి పోలీస్‌స్టేషన్ వద్దకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు.అనంతరం షర్మిల మాట్లాడుతూ సచివాలయానికి



వెళ్ళడానికి కనీసం ఈ రాష్ట్రంలో స్వేచ్ఛలేదని విమర్శించారు.మెగా డీఎస్సీ ప్రకటిస్తానని చెప్పిన సీఎం జగన్ నేడు దగా డీఎస్సీ ప్రవేశపెట్టారని ఏంటని ప్రశ్నించడం కూడా తప్పేనా అన్నారు.ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ అని సాక్షి క్యాలెండర్ విడుదల చేస్తున్నారని ఎద్దేవ చేశారు.ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు,మెట్రో ప్రాజెక్టు,ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని,రైతులకు నష్టపరిహారం,ప్రత్యేకహోదా,పోలవరం,వైజాక్ స్టీల్ ప్లాంట్ ఇలాంటి అంశాలు ప్రభుత్వానికి గుర్తులేవా అన్నారు.నమ్మించి మోసం చేయడం జగన్మోహనరెడ్డికి అలవాటన్నారు.అన్నిరకాల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రశ్నిస్తుందన్నారు.

## గుంటూరు 'తూర్పు'లో లారీస్టాండ్ ఏర్పాటుకు కృషి: నసీర్

గుంటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు తూర్పునియోజకవర్గంలోని నల్లచెరువు ప్రాంతంలో గల మినీ లారీ స్టాండ్‌యూనియన్ అసోసియేషన్ నేతలతో గుంటూరు తూర్పు టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ భేటీ అయ్యారు.. ఈసందర్భంగా నసీర్ మాట్లాడారు.. రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణాసంస్థ దెబ్బతిందని అన్నారు .. అధిక భారాలు, పన్నులతో రవాణా రంగాన్ని దెబ్బతీశారని ధ్వజమెత్తారు ..లారీలు నడుపుకునే వారి మీద ఈ ప్రభావం పడిందని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో లారీ యాజమాన్యం ఇబ్బందులకు గురవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.. గతంలో చంద్రన్న బీమా పథకం కింద ప్రమాదం జరిగితే వారి కుటుంబాలను



ఆదుకునేవారని , అయితే ఇపుడు ఈ జగన్‌రెడ్డి ఈ పథకాన్ని ఆపేసి వారిని పట్టించుకున్న పరిస్థితులు లేవన్నారు. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యలు అన్నింటినీ పరిష్కరించేలా కృషిచేస్తానని నసీర్ తెలిపారు. రానున్న వేసవి దృష్ట్యా లారీ స్టాండ్ ప్రాంతంలో కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌లను ఏర్పాటుచేస్తానని ఆయనతెలిపారు..కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ వహీద్,మాల కొండయ్య, రవి, రాంబాబు, బ్రహ్మసాని శ్రీనివాసరావు, నరేంద్ర, జానీ , మినీ లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వైకాపా ఫ్యాన్‌రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం: మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఫ్యాన్ రెక్కలు విరిచేయటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి , ఎన్టీఆర్ ట్రస్టు డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నేతల మన్నవ మోహనకృష్ణ అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఎవరికి అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంసకరపాలనో ప్రజలకు తెలిసిందని అన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి జరిగిందా? అని చర్చించేందుకు వైకాపానేతలకు దమ్ముందా? అని ప్రశ్నించారు.. సిద్ధం పేరిట సభలు పెట్టి అశుద్ధ మాటలను జగన్ చెబుతున్నారని, 2019లో ప్రజలు ఇచ్చిన ఒక ఛాన్స్ ఇపుడు సిఎం జగన్‌కు రాజకీయంగా చివరి ఛాన్స్ అయ్యిందనాననరు.. ఓటమి భయంతోనే సిఎం జగన్ 77 మంది



ఎమ్మెల్యేలను మడతపెట్టారన్నారని వ్యాఖ్యానించారు.. మిగిలిన ఎమ్మెల్యేలను ప్రజలుమరో 50 రోజుల్లో మడత పెట్టటానికి సిద్ధంగా ఉన్నారని అయన ఎతలిపారు.. రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్న సిఎం జగన్ సంక్షేమం గురించి చెప్పటం సిగ్గుచేటన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
RACPC, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004,
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి: sbi.05256@sbi.co.in

**Rule 8(1) స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ పిల్లుట్ల రవి,** తండ్రి : సత్యనారాయణ, ఫ్లాట్ నెం.102, ఎమ్3 ఎన్‌క్లేవ్, వీరభోగ వసంతరాయ గుడి దగ్గర, గ్రేస్ విల్లా అపార్ట్‌మెంట్ దగ్గర, శ్రీనగర్ 7/5వ లైన్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు – 522002 వారు **తేది: 20-10-2023** నాటికి **రూ.36,97,174/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల తొంభై ఏడు వేల నూట డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.20-10-2023**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.17-02-2024**న **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది: 20-10-2023** నాటికి **రూ.36,97,174/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల తొంభై ఏడు వేల నూట డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును) + తదుపరి వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ పిల్లుట్ల రవి, తండ్రి : సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్-ఎ:** గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు సిటీ, శ్రీనగర్ 7/5 ఎక్స్‌టెన్షన్, గుంటూరు సిటీ, సమీప డి.నెం.173/బి1బి లోని ఎ.2.39 సెంట్లు, డి.నెం.173/బి2బి లోని ఎ.1.39 సెంట్లు, మొత్తం కలిపి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ జారీ చేసిన టిపిఎస్ఐ నెం.109692/2018-19-జి3, ఎఫ్ఎల్ఆర్ నెం.1163/2018/టి.ఎస్.ఐ. తేది.31.10.2018 ప్రకారం గుంటూరు గ్రామ ఎండోర్స్‌మెంట్ డి.నెం.173/1బి లోని 454 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు నిర్మించిన "ఎమ్3 ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్‌నకు **హద్దులు (డోర్ నెం.7-18-61/12, మున్సిపల్ పాత అసెస్మెంట్ నెం.15310): తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 50'6", **దక్షిణం :** దాసి సుధారాణి గారి ఆస్తి - 81'0", **పడమర :** షేక్ పకీర్ సాహెబ్ గారి ఇంటి భాగం కొంతమేర, ఉల్లంగుంట కుమార స్వామి గారి భాగం కొంతమేర - 50'6", **ఉత్తరం:** తిరుమలశెట్టి మురళీకృష్ణ గారి ప్రహరీ గోడ కొంతమేర, లక్కాకుల బిపిన్ చంద్రపాల్ గారి ప్రహరీ గోడ మరియు అమిరిశెట్టి సుబ్బారావు గారి ప్రహరీ గోడ - 81'4". **యీ హద్దుల మధ్య విస్తీర్ణం 454 చ॥గ॥లు లేదా 379.60 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం, దీనిలో షెడ్యూల్-బి:** పైన తెలిపిన షెడ్యూలు - ఎ ఆస్తి మొత్తంలో 37.80 చ॥గ॥లు లేదా 31.60 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "ఎమ్ 3 ఎన్‌క్లేవ్" క్రింది అంతస్తు నందు 1140 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు ఒక మిడ్ - సైజ్ కార్ పార్కింగ్ ఏరియాతో సహా) కామన్ మరియు ఉమ్మడి హక్కులు, అన్ని ఈజిమెంటరీ హక్కులు మరియు సదుపాయాలు మొ॥ వాటితో, కామన్ పార్కింగ్ మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ సదుపాయంతో గల ఫ్లాట్ నెం.102 **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై
**(రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9222/2021, తేది.22.09.2021 ప్రకారం)**

తేది : 17-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




వైకాపా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విజయసాయిరెడ్డి

# జగన్‌ను మళ్లీ సిఎంగా గెలిపించుకోవాలి

అమరావతి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రప్రజల సంక్షేమం, అభివృదినద రెండుకళ్లుగా జనరంజిక పాలన అందిస్తున్న సిఎం జగన్‌రమోహన్‌రెడ్డిని మరోసారి సిఎంగా గెలిపించుకుందామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు.మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిపట్టణ, రూరల్ వైకాపా కార్యాలయాన్ని గురువారం ఆయనప్రారంభించారు.. తాడేపల్లి చెక్‌పోస్ట్ నుంచి క్రిస్టియన్ పేట వరకు సాగిన ర్యాలీలో పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొనాననరు. కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడారు.. ఈ కార్యాలయంలో ప్రజలకు ఇక నుంచి

**-మంగళగిరి నియోజకవర్గంలో స్థానికుడిని గెలిపించుకుందాం**
**-ఆర్కే మళ్లీ పార్టీలోకి రావటం మంచి పరిణామం**
**-రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**

అందుబాటులోఉంటుందని,సమస్యల పరిష్కారానికి ఉపయోగ పడుతుందని అన్నారు. టిడిపినేత నారా లోకేష్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,మంగళగిరి ఎమ్మెల్యేగా స్థానికంగా ఉండే వ్యక్తి కావాలా? స్థానికేతరుడు కావాలా? అనే విషయాన్ని ప్రజలు తేల్చుకోవాలన్నారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి



మంళగిరిలో ఉండే మనిషిని గెలిపించుకోవాలని కోరారు.. ఆళ్ల రామకృష్ణారెడినడ మళ్లీ పార్టీలోకి రావటం మంచి పరిణామం అన్నారు.. మంగళగిరిలో వైకాపా వరుసగామూడోసారి గెలుపుఖామని అన్నారు. ఈనియోజకవర్గంలో ఒక చేనేత వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టాలని సిఎం నిర్ణయించారన్నారు. ఆర్కే లేనటువంటి ఈ రెండు నెలల్లో నియోజకవర్గ సమన్వయకర్త గంజి చిరంజీవి అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. తాడేపల్లి, దుగ్గిరాల, మంగళగిరి పార్టీ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులోఉంటాయన్నారు. కార్యక్రమంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడినడ, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గంజి చిరంజీవి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీఎమ్మెల్యే కాండ్రు కమల తదితరులున్నారు.

## 'కన్నెగంటి హనుమంతు పోరాటాలు చిరస్మరణీయం'

గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : పశువులు తినే గడ్డి,మేకలు మేసే ఆకులపైన,కట్టెపుల్లల పైన బ్రిటిష్‌వారు విధించే "పుల్లరి" పన్నుకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కన్నెగంటి హనుమంతు అని విశ్రాంత ఎస్పీ చెన్నమశెట్టి చక్రపాణి కొనియాడారు.స్థానిక గుజ్జనగుండ్ల,గ్రీన్‌ల్యాండ్ పాఠశాల్లో ఏపి కన్నెగంటి హనుమంతు మెమోరియల్ స్పోర్ట్స్ సొసైటి ఆధ్వర్యంలో గురువారం కన్నెగంటి హనుమంతు



వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హజరైన ఆయన మాట్లాడుతూ విలువలు,నిజాయితీ కన్నెగంటి సొంతమని,నేటి యువత ఆయన ఆశయసాధనకు కృషిచేయాలని కోరాడు.డాక్టర్ మండవ శ్రీనివాసరావు మాటాల్డుతూ గ్రీన్‌ల్యాండ్‌లో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా వైద్యసేవలు అందజేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తిరుమలశెట్టి నాగరాజు,సిహెచ్ సురేష్ చిమట నాగరాజు,పొన్నెగంటి వాసు,టి.శ్రీనివాసరావు,పాఠశాల ఛైర్మన్ రమాదేవి,డైరెక్టర్ వైఎస్‌రాజు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎంఏ ఫైనల్,ఇంటర్ ఫలితాల్లో 'శ్రీమేధ' ప్రభంజనం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ప్రకటించిన సీఎంఏ ఫైనల్,ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు అఖిల భారతస్థాయి టాప్ ర్యాంకులతో పాటు అత్యధిక ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారని సంస్థ ఛైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు.స్థానిక కొత్తపేటలోని శ్రీమేధ కార్యాలయంలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో నందకిషోర్ మాట్లాడుతూ గత 19ఏళ్ళుగా సీఏ,సీఎంఏ కోర్సుల్లో 400కు పైగా అఖిల భారతస్థాయి ర్యాంకులు సాధించామని తెలిపారు.



## అలరించిన శ్రీభక్తరామదాసు నవరత్న కీర్తనల గోష్టిగానం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై శ్రీరామ పునర్వసు రాగ నీరాజనం మరియు సంగీత నిలయం సంయుక్తాధ్వర్యంలో శ్రీ భద్రాచల రామదాసు జయంతి ఉత్సవం జరిగింది.ఈ సందర్భంగా సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ గోపాల్ దంపతులు,డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి,గుడిమెళ్ళ శ్రీకూర్మనాథస్వామి,త్యాగరాజ సాంస్కృతిక సంఘం సలహాదారులు నేతి విశ్వేశ్వరరావు దంపతులు పాల్గొని కళాకారులను ఆశీర్వదించారు.కార్యక్రమాన్ని అనఘా హైమా,వైణిక విద్వన్మణి,వీణా విశారధ అంపెరాయిని భారతీదేవి నిర్వహించారు.తొలుత కార్యక్రమాలను ఆలయ ఉపాధ్యక్షులు లంకా

## బజాజ్ ఫిన్ సర్వ్‌తో ఏఎన్యూ అవగాహన ఒప్పందం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : వర్సిటీలోని ఎంబిఏ ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడిస్ విభాగం బజాజ ఫిన్ సర్వే లిమిటెడ్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ పూర్తి





ఉచితంగా నెలరోజులు సర్టిఫికేట్ కోర్సును బోధించనున్నారు.ఈ కోర్సులోప్రథమ,ద్వితీయ ఎంబిఏ ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడిస్ విద్యార్థులు 70మంది పాల్గొంటున్నారు.ఈ కోర్సు అనంతరం పరీక్ష నిర్వహించి,మౌఖిక పరీక్షల ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని బజాజ్ ఫిన్ సర్వ్ ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎంబిఏ విభాగాధిపతి ఆచార్య చంద్రశేఖరరావు మాట్లాడుతూ ఈ కోర్సుల వలన బ్యాంకింగ్,ఇనూస్రెన్స్,ఫైనాన్స్,కంపెనీల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.ఈ కోర్సులకు శిక్షణ ఇచ్చేందుకు వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న నిపుణులు రానున్నారని రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో కోర్సు కన్వీనర్ డాక్టర్ ఎం.ప్రసన్న కుమార్,అధ్యాపకులు డాక్టర్ పి.విజయవాణి,డాక్టర్ జాకీర్ హుస్సేన్,శిక్షణ నిపుణులు డాక్టర్ సత్యదేవ్,నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఆదివాసీ మేనిఫెస్టో ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్ (డిబిఆర్‌సీ) రూపొందించిన దళిత ఆదివాసీ మేనిఫెస్టో 2024ను గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర విడుదల చేశారు.ఈ సందర్భంగా విసి మాటాల్డుతూ దళిత ఆదివాసి



స్థితిగతులపై అధ్యాయనం చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు.డిబిఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్‌దాస్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 25శాతంగా ఉన్న దళిత ఆదివాసి ప్రజల ఆకాంక్షలకు అక్షరరూపంగా ఈ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలో దళిత ఆదివాసి ప్రజల అభివృద్ధి,సాధికారత,సమస్యల పరిష్కారంలో కృషిచేస్తున్న వివిధ సంఘాల నాయకులు,సంస్థల ప్రతినిధులు,పరిశోధకులు,విద్యావేత్తలతో పాటు ఆయా వర్గాల ప్రజలతో సంప్రదింపులు నిర్వహించి ఈ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు.దళిత గిరిజనుల అభివృద్ధికి ఆయా రాజకీయ పార్టీఉ తమ పార్టీలతో పొందుపరచవలసిన అంశాలైన విద్య,ఆరోగ్యం,ఉపాధి,భూమి,ఇల్లు బడ్జెట్,సామాజిక భద్రతలకు సంబంధించిన విషయాలను ప్రాతిపదికగా రూపొందించినట్లు వివరించారు.ఈ సందర్భంగా మేనిఫెస్టో వివరాలను విసీ రాజశేఖర్‌కు వివరించారు.వర్సిటీ చీఫ్ ఇంజనీర్ డి.ఏ.కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## హాకీ విజేత ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : వర్సిటీలోని క్రీడా జట్లు అంతర విద్యాలయ క్రీడా పోటీలతోపాటు ప్రైవేటు



విశ్వవిద్యాలయాలు,వివిధ క్రీడా సంస్థలు నిర్వహించే పోటీల్లో పాల్గొంటూ తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని వ్యాయామ విద్య డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జాన్సన్ తెలిపారు.ఇందులో భాగంగా ఈనెల 1నుంచి 3వ తేది వరకు విజ్ఞాన్ యూనివర్సిటీ నిర్వహించిన విజ్ఞాన్ మహోత్సవ్‌లో సాంస్కృతిక,క్రీడా పోటీల్లో విశ్వవిద్యాలయ పురుషుల హాకీ జట్టు పాల్గొని ప్రథమస్థానం ట్రోఫీతో పాటు రూ.15వేలు నగదు బహుమతిని సాధించారు.క్రీడలకు విశ్వవిద్యాలయం ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకున్న క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వర్సిటీ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేస్తున్నందుకు అభినందించారు.ఈ సందర్భంగా దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు,ఓఎస్‌డి ఆచార్య కే.సునీత,సిడిసి డీన్ ఆచార్య మధుబాబులు హాకీ క్రీడాకారులను అభినందించారు.హాకీ జట్టుకెప్టెన్‌గా సయ్యద్ ఖాశీం వలి,ఎన్.క్రాంతి,ఎన్.అజయ్,సిహెచ్ ఈశ్వర్ తేజ, వి.రాఘవేంద్ర,అభిజిత్ కుమార్,ఏ.వెంకటరమణ,పి.చిన్న రాయుడు కోచ్‌గా విధులు నిర్వహించారు.

## 'మాస్టర్ మైండ్స్' విజయకేతనం



గుంటూరు విద్య, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : సీఎంఏ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్స్‌గా నిలిచారని మాస్టర్ మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలను మోహన్ వెల్లడించారు.సీఎంఏ ఇంటర్‌లో మొదటి 50ర్యాంకుల్లో ఆలిండియా ఐదవ ర్యాంక్‌తోపాటు ఇతరర్యాంకులు సాధించిన విద్యార్థులు 49మంది ఉన్నారన్నారు.సీఎంఏ ఫైనల్ ఫలితాల్లో మొదటి 50ర్యాంకుల్లో ఆలిండియా రెండవ ర్యాంకుతో పాటు,ఇతర ర్యాంకులు 34మంది విద్యార్థులు సాధించారన్నారు.సీఎంఏ ఇంటర్ ఫైనల్ ఫలితాల్లో మొదటి 50ర్యాంకుల్లో 83ర్యాంకులు మాస్టార్ మైండ్స్ విద్యార్థులు కైవశం చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఇవి మా జీవితకాలపు ఫలితాలు కాదని కేవలం ఒక్కరోజు ఫలితాలు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.

## యార్డుకు లక్షా 28వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 1,28,837 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 1,23,214 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 1,15,034 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 20,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.13,500నుంచి 20,000 వరకు, 273 నంబర్ రకం రూ.12,500 నుంచి రూ.16,800 వరకు, 341 నంబర్ రకం రూ.10,200 నుంచి 20,500 వరకు, తేజ రకం రూ.8,500నుంచి రూ.21,000వరకు, బాడిగి రూ.9,000 నుంచి 20,500వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,000 వరకు ధరపలికింది.


ప్రభాత వార్త

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావల్సిన ప్రాంతాలు**

తెనాలి రూరల్, తెనాలి మునిసిపాలిటీ, దుగ్గిరాల, ప్రత్తిపాడు, వేమూరు, నగరం,పెందనందిపాడు, వట్టిచెరుకూరు, కాకుమాను, నిజాంపట్నం, రేపల్లె రూరల్

ఇంటర్వ్యూ తేదీ , సమయం: 26, ఫిబ్రవరి 2024, ఉ.10 గంటలకు

**'వార్త' యూనిట్ కార్యాలయము**
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
బ్రాంచి మేనేజర్, ఫోన్ : 89 786 45935

# పల్నాడు జిల్లా వార్త



## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ



నరసరావుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని గురువారం దిశ పోలీస్‌స్టేషన్ నూతన డిఎస్పీ ఎం.సుధాకరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు పిటిసిలో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పీ సుధాకరరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మహిళలు, బాలికలపై జరిగే నేరాల నియంత్రణకు కృషి చేస్తానన్నారు. ఫోక్సో కేసులలో ట్రైల్ త్వరగా జరిగేలా చూసి నిందితులకు శిక్ష పడే విధంగా చూస్తామన్నారు. బాధితులకు భరోసా కల్పిస్తామని ఈ సందర్భంగా డిఎస్పీ సుధాకరరావు తెలిపారు.

## పేదల సంక్షేమం,అభివృద్ధికి వాలంటీర్లే వారధులు : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : పేదలకు అందుతున్న సంక్షేమ, అభివృద్ధికి వాలంటీర్లే వారదులు అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వాలంటీర్ వ్యవస్థతోనే సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గడప వద్దకు పాలన తీసుకెళ్ళడం సాధ్యమైందన్నారు. స్థానిక



టౌన్‌హాల్లో గురువారం జరిగిన వాలంటీర్ల వందనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 58 నెలల పాటు అలిసిపోకుండా ప్రజలకు సేవలందించిన వారికి సేవారత్న పేరుతో రూ.15 వేలు, సేవా రత్నతో రూ.30 వేలు, సేవా వజ్రాతో రూ.45 వేలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అదే విధంగా గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్ళను పంపిణీ చేసినట్లు తెలిపారు. 34 వార్డులకు సంబంధించి వాలంటీర్లు పురస్కారాలు అందుకోవడం సంతోషమన్నారు. పట్టణంలోని 432 మందిలో 32 మందికి అవార్డులు రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా పెన్షన్‌లను అందించడంలో వారి నిబద్ధత గొప్పదన్నారు. భవిష్యత్తులో వాలంటీర్లకు పెద్దపీఠ వేస్తుందని, సేవా సైనికులుగా వారే ముందుంటారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్టీ నాయకులు మాగులూరి రమణారెడ్డి, కందుల ఎజ్రా, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## వచన కవిత రచన పద్ధతులపై సదస్సు



నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : వచన కవిత రచన పద్ధతులపై సదస్సును స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్ అధ్యక్షత వహించారు. కవి లక్ష్మీనరసయ్య కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వచనా కవిత్వం విశేషాలను తెలియజేశారు. పెద్దలు రోజూ వింటున్న మాటల్లోనే మంచి కవితా వ్యాఖ్యలను హాస్యం, ఆనందంతో పాటు కోపతాపాలు తమ రచనలలో చూపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు వేముల అనీల్, గూండాల రాకేష్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జయపాల్, సుకుమార్, రాజేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

నరసరావుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో గల మండల పరిషత్ బిసి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ జరిగింది. వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు కొక్కెర గంగాధర్ ఈ కార్యక్రమానికి తనవంతు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. శ్రమ, పట్టుదలతో ఉన్న స్థానాలకు చేరాలన్నారు. వాసవి సేవాసమితి విద్యానిధి కమిటీ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు అందజేయడం అభినందనీయమని గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో గౌరు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, చంద్రకుమార్, మేకల మురళీమోహన్, హెచ్‌ఎం ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తిరుపతమ్మ, గోపయ్యల కళ్యాణం

నరసరావుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి, గోపయ్య స్వామి వార్ల కళ్యాణం జరగనుంది. స్వామివారి కళ్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు భక్త బృందం తగిన ఏర్పాట్లు చేసింది. కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారికి, అమ్మవారికి



ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు భక్త బృందం తెలిపింది. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారు, అమ్మవారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. అలాగే స్వామివారు, అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. రాత్రికి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మాజీ సర్పంచ్ మృతికి డాక్టర్ అరవింద్‌బాబు నివాళి

నరసరావుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మాజీ సర్పంచ్ ఒద్దుల వేమారెడ్డికి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. వేమారెడ్డి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమన్నారు. సత్తెనపల్లి మండలం పెదమక్కెన గ్రామ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పేర్కొన్నారు.

**మౌలానా అబ్దుల్ కలాంకు ఘన నివాళి...**

మౌలానా అబ్దుల్ కలాంకు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, పాత్రికేయునిగా, తొలి విద్యాశాఖామంత్రిగా ఆజాద్ సేవలు మరువలేనివన్నారు. పార్టీ నాయకులు మీరావలి, రఫీ, బడేబాబు పాల్గొన్నారు.

## 'భేటీ పడావ్..బేటీ బచావో' పై అవగాహన



యడ్లపాడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని ఎంపి యూపి పాఠశాల నందు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బేటీ పడావ్ బేటి బచావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ జోజమ్మ విచ్చేసి విద్యార్థినులకు విద్య పట్ల అవగాహన, అరోగ్యం పట్ల శ్రద్ధ, బాల్య వివాహాల నిర్మూలన, రక్త హీనత సమస్యలు మరియు దాని నిర్మూలన, సమతుల్యత అహార అలవాట్లను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి శంకర్, వైద్య అరోగ్య శాఖ సిబ్బంది శ్రావణి, అంగన్‌వాడీ టీచర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ విరాళం



యడ్లపాడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని చెన్నకేశవపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి గుడికి తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచన మేరకు ప్రత్తిపాటి ఫౌండేషన్ తరపున 50వేల రూపాయల విరాళం గురువారం అందజేసారు. ఈ కార్యక్రమ ంలో తెదేపా మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు, పార్టీ నాయకులు పోపూరి వెంకటరత్తయ్య, ప్రసాద్, నాగేశ్వరరావు, గోనుగుంట్ల హరిబాబు, ఉప్పలపాటి సీతారామయ్య, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## కోటేష్ కుటుంబానికి వైకాపా ఆర్థికసాయం



యడ్లపాడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని సంతపేట గ్రామానికి చెందిన బోరుగడ్డ కోటేష్ అనారోగ్యం కారణంగా గురువారం మృతి చెందిన విషయం తెలుసుకున్న నియోజక వర్గ వైఎస్అర్ సీపీ సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు అదేశాల మేరకు మల్లెల కోటేశ్వరరావు కోటేష్ కుటుంబ సభ్యులను కలసి తన సంతాపాన్ని సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల అర్థిక సహాయాన్ని అందజేసారు. అయనతోపాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారపార్టీ కనుసన్నల్లోనే అక్రమ ఇసుక రీచ్‌లు : జీవి ధ్వజం

నరసరావుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : అధికారపార్టీ కనుసన్నల్లో అక్రమ ఇసుక రీచ్‌లు కొనసాగుతున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని హైకోర్టుకు ఎంవోఇఎఫ్ నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఇసుక మాఫియా



చెలరేగిపోతున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాల్లో నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు సంస్థ గత ఏడాది నుండి ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు నిరాకరించిందన్నారు. అయినా గాని రీచ్‌ల తవ్వకాలు కొనసాగుతున్నాయన్నారు. భారీ యంత్రాలతో అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నా చూసిచూడనట్లు ఎందుకు ఉంటున్నారని అధికారులపై ఆయన ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై రూ.18 కోట్లు జరిమానా విధించారని తెలిపారు. అదే విధంగా అక్రమ తవ్వకాలపై ప్రశ్నించిన వారిని, విలేకర్లపై దాడులు చేస్తున్నారని జి.వి.ఆంజనేయులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం


నరసరావుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : నరసరావుపేట వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉప్పలపాడు గ్రామానికి చెందిన శనివారపు వాసుదేవరెడ్డి



యార్డు ఛైర్మన్‌గా, అర్వపల్లి గ్రామానికి చెందిన పులుసు అన్నపూర్ణమ్మ వైస్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యకర్తలను, నూతన కమిటీ సభ్యులను ఉద్దేశించి ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అన్నారు. రైతుల పాలన కొనసాగిస్తామన్నారు. రైతే రాజుగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. నూతన కమిటీ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు అండగా నిలవాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందించాలన్నారు. రైతుల కోసం శ్రమిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోతే ప్రభుత్వం కొద్ది రోజులకే ఆ నష్టపరిహారాన్ని రైతుల ఖాతాలకు చెల్లించడం జరిగిందన్నారు. నాణ్యమైన ఎరువులను, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'అంజుమన్ కాంప్లెక్స్ నిర్మాణంపై కోర్టును ఆశ్రయించి అడ్డుకున్న తెదేపా'

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : పట్టణంలో అంజుమన్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని అడ్డుకుని 72 కుటుంబాల జీవనోపాధి లేకుండా వారి ఉసురు టిడిపి నాయకులు పోసుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం జామియా మసీదు నిర్మాణ పనులను నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టిడిపి నాయకులు చెప్పే ప్రతి మాట అబద్దం అన్నారు. కనీస అవగాహన లేకపోగా చెప్పిన మాట అర్థం



చేసుకోలేని మూర్ఖులు టిడిపి నాయకులు అన్నారు. ఆర్టీసీ స్థలం లీజుకు తీసుకుంటే కబ్జా చేసినట్లు ప్రచారం చేయడం వారికే చెల్లిందన్నారు. డీమార్ట్ టిడిపి వారు లీజుకు తీసుకున్నారని, దానిని కబ్జా అంటారా అని ప్రశ్నించారు. మసీదుల నిర్మాణానికి రూ.10 లక్షల విలువ గల సిమెంట్‌ను సొంత నిధుల నుండి ఇస్తున్నట్లు తెలిపారు. మసీదుల అభివృద్ధికి వ్యక్తిగతంగా లక్షల్లో సహాయం చేస్తున్నట్లు తెలిపారు. షాపులు కట్టకుండా ఒక వైపు కోర్టులకు వెళ్ళి అడ్డుకొని మరో వైపు నిర్మాణం జరగడం లేదని చెప్పడం దారుణమన్నారు. రూ.30 లక్షలు కట్టి ప్రతి నెల రూ.3లక్షల అద్దెను సదరు ఆర్టీసీ స్థలానికి అద్దెకు తీసుకున్నవారు ఆర్టీసీ సంస్థకు చెల్లిస్తున్నారని తెలిపారు. రూ.77 లక్షలు మసీదుకు సంబంధించి బకాయి ఉంటే సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కేబినెట్ సమావేశంలో దీనిపై తీర్మానం చేసి రూపాయి అప్పు లేకుండా చేశారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయలును కలిసిన పెదకంచర్ల రైతులు



వినుకొండ,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్‌అండ్‌బి బంగ్లా నందు నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయులును మండలంలోని పెదకంచర్ల గ్రామ రైతులు గురువారం కలిశారు. రూ. 20లక్షలు ఎంపి నిధుల ద్వారా గ్రామంలోని చెరువు ఆనకట్ట సప్లై ఛానల్‌పై కాజ్‌వే నిర్మాణంకు ఎంపి శ్రీ కృష్ణదేవరాయలు కృషి చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## 'మల్లెల' ఆధ్వర్యంలో 'జగనన్న ఉచిత భోజన క్యాంటీన్'



చిలకలూరిపేట,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: వైపి నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న ఉచిత భోజన క్యాంటిన్ నిత్యం వంద లాదిమంది పేదలకు ఆకలి తీరుస్తోంది. భోజనం చేసిన వారు అన్నదాత సుఖీభవ అంటూ దీవిస్తున్నారు. గురువారం పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో ఏర్పాటుచేసిన భోజన క్యాంటిన్‌లో రుచికరమైన భోజనాన్ని పేదలకు అందచేసారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభాని, షుకురు, కరిముల్లా, రాజశేఖర్,బాజీ, ముల్లా, షేక్ అమానుల్లా పలువురు వైసిపి నాయకులు పాల్గొని తమ అమూల్యమైన సేవలను అందించారు.

## దొంగలు స్వైరవిహారం చేస్తున్నా పత్తాలేని అధికారులు: 'బండారుపల్లి'

నాదెండ్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: మండలంలో దోపిడి దొంగలు స్వైర విహారం చేస్తూ రాత్రి, పగలు అనే తేడాలేకుండా యధేచ్చగా దొంగతనాలకు పాల్పడుతున్నారని టిడిపి నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ అన్నారు. గత నెలరోజులుగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో దొంగలు చెలరేగి ముఖ్యంగా తాళాలు వేసిన ఇళ్లను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలకు కంటికి కునుకులేకుండా చేస్తున్నారని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గత 20రోజులలో సాతులూరు గ్రామంలో 20కి పైగా దొంగతనాలు జరగటంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారన్నారు. మండలంలో గంజాయి బ్యాచిపై గట్టిగా నిఘాపెట్టి వారిని అదుపులోకి తీసుకుంటే గాని ఈ సమస్య లకు పరిష్కారం అవుతుందని సత్యనారాయణ సూచించారు. గ్రామంలో మేకలు, బైకులు, నీటి మోటారులు వంటివి దొంగలు అపహరించారని అన్నారు. ఇంత జరుగుతున్నా రక్షణ కల్పించాల్సిన పోలీస్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబు కాదని సత్యనారాయణ అన్నారు. పోలీస్ అధికారులు తక్షణమే గంజాయి బ్యాచ్‌పై గట్టి నిఘాపెట్టాలని, రాత్రిపూట కూడా గస్తీ తిరిగే విధంగా ఏర్పాటుచేసి ప్రజలను దొంగతనాల బారినుండి కాపాడవలసినదిగా ఆయన కోరారు.

## రైతుల త్యాగం -జగన్ మోసానికి దృశ్యరూపం : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: రాష్ట్రం కోసం అమరావతి రైతుల త్యాగం, స్వార్ధ రాజకీయాలతో ముఖ్యమంత్రి జగన్ చేసిన మోసానికి దృశ్యరూపమే రాజధాని ఫైల్స్ చిత్రం అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ధియేటర్‌లో రైతులు, పార్టీ నాయకులతో కలసి రాజధాని ఫైల్స్ చిత్రాన్ని ప్రత్తిపాటి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న అరాచకాలను కళ్లకు కట్టినట్లు చూపించారని



తెలిపారు. చేదు నిజాలు,చీకటి కోణాలను ప్రజలందరికి చూపించడంలో దర్శక, నిర్మాతలు వందశాతం విజయవంతమయ్యారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ చిత్రం సినీ మాధ్యమంలో శక్తి అని మరోసారి చాటి చెపి ్పందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ రాజధాని నిర్మాణం కోసం 3 పంటలు పండే తమ భూములను నిస్వార్ధంగా ఇచ్చిన రైతులకి మిగిలిన కన్నీళ్లకు, వారి ఉద్యమస్ఫూర్తికి అద్దం పట్టిన పలు సన్నివేశాలు తన మనసును కదిలించాయని అన్నారు. మరో రెండునెలలలో ఈ గ్రహణం పోయి అమరావతికి మంచిరోజులు వస్తాయని, తరతరాలకు చరిత్రలో నిలిచిపోయేలా రాజధాని నిర్మాణం పూర్తిచేసే భాధ్యత తెలుగుదేశం పార్టీ, జనసేన తీసుకుంటాయని తెలిపారు. అందుకు తొలిమెట్టుగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో మొత్తం వైకాపాను అ డ్రెస్ లేకుండా చేసి టిడిపి,జనసేన కూటమికి క్లీన్‌స్వీప్ విజయాన్ని అందించాల్సి భాధ్యత అందరిపై ఉందని ప్రత్తిపాటి తెలిపారు.

## 'ప్రమాదకర స్థాయిలో శాంతిభద్రతలు'



చిలకలూరిపేట, ఫి బ్రవరి22, ప్ర భాత వార్త: అయిదేళ్లుగా రాష్ట్రాన్ని అరాచకానికి కేరాఫ్ అడ్రెస్‌గా మార్చిన ముఖ్యమంత్రి జగన్ పాలనలో కొన్ని రోజులుగా శాంతి భద్రతలు మరీ ప్రమాదంలో పడ్డాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి పట్టణంలోని గోల్డ్‌షాపుల బజార్‌లో నిర్వహించిన బాబుష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్ ్గని టిడిపి మినీమేనిఫెస్టో కరపత్రాలను పంపిణీచేశారు. అనంతరం మేనిఫెస్టోలోని పథకాల గురించి ప్రజలకు వివరించారు అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో ఎప్పుడూ చూడని రీతిలో రాష్ట్రాన్ని రౌడీరాజ్య ంగా మార్చారని, ప్రజల ధన,మాన పాణా లకు రక్షణ లేకుండా పోయిందని ప్రత్తిపాటి అన్నారు. ప్రతిపక్షాలు,మీడియాపై దాడులలో చంబల్‌లోయను మించిన రీతిలో వైకాపా మూకలు చెలరేగిపోతున్నాయని ధ్వజమెత్తారు. తదుపరి ఆర్యవైశ్యులతో ప్రతి ్తపాటి సమావేశం జరిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాల చంద్రబాబు రాజకీయ అనుభవం ప్రజల కష్ట నష్టాలన్ని రేపిన సంఘర్షణ నుంచి పరిష్కారంగా ఈ సూపర్ సిక్స్ పదకాలు రూపకల్పన చేశారని అన్నారు. ఇదే సమయంలో కొన్ని రోజులుగా ప్రతిపక్షాలు, పత్రికలను లక్ష్యం గా చేసుకొని పెరిగిన వైకాపా దాడులు అత్యంత హేయంగా ఉన్నాయన్నారు. జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో పవన్ కళ్యాణ్ చంద్రబాబు నేతృత్వంలో టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని జనసేన నేత తోట రాజారమేష్ కోరారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూబాడులో మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రతిష్ఠాపన




నాదెండ్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: మండలంలోని తూబాడు గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పగల సత్తా 'జనసేన'కే ఉంది : బాలాజీ



చిలకలూరిపేట,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పగల సత్తా జనసేనకే ఉందని జనసేనపార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు.గురువారం పట్టణంలోని పురుషోత్తమపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది బైరా కృష్ణ పుట్టినరోజు సందర్బంగా జనసేనపార్టీ సెంట్రల్ ఆంధ్రా కోకన్వీనర్ పెంటేల బాలాజీ బైరా కృష్ణని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి బోకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా బైరా కృష్ణను జనసేన పార్టీలోకి చేరవలసినదిగా బాలాజీ ఆహ్వానించారు. బాలాజీ ఆహ్వానంపై స్పందించిన బైరా కృష్ణ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. అనంతరం పెంటేల బాలాజీ మాట్లాడుతూ అవినీతితో కుళ్లిపోయిన వైసిపి సర్కార్‌ను గద్దెదించి రాష్ట్రాన్ని బాగు చేసుకోవాల్సి న భాధ్యత మనందరిపై ఉందని, మరో కొన్నిరోజులు కలిసికట్టుగా పనిచేస్తే వైసిపి దుష్టపాలన నుంచి విముక్తి పొందవచ్చునని జనసేనపార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. రాష్ట్రంలో భవిష్యత్ ఉన్న ఏకైక పార్టీ జనసేన పార్టీఅని, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పగల సత్తా జనసేనకే ఉందన్నారు. చిలకలూరిపేట మండల అధ్యక్షుడు తిమ్మి శెట్టి కోటేశ్వరరావు, నాదెండ్ల మండల అధ్యక్షుడు కొసనా పిచ్చయ్య, యడ్లపాడు మండల ఉపాధ్యక్షుడు మల్లా కోటి, పట్టణ నాయకులు గోవిందు గణేష్, ఎస్ఆర్ శ్రీను, ముద్దా యోబు, వెంకటేష్, సాయి, వీరమహిళలు పాల్గొన్నారు.

## 'ఛలో సచివాలయం'లో రాధాకృష్ణ అరెస్ట్ - కృష్ణనగర్ పిఎస్‌కు తరలింపు



చిలకలూరిపేట,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్‌చేస్తూ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు షర్మిలా ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో సచివాలయం కార్యక్రమంలో చిలకలూరిపేటనుండి పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి, పిసిపి కార్యదర్శి యం రాధాకృష్ణను పోలీసులు అరెస్ట్‌చేసి విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్ సీతారామాంజనేయులను, జిల్లా యువజన కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్‌ను, ఉమ్మడి గుంటూరుజిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు మంగళగిరి మాధవరావును తదితర నాయకులను అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## భాజపా ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'పోరుబాట'

చిలకలూరిపేట,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశానుసారం, జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకరబాబు పిలుపుమేరకు గురువారం



బిజెపి ఆధ్వర్యలో పట్టణంలోని 9,18,19 వార్డులలో 2వరోజు పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ పోరుబాట కార్యక్రమానికి కన్వీనర్‌గా పులుగుజ్జు మహేష్,కోకన్వీనర్‌గా దండా వెంకట శ్రీనివాసకుమార్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, కో కన్వీనర్ మల్లెల శివనాగేశ్వరరావు, పట్టణ బిజెపి అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎ లక్ష్మణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి రంజిత్, సోషల్ మీడియా ఇన్‌చార్జి వంకాయలపాటి వంశీ, మాజీ పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, రూరల్ మండల సెక్రటరి కక్కెర పుల్లారావు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నాక్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్ సేవలు కొనసాగుతున్నాయి. పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలనే మహోన్నత లక్ష్యంతో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. గురువారం కళ్యాణి సెంటర్‌లో ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ ద్వారా 642 మందికి మంచి రుచికరమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీమ్, తూబాడు సుభాని, టైలర్ ఖాజావలి, షేక్ అన్సర్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు తదితరులు సవలు అందించారు.



## నిరంకుశ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి: జీవి

వినుకొండ,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: ఈపూరు మండలం అంగళూరు గ్రామం నుంచి మాజీ ఎంపిపి బొల్లా వెంకట కోటయ్య ఆయన కుమారుడు బొల్లా శ్రీనివాసరావు, రమేష్‌ల ఆధ్వర్యంలో 200 కుటుంబాలు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు సమక్షంలో టిడిపి పార్టీలో గురువారం



చేరారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు పార్టీలోకి చేరిన వారికి తెదేపా కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిరంకుశ పాలన చేస్తున్న జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి బాలయ్య, సీనియర్ నాయకులు గన్నమనేని వెంకయ్య, రాపర్ల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన

వినుకొండ,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో ఎం. అనురాధ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం గురువారం



నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్ధాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం. నాగరాజుకుమారి, అంగన్‌వాడీలు, ఏఎంఎంలు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్వాధీనం



మాచర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామ బస్టాండ్ వద్ద గురువారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. పేరిగంట్ల గాలయ్య అనే వ్యక్తి 10 లీటర్ల నాటుసారా కలిగి ఉండడాన్ని గుర్తించారు. గాలయ్యను అదుపులోకి తీసుకొని నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. న్యాయాధికారి వద్ద హాజరుపరుచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సెబ్ అధికారులు చెప్పారు.

## సమ్మక్క, సారక్కలను దర్శించుకున్న 'పిన్నెల్లి' సోదరులు

మాచర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం మేడారంలో వెంచేసియున్న సమ్మక్క, సారక్కలను గురువారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ



యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మొక్కుబడులు తీర్చుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## కన్నెగంటి హనుమంతు వర్ధంతి

మాచర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలో గురువారం వైసీపీ నేతలు స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన



మహోన్నత వ్యక్తి హనుమంతు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, శ్రీనివాసశర్మ, తాడి వెంకటేశ్వరరెడ్డి, యరబోతుల శ్రీనివాసరావు, బత్తుల ఏడుకొండలు, పోలా శ్రీనివాసరావు, దస్తగిరి, రాధా, సంతోష్, కలివెల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గిలో కన్నెగంటి హనుమంతు వర్ధంతి

దుర్గి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : పుల్లరి నిరాకరణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు వర్ధంతి వేడుకలు గురువారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ



మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకల్లో దుర్గి బస్టాండ్ సెంటర్‌లోని కన్నెగంటి హనుమంతు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కోలగొట్ల సమీపంలోని హనుమంతు సమాధిని సందర్శించారు. పల్నాటి ప్రాంత ప్రజలకు హనుమంతు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ జక్కా సీతారామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వారణాసి నాగేశ్వరరావు, ఎగటీల వెంకట్రామయ్య, కొండా లక్ష్మయ్య, కటకం వెంకటేశ్వర్లు, కటకం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అడిగొప్పల అమ్మవారి హుండీ ఆదాయం రూ.12,01,375

దుర్గి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి హుండి ఆదాయం రూ.12,01,375లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమీషనర్ పి.సైదమ్మభాయి తెలిపారు. 44 రోజులుగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందన్నారు. కారంపూడి గ్రూప్స్ టెంపుల్స్



కార్యనిర్వహణాధికారి పప్పుల కృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ హుండి లెక్కింపులో కరాలపాటి సుబ్బారావు, కలవెల వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 24న శ్రీనిదానంపాటి అమ్మవారి తిరునాళ్ల : సహాయ కమిషనర్ సైదమ్మ బాయి

దుర్గి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి తిరునాళ్ళ మార్చి 24న నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ పి.సైదమ్మభాయి తెలిపారు. 24 ఆదివారం నుండి 25వ సోమవారం వరకు జరిగే అమ్మవారి తిరునాళ్ళకు వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొంది, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు.

## టెన్త్, ఇంటర్,ఒకేషనల్ పరిక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి: కలెక్టర్

బాపట్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: పదవ తరగతి,ఇంటర్మీడియట్,ఒకేషనల్ పరీక్షలను అధికారులు అత్యంత సమర్ధవంతంగా,పగడ్బందీతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం పదవ తరగతి,ఇంటర్ పరిక్షల నిర్వహాణ పై సంబందిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా అన్ని జిల్లాల కలెక్టర్‌లు,అనుభంద శాఖల అధికారులతో రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి నుంచి వీక్షణ సమావేశాన్ని నిర్వహించారు.ఎస్ఎస్‌సి ,ఇంటర్‌మీడియట్,ఒకేషనల్,టెట్,డిఎస్‌సి పరీక్షలు జరుగనున్న నేపద్యంలో సమగ్ర ప్రణాళికతో అధికారులు బాధ్యతగా పనిచేయాలని మంత్రి సూచించారు.విద్యార్ధులకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకుముందస్తు ప్రణాళిక ఉండాలని పరీక్షలు సమర్ధవంతంగానిర్వహించాలన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ మాట్లాడుతూ పరిక్షలు నిర్వహాణలో అధికారులు అలసత్వం



వహించకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకుసూచించారు.కేంద్రాల వద్దపోలీస్ బందోబసల్తు,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ డివైస్,ఫోన్,వాచీలు వంటి పరికరాలు ఏవి అనుమతించవద్దన్నారు. పరీక్షలకు హారయ్యేవిద్యార్ధులు హాల్ టికెట్‌చూపితే ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలన్నారు.అర్టీసీ బస్సులు సకాలంలో నడపాలన్నారు.మొబైల్ పోలీస్ వాహనాలు ఆయా కేంద్రాల వద్ద పర్యవేక్షించేలా చూడాలన్నారు. సిట్టింగ్‌స్క్వాడ్‌లను నియమించాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రాదమికి వైద్య కిట్టులుసిద్దం చేసుకోవాలన్నారు. పదవ తరగతి పరిక్షల్లో మాస్‌కాపియింగ్ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని,జిరాక్స్ సెంటర్లు మూత వేయించాలన్నారు. పదవ తరగి పరిక్షలు 108 కేంద్రాల్లో మార్చి 18నుంచి 30 తేది వరకు 10వ తరగతి పరిక్షలు ఉదయం 9 నుంచి మద్యాహ్నం 12,45 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ పరిక్షలకు 9,781 మంది బాలురు,9,129 మంది బాలికలు సిద్ధమవుతున్నారన్నారు. ఇందుకోసం జిల్లాలో 108 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఒకేషనల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి నెల 18వ తేది నుంచి 30వ తేది వరకు మద్యాహ్నం 2,30నుంచిసాయింత్రం 5,30 గంటల వరకు జరుగుతాయన్నారు. 1204 మంది విద్యార్ధులు పరీక్షలకుహాజరవుతూన్నరని ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ ఆర్ఐఒ పి.యర్రయ్య,జిల్లా విద్యాశాక అధికారి కె.నారాయణ,జిల్లా వైద్య ఆరోగ్య శాక అధికారిణి ఎస్ విజయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## 'అంజుమన్ ఏ ఇస్లామియా అభివృద్ధికి కృషి చేస్తా'

బాపట్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: అంజుమన్ ఏ ఇస్లామియి అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎంపికైె అంజుమన్ కమిటి అధ్యక్షులు అబ్దులన రహీమ్ జానీ తెలిపారు.స్థానిక పాత బాస్టాండ్ వద్దగల అంజుమన్ అవరణలో నూతనంగా ఎన్నికైన కమిటి ప్రమాణా స్వీకార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.నూతన కమిటి సభ్యులచే ఎన్నికల అధికారులు వల్లయ్య,పాగోలు



సత్యనారాయణలు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ అంజుమన్ ఏ ఇస్లామియా ద్వారా పేద ముస్లీంలకు సేవ సహాయసహాకారాలు అందించటమే కాకుండా, పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అభివృద్ధి పధంలో నడిపిస్తామన్నారు.నూతన కమిటి ఉపాద్యక్షులుగా షేక్ బాజీవలి,సెక్రటరీగా అబ్దుల్ కరీం,వైస్‌ప్రసిడెంట్‌గా షేక్ మహ్మద్ రఫీ,ట్రెజరర్‌గా షేక్ మీరా సాహెబ్,కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్ సత్తార్,షేక్ మౌలాలి,జనాబ అధం,జాబ్‌ఖాసీం,జానాబ్‌ఖాదర్ బాష,జానీబ్ అబ్దుల్ మజీద్‌లు ఎంపియ్యారు.అనంతరం ప్రసిడెంట్ రహీంజానీ,సెక్రటరీ అబ్దుల్‌కరీంలకు సంస్థ సభ్యులు, అభిమానులు,మీడియామిత్రులు పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## కాపులు ఐక్యతతో ఉండాలి: డాక్టర్ 'ఉమ్మారెడ్డి'

పొన్నూరు, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: కాపులంతా ఐక్యతతో ఉన్నప్పుడే కాపు సామాజిక వర్గం అభివృద్ధి సాధిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో రూ.2కోట్ల గ్రామస్తుల విరాళాలతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ షిరిడి సాయినాథ కళ్యాణ మండపానికి గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉమ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి గ్రామంలో కళ్యాణ మండపం ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామానికి చెందిన గ్రంధి వెంకటాద్రి 23సెంట్లు స్థలాన్ని కళ్యాణ మండప నిర్మాణానికి ఇవ్వడం శుభపరిణామన్నారు. ఇతర కులాలంతా ఏ విధంగా ఏకతాటిపై ఉండి వారి సమస్యలు పరిష్కరించుకొంటున్నారో అదే విధంగా కాపులంతా ఏకతాటిపైకి వచ్చినప్పుడే రాజ్యాధికారం సాధ్యపడుతుందన్నారు. కాపులకు గుర్తింపు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అనుభవిస్తున్న ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో జగన్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ గత చరిత్రను తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. 25ఏళ్ళుగా ఎమ్మెల్యేగా ఉండి నరేంద్రకుమార్ ఏమి చేయలేదన్నారు. ప్రస్తుతం అభివృద్ధి



జరుగుతుంటే ఓర్చుకోలేక ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ కాపు కులస్తుని చేతిలో ఓడిపోయాయనే ఫ్రస్టేషన్‌లో నరేంద్ర ఉన్నారన్నారు. నరేంద్రకుమార్ ఓడిపోయినందుకు కాదని, కాపు చేతిలో ఓడిపోయాననే అక్కసుతో నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారన్నారు. 25ఏళ్ళలో నరేంద్ర చెప్పుకోవడానికి ఎలాంటి శాశ్వితమైన పనులు చేయలేదని, ప్రస్తుతం తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నాడన్నారు. 25ఏళ్ళ కాలంలో నరేంద్రకుమార్ చేసిన అభివృద్ధి ఏమిటో, తాను ఈ నాలుగేళ్ళలో చేసిన అభివృద్ధి ఏమిటో చర్చించేందుకు నరేంద్ర సిద్దమా? అని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలు తాను చేసిన అభివృద్ధితో టిడిపిని మరిచిపోయే పరిస్థితి వచ్చిందని, అందుకోసమే నరేంద్రకుమార్ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తనకు అభివృద్ధి చేయడం మాత్రమే తెలుసన్నారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొతారు వెంకటరమణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిలారికి సీటు లేదని దుష్ప్రచారం జరుగుతుందని, అందులో నిజం లేదన్నారు. సీటు కిలారిదే, గెలిచేది కూడా కిలారేనన్నారు. తొలుత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కళ్యాణ మండపానికి శంఖుస్తాపన చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సొసైటీ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, బండి శివరామకృష్ణ(బాబు), వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు. చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలను ఘనంతా సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని పార్టీల కాపు నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఇకమీదట వ్యవహరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

## 'సమ్మె కాలపు ఒప్పందాన్ని అమలు చేయాలి'

పొన్నూరు, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా ప్రభుత్వం సమ్మె కాలపు ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు సిడిపిఓకు వినతిపత్రం అందజేశారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా సీడిపిఓ కార్యాలయానికి వెళ్ళారు. సమ్మె విరమించి నెల రోజులు గడుస్తున్నా ఒప్పందం ప్రకారం ప్రభుత్వం వ్యవహరించకపోవడం విచారకరమన్నారు. అందుకు సంబంధించిన జీవోలను తక్షణమే ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ప్రాజెక్టు స్థాయిలో సమస్యలపై గ్రీవెన్స్ మీటింగ్‌లు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ గౌరవాధ్యక్షుడు నిమ్మకూరి రమేష్‌బాబు, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి సుకన్య, డి.పద్మజ, పిడి విజయలక్ష్మి, సెక్టారు లీడర్లు అనూరాధ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## 'ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం'

### మీడియాతో యూనియన్ బ్యాంకు మేనేజరు భాస్కరరావు

కారంపూడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి వ్యాపారం అభివృద్ధికి విశేష సేవలు అందించిన ఏకైక బ్యాంకు కారంపూడి యూనియన్ బ్యాంకు అని బ్రాంచ్ మేనేజరు అక్కి భాస్కరరావు అన్నారు. కారంపూడిలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేసి పదేళ్ల పూర్తయిన సందర్భంగా బ్యాంకులో ఖాతాదారుల సమక్షంలో బ్యాంకు మేనేజరు ఆధ్వర్యంలో కేక్ కట్



చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లలో అన్ని వర్గాల వ్యాపారులను ఆదుకోవడమే కాకుండా వారికి రుణాలు అందించి పది సంవత్సరాలలో వంద కోట్ల వ్యాపారాన్ని పూర్తి చేసిన ఘనత తమ బ్యాంకుకే తక్కుతుందని ఖాతాదారుల సహకారంతోనే బ్యాంకు ఈ విధంగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. చిన్నచిన్న వ్యాపారులకు కూడా ఆర్థికంగా రుణ అవసరాలు కల్పించేందుకు కారంపూడి యూనియన్ బ్యాంకు ముందుంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రుణాలు కూడా ఆయా వర్గాలకు అందించడం జరుగుతుందని బ్యాంకు మేనేజరు తెలిపారు. ఈ సందర్భంగా కారంపూడికి చెందిన పలువురు వ్యాపారులు యూనియన్ బ్యాంకు మేనేజరుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, సిబ్బంది హనుమాన్‌నాయక్, దత్తాత్రేయ షిండే, గోపీచంద్, జ్యోతి, ఏడుకొండలు, భాస్కరాచారి, బిజినెస్ కరస్పాండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిఇఓను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నేతలు

కారంపూడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లును వైకాపా నేతలు గురువారం నరసరావుపేటలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యాసంస్థలపై ఉన్న



సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో విద్యార్థులకు అందవలసిన సౌకర్యాలు అందేవిధంగా చూడాలని కోరారు. డీఈఓను కలిసిన వారిలో దుర్గి మార్కెట్ యార్డు ఛైర్మన్ కొమ్ము చంద్రశేఖర్, కడియం వెంకట్రావు, కాలె రాంబాబు, కాశి, ఇరిగి రవి తదితరులు ఉన్నారు.

## 'అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీల జీవోను వెంటనే విడుదల చేయాలి'

కొల్లిపర,పిబ్రవరి 22 ప్రభాతవార్త: అంగన్‌వాడీలు సమ్మె విరమించి నెల రోజులు దాటినా సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాలపై ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని సీఐటీయూ



మండల అద్యక్షుడు కోటా చంద్రశేఖర్ అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీలు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లలకు అంగన్‌వాడీలు కీలకపాత్ర పోషిస్తున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అనంతర తీహాశీల్దార్ శ్రీనివాసులకు జీవోను వెంటనే విడుదల చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు వినతి పత్రం అందించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ మండల స్థాయినాయకులు డి.శివపార్వతి, ఆదిలక్ష్మి, గుంటూరు స్వర్ణలత,దీప్తి,శ్రీలత,సువర్ణలత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రవైద్యశాల ప్రారంభం



సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : పట్టణంలోని చిన్నమసీదు సెంటర్‌లో అత్యాధునిక కంటి పరికరాలతో నూతనంగా ఏర్పాటు చేసిన నేత్రాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన చేతుల మీదుగా కోట సైదయ్య నేత్రాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పల్నాడు జిల్లా ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను, చికిత్సను అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డిఎం అండ్ హెచ్‌ఓ రవికుమార్, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ పొట్టి సుధాకర్, హాస్పటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ వర్ధంతి



సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : పట్టణంలోని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ క్యాంప్ కార్యాలయంలో గురువారం అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి కార ్యక్రమం జరిగింది. ఆయన చిత్రపటానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ా ఆయన మాట్లాడుతూ సమరయోధునిగా, పాత్రికేయునిగా, విద్యాశాఖామంత్రిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. అబ్దుల్ కలాం సేవలు మరువలేనివన్నారు. విద్యారంగానికి ఆయన ఎన్నో సేవలను అందించారని తెలిపారు. స్వాతంత్ర్య సమర ప్రముఖులలో ఆయన మహనీయుడని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ రాంబో బుడే, అబ్దుల్ నబి, షేక్.ఆదం, షేక్.ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## కౌలురైతు కుటుంబానికి 'అంబటి' పరామర్శ



సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన మురారి నరేంద్ర కుటుంబాన్ని గురువారం రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కౌలు రైతుగా జీవనం సాగిస్తున్న ఆయన బలవన్మరణం చెందడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నుండి వారికి అండగా ఉంటామని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం నుండి రైతులకు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతికి 'అంబటి' నివాళి



సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మాజీ సర్పంచ్ వేమారెడ్డికి రాష్ట్ర జలవనరులశ ాఖామంత్రి అంబటి రాంబాబు గురువారం నివాళులర్పించారు. సత్తెనపల్లి మండల పరిధి లోని పెదమక్కెన గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వేమారెడ్డి కనుమూశారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న మంత్రి రాంబాబు వారి స్వగృహానికి వెళ్ళి వేమారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బాలికను వేధించిన వలంటీర్‌ను శిక్షించాలి : 'జనసేన'

నరసరావుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మండలంలోని పాలపాడు గ్రామంలో బాలికను వేధించిన వాలంటీర్‌ను కఠినంగా శిక్షించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు, సయ్యద్ జిలానీ, జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అష్రూఫ్, గుప్తా శ్రీకాంత్, అద్దేపల్లి ఆనంద్ తదితరులు జిబిఆర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న యువకుడు గ్రామానికి చెందిన ఇద్దరు అక్క చెల్లెళ్ళను వేధిస్తున్నట్లు తెలిపారు. వేధింపులకు భయపడి పెద్ద కుమార్తెకు ఐఐటి సీటు వచ్చినా కళాశాలకు తల్లిదండ్రులు పంపలేదని తెలిపారు. బాలిక పరిస్థితి విషమంగా ఉందని వారు పేర్కొన్నారు. ఖచ్చితంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా జనసేన నాయకులు పేర్కొన్నారు.

# 'దేవర' గురించి జాన్వీ ...

బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీకపూర్..ఇపుడు యంగ్‌టైగర్ మూవీ 'దేవర' నటిస్తున్న సంగతి తెలిసిందే.. ఈమూవీ ఆమెకు ప్రత్యేకం అని అంటున్నారు.. భారీ బడ్జెట్‌తో గతంలో లేని విధంగా చాలా గ్రాండియర్‌గా తెరకెక్కిస్తున్నారు. దాదాపు రూ.300కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో



ఈసినిమాను నిర్మిస్తున్నారని తెలిసింది.. ఈసినిమాను అక్టోబర్10న రిలీజ్ చేస్తున్నట్టు క్లారిటీ ఉంది. ఇదిలా ఉండగా, జాన్వీ తాజా ఇంటర్వ్యూలో దీని గురించి చిన్న అప్‌డేట్ ఇచ్చింది. షూటింగ్ కొనసాగుతోందని, సాంగ్స్ కూడ షూట్ చేయాల్సి ఉందని చెప్పింది.. మొత్తం అయిదు పాటలు ఉంటాయనే విషయం ఇదివరకే తెలిసింది..ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. అయితే సాంగ్స్ కంపోజ్ చేయటం పూర్తయిందట. షూటింగ్ తనకు కొత్త అనుభూతిని కల్గిస్తోంది అమ్మడు చెప్పుకొచ్చింది  అంతేకాదు ప్రతిసీన్ కూడ ప్రత్యేకంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ముందురోజే ప్రతిసన్నివేశం గురించి చదివి మరీ తెలుసుకుంటున్నట్టుగా ఆమె తెలిపింది..

# 'బడేమియాన్.. చోటే మియాన్' టైటిల్ ట్రాక్ రిలీజ్

బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్‌తో కలిసి నటిస్తున్న చిత్రం బడేమియాన్ చోటేమియాన్... ఆలీ అబ్బాస్ జాఫర్ డైరెక్టు చేస్తున్న ఈ మూవీ నుంచి ఇటీవల ఫస్ట్‌పోస్టర్ బయటకు వచ్చింది.. అక్షయ్, టైగర్ ఇద్దరూ గన్స్‌పట్టుకుని యాక్షన్ మోడ్‌లో కన్పించారు.. రిలీజ్ డేట్‌ను కూడ ఎనౌన్స్ చేశారు.. ఈద్ సందర్భంగా ఏప్రిల్‌లో ఈచిత్రం రిలీజ్ కానుంది.. తాజాగా ఈచిత్రం నుంచి టైటిల్ ట్రాక్‌ను విడుదల చేశారు. విశాల్ మిశ్రా తనదైన శైలిలో సాంగ్‌ను



అందించారు.. ఈ ట్రాక్‌లో అక్షయ్, టైగర్ హుక్ స్టెప్ ఫ్యాన్స్‌ను, మూవీ లవర్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.ఇటీవల విడుదలైన ఈచిత్రం ఫస్ట్ గ్లింప్స్‌కు విశేష స్పందన వచ్చింది.. ఈసినిమాకు ఏక్ థా టైగర్, సుల్తాన్ సినిమాల ఫేమ్ ఆలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తున్నారు.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్‌లో ఈచిత్రం హిందీతో పాటు తెలుగులో విడుదల అవుతుంది.

# అపుడు మానసికంగా ఒత్తిడికి గురయ్యా: శ్రియాశరణ్...

కొన్ని షూటింగ్‌లకు అండర్ కరెంట్ కొన్ని సంఘటనలు జరుగుతుంటాయి.. అలా తనకు జరిగిందని, శ్రియా శరణ్ చెప్పుకొచ్చారు.. తాజాగా ఆమె షో టైం అనే వెబ్‌సిరీస్ చేసింది.. దీని గురించి ఆమె అనుభవాలు చెబుతూ.. మేం ఈ షోటైం షూటింగ్ చేస్తున్నపుడు నా కుమార్తె తన చేతిని ప్రమాదశాత్తూ కాల్చుకుంది.. నేనునిర్లక్ష్యంగా ఉన్నందున ఇది జరిగిందని, అది



వ్యక్తిగతంగా నాకు చాలా కఠినమైన సమయం అన్నారు.. కానీ ఏదో ఒక విధంగా దాని గురించి బయటపడాలంటే నటించాలి... అందుకే సెట్‌కి తిరిగి రావటం నన్ను శాంతింపజేసింది. ఎందుకంటే ఆ టైంలో నేను మానసికంగా చాలా ఒత్తిడికి గురయ్యాను.. షూటింగ్‌లో పాల్గొన్నాక మనసు కుదుటపడింది.. ఇలాంటివి కొన్ని సార్లు జరుగుతుంటాయి... చాలా అండర్ కరెంట్స్ విషయాలుం టాయి.. ఇలా ప్రతిసన్నివేశానికి బ్యాక్‌స్టోరీ ఉంటుంది అని అన్నారు. డబ్బు వ్యాపారం, గ్లామర్, సంబంధాలు , జీవనశైలి, బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలు, షోటైమ్ ప్రత్యేకంగా మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో విడుదల అవుతుంది. షోటైమ్‌కి ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా హెల్మ్ చేశారు. ఇందులో  మౌనిరాయ్, రాజీవ్ ఖండేల్వాల్, శ్రియాశరణ్, విశాల్ వశిష్ఠ, నీరజ్ మాధవ్,  విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా కీలకపాత్రల్లో నటించారు. సుమిత్ రాయ్ రూపొందించారు. షోరన్నర్ మరియు దర్శకత్వం మిహిద్ దేశాయ్, అర్చిత్‌కుమార్ దర్శకత్వం వహించారు. సుమిత్ రామ్, మిధున్ గంగోపాధ్యాయ, లారా చాందిని స్క్రీన్‌ప్లే అందించారు..

# 'ఓం బీమ్ బుష్' టైటిల్ ఫిక్స్

'హుషారు' ఫేం శ్రీ హర్ష కొనగంటి దర్శకత్వంలో అప్‌కమింగ్ ఫిల్మ్‌లో బ్యాంగ్ బ్రదర్స్‌గా శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఒక క్రేజీ ఫన్‌రైడ్ అందించటానికి సిద్ధంగా ఉన్నారు. ఈచిత్రానికి ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారుచేశారు.. వి.సెల్యూలాయిడ్, సునీల్ బలుసు కలిసి  ఈ ప్రాజెక్టును నిర్మించగా, యువీ క్రియేషన్స్ సమర్పిస్తోంది.. ప్రీలుక్ గ్లింప్స్‌తో దృష్టిని ఆకర్షించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో ముందుకు వచ్చారు.. ముగ్గురు



వ్యోమగాములు తమ చేతులోల పేలుడు పరికారాలతో అంతరిక్ష నౌకలో భూమిలోని ప్రవేశిస్తున్నట్టు గ్లింప్స్ చూపించింది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో శ్రీవిష్ణు, ప్రియదర్శి రాహుల్ రామకృష్ణ ముగ్గురూ రూరల్ ఏరియాలో చేతిలో కొన్ని సామ్ ప్లేట్స్‌తో స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్నారు. వీరంతా వ్యోమగామి దుస్తులను ధరించారు.. ఫస్ట్‌లుక్ క్రేజీగా అందరినీ అలరించింది. 'ఓం భీమ్ బుష్' అనేద తాంత్రిక విద్యలో జపించే మంత్రం.. పిల్లలు ఆడుకునేటపుడు కూడ సరదాగా చెబుతుంటారు. నో లాజిక్ ఓన్లీ మ్యాజిక్..అనేది క్యాప్షన్‌గా పెట్టారు. హిలేరియస్ కాంబో ఉన్న ఈచిత్రం క్రేజీ ఎంటర్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని భరోసా ఇస్తోంది.. తొలి చిత్రం హుషారు లో తన సత్తా నిరూపించుకున్న శ్రీహర్ష కొనుగంటి మొదటి నుంచి చివరి వరకు వినోదభరితంగా సాగే చాలా క్రేజీ హిలేరియస్ మూవీని సిద్ధం చేస్తున్నారు.వినోదాత్మ కంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తునానననరు. ఈచిత్రంలో శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, రచ్చ రవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మార్చి 22నవిడుదల చేస్తున్నట్టు పోస్టర్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు.





# టాలీవుడ్ బ్యూటీ పెళ్లి ఫొటోలు వైరల్

టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్, జాకీ భగ్నాని ఒకటయ్యారు. ఫిబ్రవరి 21న గోవాలో వీరి వివాహ వేడుక జరిగింది. కాగా ఈ నూతన జంట గోవా నుంచి తమ పెళ్లి ఫొటోల మొదటి బంచ్‌ను షేర్ చేశారు. అవి ఇపుడు వైరల్‌గా మారాయి... రకుల్ పెళ్లి దుస్తుల్లో ఎంతోఅందంగా మెరిసిపోతోంది... ఐవరీ అండ్ బ్లష్ కలర్స్‌తో హ్యాండ్ ఎంబ్రాయిడరీ ఫ్లోరల్ డిజైన్‌లతో అందంగా రూపొందించిన లెహంగా ధరించింది..  తరుణ్ తహిలియాని సింగ్ అభిరుచికి అనుగుణంగా మోడ్రన్‌స్టైల్‌లో పూల మోటిఫ్‌లను మిళితం చేసి దుస్తులను డిజైన్‌చేశారు. వరుడు జాకీ భగ్నానీ చినార్ మోటిఫ్‌తో అలంకరించబడిన ఐవరీ చికంకారీ షేర్వాణీలో స్మార్ట్‌గా కన్పించారు.. .కాగా డిజైన్‌నఉ రూపొందించటానికి ఆరు నెలల వ్యవధి పట్టిందట..

# 'అభిమాని'లో యముడి పాత్ర నా అదృష్టం: అజయ్ ఘోష్

సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో 'అభిమాని' అనే వెబ్ ఫిలిం చేస్తునానననరు. 2024 కొత్త సంవత్సరం సందర్భంగా ఆ సినిమా పోస్టర్‌ను రిలీజ్ చేసి సినిమాను సోషల్‌మీడియాలో సురేష్ కొండేటి అనౌన్స్ చేశారు. ఈ పోస్టర్‌లో యమధర్మరాజుకు సురేష్ కొండేటి మోకాళ్లపై నిల్చుని వేడుకుంటున్నట్టుగా ఉంది.. అభిమాని పోస్టర్ చూస్తుంటే భూలోకం యమలోకం చుట్టూ తిరిగే కథగా ఈసినిమా రానుందని తెలుస్తోంది.. ఈచిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం





వహిస్తున్నారు. ఎస్‌కె రెహ్మాన్‌నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డ్రమ్స్ రాము సంగీతం అందిస్తున్నారు. బషీరమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. అయితే ఈసినిమాలో యముడి పాత్రలో అజయ్ ఘోష్‌నటిస్తున్నారు. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో తన డబ్బింగ్ వర్క్ పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. యముడు పాత్ర అనగానే తెలుగువారికి కైకాల సత్యనారాయణగారు గుర్తుకొస్తారని, అలాంటి మహానుభావుడు పోషించిన పాత్ర నాకు ఇపుడు దొరకటం నా అదృష్టం అన్నారు.. ఈ పాత్రలో నా నటన మీ అందరినీ కట్టిపడేసేలా ఉంటుందన్నారు. నాకు ఈపాత్ర ఇచ్చిన డైరెక్టర్‌కు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు రాంబాబు దోమకొండ మాట్లాడుతూ, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు సినిమాను తీసుకొస్తామన్నారు.

# స్మశానంలో టీజర్ లాంచ్‌కి ప్లాన్

అద్భుతమైన అభినయంతో ఆకట్టుకునే అందాల ముద్దుగుమన అంజలి ..టైటిల్ పాత్రలో నటిస్తున్న హారర్ ఎంటర్‌టైనర్ 'గీతాంజలి మళ్లీ వచ్చింది'.. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్‌బస్టర్ విజయం అందుకున్న గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్.. గీతాంజలి సినిమా



బాక్సాఫీసు వద్ద భారీ విజయం అందుకుంది.. అంతేకాదు ఓ ట్రెండ్‌ను సృష్టించింది.. దీనికి సీక్వెల్‌గా ఇపుడు 'గీతాంజలి మళ్లీ వచ్చింది' రాబోతోంది.. కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవివి సినిమాస్ బ్యానర్లపై కోన వెంకట్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం అంజలికి ఎంతో ప్రత్యేకమైందని అంటున్నారు. ఆమె ఈచిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తుండటమే కాదు. ఆమె కెరీర్ మైల్‌స్టోన్ మూవీ 50వ చిత్రంగా అలరించనుంది.. హారర్ కామెడీ జోనర్ చిత్రాల్లో భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నారు.. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్‌లుక్‌కి మంచి స్పందన వచ్చింది.. దీంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈక్రమంలో మేకర్స్ ఈసినిమాకు సంబంధించిన టీజర్‌ను విడుదల చేయటానికి రెడీ అయ్యారు. ఇప్పటి వరకూ ఎవరూ ఊహించని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేయటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఫిబ్రవరి 24న రాత్రి 7 గంటలకు బేగంపేట స్మశానవాటికలో 'గీతాంజలి మళ్లీ వచ్చింది' టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. హారర్ చిత్రం కావటంతో యూనిట్ టీజర్ లాంచ్‌ను ఇలా ప్లాన్ చేసినట్టు తెలిపారు.. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇలాంటి ఈవెంట్ జరగటం ఇదే తొలిసారి.. గీతాంజలి సినిమా ఎక్కడైతే ముగిసిందో, అక్కడే గీతాంజలి మళ్లీ వచ్చింది..సినిమా స్టార్ట్ కానుంది.. ఈచిత్రానిన పాన్ ఇండియా రేంజ్‌లో తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో కీ ఏడాది ప్రథమార్ధంలో విడుదల చేయబోతున్నారు. అంజలి,శ్రీనివాస్‌రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్, సత్య,సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ కీలకపాత్రలో కన్పించనున్నారు. హారర్, కామెడీ జోనర్ చిత్రాల్లో ఈ సీక్వెల్ సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ నమ్మకంతో ఉన్నారు.

# స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు పర్ఫెక్ట్ స్కెచ్....

పుష్ప... ఈసినిమా రెండు భాగాల ప్లాన్ ఒక ఎత్తయితే, సినిమాను పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ చేయటం మరో ఎత్తని చెప్పాలినసందే. ఈ క్రమంలో పుష్ప-1 బాక్సాఫీసును షేక్ చేసిన సంగతి తెలిసిందే.. పుష్పరాజ్ పాత్రకు బాలీవుడ్ ప్రేక్షకులందరూ కనెక్ట్ అయ్యారు. ఇక్కడున్న మాస్ ఆడియెన్స్‌ను మెప్పించారు.. ఇక పుష్ప1 బజ్‌ని కొనసాగించేలా పుష్ప2 రాబోతోంది..



భారీ స్కేల్‌లో వస్తుంది... సినిమా నుంచి ఆ మధ్య వచ్చిన టీజర్ సూపర్ హిట్ అయ్యింది.. ప్రతి అప్‌డేట్‌పై సౌత్ ఆడియెన్స్ మాత్రమే కాదు నార్త్‌వారు కూడ మంచి ఎగ్జయిటెడ్‌గా ఉంటున్నారు. పుష్ప2 ఆశించిన స్థాయిలో ఉంటే మాత్రం నెవర్ బిఫోర్ రికార్డులు సృష్టించటం ఖాయమని అంటున్నారు. సుకుమార్, అల్లు అర్జున్ ఈ కాంబో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేసేందుకు రెడీ అవుతున్నారు. పుష్ప1 మేనియా కొనసాగించేలా పుష్ప2 ని ఆసినిమాను మించి నిలబెట్టాలని యూనిట్ కృషిచేస్తోంది...  ఈ చిం స్టారింగ్ నుంచి  ఎండింగ్ వరకు ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేసే విషయంలో పర్ఫెక్ట్ స్కెచ్ చేశారట..

# తప్పకుండా సూపర్‌హిట్ అవుతుంది

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్‌హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు, యంగ్ హీరో దీపక్ సరోజ్.. ఇపుడు సిద్ధార్థరాయ్ మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.. యశస్వీ ఈచిత్రానికి దర్శకుడు.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహాన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 23న ఈచిత్రం రాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.  యంగ్‌హీరో కిరణ్ అబ్బవరం , బ్లాక్ బస్టర్ దర్శకుడు త్రినాధరావు నక్కి, స్టార్ రైటర్ కోన వెంకట్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, ఈచిత్రం గురించి చాలా మంచి విషయాలు విన్నానని అన్నారు. దర్శకుడు యశస్వీగారు, సినిమా టీం అంతా చాలా కష్టపడి ఈసినిమానుచేశారన్నారు. చాలా ఇంటెన్స్ పాయింట్‌తో  సినిమాను

'సిద్ధార్థ్ రాయ్' ప్రీరిలీజ్ వేడుకలో కిరణ్ అబ్బవరం




తీశారన్నారు. చూసినవారు చాలా అద్భుతంగా ఉందనిచెప్పారు. తప్పకుండా ఈచిత్రం పెద్ద హిట్ అవాలనని కోరుకుంటున్నట్టు తెలిపారు.. దీపక్ చాలా ఇంటెన్స్ ఉన్న రోల్‌ను అద్భుతంగా చేశారనాననరు. కార్యక్రమంలో రచయిత కోన వెంకట్ మాట్లాడుతూ,కంటెంట్‌కు మించిన స్టార్ లేరన్నారు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని తెలిపారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి త్రినాధరావు నక్కిన, హీరో దీపక్ సరోజ్,చిత్ర దర్శకుడు వి.యశస్వీ, హీరోయిన్ తన్వి తదితరులు మాట్లాడారు

# 'ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ పంచుతుంది'

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్‌బజ్ క్రియేట్ చేస్తోంది.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్ అలరించింది.. మార్చి 1న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాతలు స్నేహాల్,, శశిధర్ మీడియాతో మాట్లాడారు. వారి మాటల్లోనే... 2014లో షీష్ మహల్ అనే ఇండిపెండెంట్ సినిమాచేశాం.. 2020లో నీతో అనే సినిమా చేశాం..2022లో భూతద్దంలో భాస్కర్ నారాయణ కథ విన్నాం.. స్క్రిప్టు బాగుంది.. సినిమాను ఎక్కడా రాజీపడుండా మంచి క్వాలిటీతో నిర్మించాం.. అవుట్‌పుట్



బాగా వచ్చింది.. టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి.. ఇది ఒక డిటెక్టివ్ థ్రిల్లర్. దర్శకుడు ఈ కథనుచాలా కొత్తగా తీశారు. డిటెక్టివ్ కథను పురాణాలతో ముడిపెట్టిన విధానం ప్రేక్షకులకు చాలా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ఇందులో ఇన్వెస్టిగేషన్ చాలా ఆసక్తిగా ఉంటుందఇ.. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది.. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది. డిటెక్టివ్ పాత్రలో శివ కందుకూరి అద్భుతంగా నటించారు. ఇందులో ఈ రోల్ రెగ్యులర్‌కు భిన్నంగా ఉంటుంది. ఆయన చాలా సహజంగా ఆపాత్రలో ఒదిగిపోయారు. అలాగే హీరోయిన్ రాశిసింగ్ కూడ చాలా హార్డ్‌వర్క్ చేసింది.. తనకి చాలా మంచి ప్రతిభ ఉంది. మేం అనుకున్నదానికంటే ఎక్కువ బడ్జెట్ అయ్యింది.. సినిమా చాలా గ్రాండ్‌గా వచ్చింది. బిజినెస్ పరంగా హ్యాపీగా ఉన్నాం.  పురుషోత్తం రాజ్ మంచి విజన్‌ఉన్న దర్శకుడు. చాలా మంచి కథతో వచ్చారు.. ఇందులో కథే హీరో.. ఇప్పటిదాకా ఇలాంటి కథను చూసి ఉండరు. ప్రతిఇంటి ముందు దిష్టిబొమ్మ ఉంటుంది. దాని వెనుక ఉన్న కథ ఏంటి? దీనికి ఒక ఫాంటసీ ఎలిమెంట్‌ను జోడించి ఈ కథను చాలా అద్భుతంగా తీశారు. కొత్త ప్రాజెక్టు విషయానికొస్తే కొన్ని ప్రాజెక్టులు చర్చల్లో ఉన్నాయి.. ప్రస్తుతం మా దృష్టిఅంతా ఈసినిమా విడుదలపైనే ఉంది.

# సార్వత్రిక సమరానికి 26 లక్షల సిరా సీసాలు ఆర్డర్

## 60 యేళ్లుగా ఒకే సంస్థకు బాధ్యతలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలో సార్వత్రిక సమరానికి సమయం దగ్గరపడుతోంది. మరో రెండు మూడు వారాల్లో ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు మొదలు పెట్టింది. పోలింగ్ రోజు ఓటర్ల ఎడమచేతి చూపుడు వేలికి పెట్టే సిరా కోసం ఇప్పటికే ఆర్డర్ ఇచ్చింది. ఈ సిరాను కర్ణాటక ప్రభుత్వం రంగ సంస్థ మైసూరు పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ తయారుచేస్తోంది. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం మొత్తం 26 లక్షలకుపైగా ఇంకు సీసాలను తయారు చేసే బాధ్యత మైసూరు పెయింట్స్ తీసుకుంది. దేశంలో 1962 నుంచి ఎన్నికల కమిషన్ కోసం సిరాను ఇదే సరఫరా చేయడం విశేషం. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నాడనటానికి రుజువుగా ఎడమచేతి చూపుడు వేలుపై సిరా వేస్తారు. ఇసి ఆర్డర్ గురించి మైసూరు పెయింట్స్ ఎండి మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ మొత్తం 26.5 లక్షల సిరా సీసాలు ఇసి ఆర్డర్ చేసిందని, ఇప్పటివరకు వాటిలో 60 శాతం రాష్ట్రాలకు పంపామని తెలిపారు. దాదాపు 24 రాష్ట్రాలకు వీటిని అందచేశామని, మిగతా ఆర్డర్ ప్రక్రియ మార్చి 20 నాటికి పూర్తవుతుందని వివరించారు. ఏప్రిల్, మే నెలలో జరగనున్న సాధారణ ఎన్నికల కోసం 12 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సిరాను ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్‌కు చెందిన నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ అభివృద్ధి చేసింది. సాధారణంగా చర్మంపై సిరాను పూసినప్పుడు మూడు రోజులు వరకు చెరిగిపోదు, కానీ వేలిగోరుపై కొన్నివారాల పాటు ఉంటుంది. కరోనా సమయంలో ఎన్నికలేతర ప్రయోజనా కోసం ఉపయోగానికి ఇసి అనుమతించింది. కొవిడ్ మహమ్మారిని నియంత్రణ చర్యల్లో భాగంగా క్వారంటైన్‌లో ఉన్న వారిని గుర్తించడానికి కొన్ని రాష్ట్రాలు ఈ సిరాను వినియోగించాయి.

10 ఎంఎల్ వయల్ దాదాపు 700 మందికి ఉపయోగించవచ్చు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సుమారు 1,200 మంది వరకూ ఉంటారు. గతంలో సిరాను గాజు సీసాల్లో సరఫరా చేసేవారు, ప్రస్తుతం ప్లాస్టిక్ బాటిళ్లు వాడుతున్నారు. లక్షద్వీప్‌లో కనిష్టంగా 57,500 మంది ఉన్నారు. దీంతో అత్యధిక ఆర్డర్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వగా అత్యల్పంగా లక్షద్వీప్ నుంచి వచ్చినట్లు ఇర్ఫాన్ తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఓటరు ఎడమచూపుడు వేలు లేనటయితే ఎడమ చేతిపై ఉన్న ఇతర వేలిపై సిరా వేయాలి. వేళ్లు లేనప్పుడు కుడిచేయి అంత్యభాగాలపై వేయాలి.


ఎన్నికల్లో దొంగ ఓట్లు నిలువరించడానికి సిఎస్ఐఆర్ సాధించిన తొలి విజయాలలో ఇది ఒకటి. చెరిగిపోని సిరాను రూపొందిచడంపై 1950లలో రసాయన శాస్త్రవేత్తలు పరిశోధనలు ప్రారంభించారు. తర్వాత నేషనల్ రిసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పేటెంట్ పొందారు. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేషియా, నేపాల్, దక్షిణాఫ్రికా, మాల్దీవులతో సహా 25 కంటే ఎక్కువ దేశాలకు ఈ సిరా ఎగుమతి అవుతోంది. అయినప్పటికీ వివిధదేశాలు సిరావాడకంలో వేర్వేరు మోడల్స్‌ను అనుసరిస్తాయి. కస్టమర్ స్పెసిఫికేషన్‌ల ప్రకారం కంపెనీ సిరాను సరఫరా చేస్తుంది.



# యువరైతు మృతిపై హత్యకేసు నమోదుచేయాలి

## పాటియాలాలో రైతు సంఘాల నేతల డిమాండ్

**పాటియాలా, ఫిబ్రవరి 22:** రైతు ఆందోళనల్లో చనిపోయిన రైతు సుభకరణ్‌సింగ్ మృతికి ప్రభుత్వమే బాధ్యతవహించాలని, వెంటనే భటిండా రైతు మృతికి కారకులైనవారిని అరెస్టుచేయాలని, హత్యకేసును నమోదుచేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. హర్యానా పోలీసులు సింగ్రూర్‌జింద్ సరిహద్దులో చేసిన అతిచేష్టల్లో యువరైతు చనిపోయాడని వారుఆరోపించారు. రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్, సర్వన్‌సింగ్ పాంధేర్‌లు అదనపు డిజి, ఇతర పోలీస్ అధికారులను కలిసి హత్యకేసు నమోదుచేయడంతో పాటు కారకులైనవారిని వెంటనే అరెస్టులు చేయాలని డిమాండ్‌చేసారు. పంజాబ్‌ప్రభుత్వం వెంటనే హర్యాని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, 25నుంచి 30కిపైగా ట్రాక్టర్ ట్రాలీలను ధ్వంసంచేసారని వారు ఆరోపించారు. హర్యానా సరిహద్దుల్లోకి వచ్చినవెంటనే వీటిని కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వ ఉత్తర్వులతో ధ్వంసంచేసారని అన్నారు. ఒక రైతు చనిపోగా 12 మంది హర్యానా పోలీసులు కూడా తీవ్ర గాయాలపాలయ్యారు. ఖానౌరి సరిహద్దు ప్రాతంలో ఈసంఘటన చోటుచేసుకుంది. పాటియాలాలో పాంధేర్ మాట్లాడుతూ హర్యానా సెక్యూరిటీ సిబ్బంది పంజాబ్ సరిహద్దుల్లోపికి ప్రవేశించి మరీ రైతులపై విరుచుకుపడ్డారని, అందువల్లనే మా యువరైతు చనిపోయారన్నారు. ఐపిసి 302 కింద హత్యకేసు నమోదుచేయాలని రైతునేతలు డిమాండ్‌చేసారు. పోలీసు దాష్టీకానికి బలయిపోయిన యువరైతు సుభకరణ్‌సింగ్‌కు అమరవీరుని హోదా ఇవ్వాలని వారుపంజాబ్‌ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు. రైతు కుటుంబాలన్నీకూడా తమ ఇళ్లపై నల్లజెండాలు ఎగురవేయాలని, రైతు మృతికి సంతాపం తెలుపుతూ హర్యానా వైఖరికి నిరసన తెలపాలని వారు కోరారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మాట్లాడుతూ రైతు మరణానికి కారకులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేసారు. పోస్టుమార్టం నివేదిక తర్వాతకేసునమోదుచేస్తారని రైతునేతలకు హామీ ఇచ్చారు. ఎడిజిపి ఇంటెలిజెన్స్ జస్కరన్‌సింగ్, భటిండా జిల్లా పోలీస్ చీఫ్ హర్మాన్‌బీర్‌సింగ్ గిల్‌లు రైతు నేత దల్లేవాల్‌ను పాటియాలలో కలిసి చర్చలుజరిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుచేయాలని, రైతులకు పింఛన్లు, రైతు కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు పెంచవద్దని, 2021 లఖింపూర్‌ఖేరి హింసాకాండలో బాధితులకు న్యాయంచేయాలని, అన్ని పోలీస్ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్‌చేసారు. గత ఆందోళనల్లో మృతిచెందిన రైతు కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలనివారు డిమాండ్ చేసారు.



## నౌక ఢీకొని భారీ వంతెన రెండు ముక్కలు

**చైనా, ఫిబ్రవరి 22:** చైనాలో వంతెనను భారీ రవాణా నౌక ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురు గల్లంతయ్యారు. గ్వాంగ్జూ నగరంలోని పెరల్ నదిపై ఈ ప్రమాదం చోటు చేసుకొంది. గురువారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఈ నౌక ఫోష్‌మన్ నుంచి గ్వాంగ్జూ వైపు ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో మార్గమధ్యలో ఉన్న లిజింగ్షా వంతెనను బలంగా ఢీకొంది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ నౌకలో ఎటువంటి లోడు లేదని వెల్లడయింది. ఆ సమయంలో వంతెనపై ట్రాఫిక్ తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. ఈ ఘటనలో ఒక బస్సుతో సహా ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి. ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురి ఆచూకీ గల్లంతైంది. ప్రమాదం అనంతరం ఈ నౌక వంతెన మధ్యే చిక్కుకుపోయింది. నదిలో పడిపోయిన బస్సులో కేవలం డ్రైవర్ మాత్రమే ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. దీనికి కారణమైన నౌక కెప్టెన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్వాంగ్జూ నగరం నుంచి ఆరుగురు డ్రైవర్లతో కూడిన అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకొన్నాయి. గాలింపు పూర్తయ్యాకే బాధితుల సంఖ్య తేలనుందని అధికారులు చెబుతున్నారు. పెరల్ నది పరీవాహక ప్రాంతం చైనాలోని రద్దీగా ఉండే జలమార్గాల్లో ఒకటి. ఈ ఘటన జరిగిన నౌకాశ్రయం దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రదేశం. వాస్తవానికి ఈ వంతెనను నౌకలు ఢీకొనే ముప్పు ఉండడంతో నిర్మాణంలో మార్పులు చేయాలని గతంలోనే నిర్ణయించారు. కానీ ఆ ప్రతిపాదన ముందుకు జరగలేదు.

# కాంగ్రెస్ ఆప్‌లమధ్య కొలిక్కివచ్చిన సీట్ల సర్దుబాటు

## గోవా, గుజరాత్, హర్యానా, పంజాబ్‌లపైనా కసరత్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకుగాను ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్ పార్టీలమధ్య సీట్ల ఒప్పందం కుదిరింది. ఢిల్లీ, గుజరాత్, గోవా, ఛండీఘర్‌ప్రాంతాలతోపాటు హర్యానాలో కూడా లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటును ఖరారుచేసుకుంటున్నది. గత ఏడాది ఆవిర్భవించిన ఇండియా కూటమితో చివరకు ఆప్ సర్దుబాట్లకు దిగింది. అయితే మరికొన్ని వివరాలు అందాల్సి ఉందని, బిజెపి మూడోసారి అధికారంలోకి రాకుండా ఉండాలంటే మరిన్ని పొత్తులు అవసరమని కూడా ఈరెండుపార్టీలు భావిస్తు న్నాయి. అంతకుముందు ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్ పార్టీల సర్దుబాట్లు పూర్తి అయ్యాయి. అరవింద్ కేజ్రీవాల్ పార్టీ నాలుగుస్థానాల్లోను కాంగ్రెస్ మూడు స్థానాల్లోను పోటీచేసేందుకు నిర్ణయించాయి. ఇక ఛండీఘర్, మరో మూడు రాష్ట్రాలకు సంబంధించి ఒప్పందాలు జరగాల్సి ఉంది. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఆప్ రెండుస్థానాల్లో పోటీచేస్తుంది. భారుచ్, భావ్‌నగర్ స్థానాలను కోరుతోంది. బిజెపిలోని మన్సుక్‌భాయ్ వాసావా, భారతి సియాల్‌లు ఇక్కడ ఉన్నారు. పార్టీ ఇప్పటికే ఈ రెండుస్థానాలకు ఛైతర్ వైసావా, ఉమేష్‌భాయ్ మక్వానాలను ప్రకటించింది. అయితే గత లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ ఇక్కడినుంచి అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదు. అయితే ఇపుడు పరిస్థితి మరికొంత మెరుగుపడింది. 2022లో సూరత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిపోటీ ఇవ్వడంతోపాటు ఐదు సీట్లలో అసెంబ్లీ ఎన్నికల్లోకూడా తనప్రతాపం చూపించింది. కాంగ్రెస్ పార్టీ పరంగాచూస్తే 2017, 2022 స్థానాల్లో 60 అసెంబ్లీస్థానాలు నష్టపోగా 2009 నుంచి ఇప్పటివరకూ కనీసం ఒక్క లోక్‌సభస్థానం కూడా గెలవలేకపోయింది. ఒకప్పుడు 26 స్థానాల్లో 11 సీట్లను గెలిచిన పార్టీ ఇపుడు సత్తాలేకుండా పోయింది. 2014, 2019 రెండు పర్యాయాలు కూడా బిజెపి క్లీన్‌స్వీప్ చేసింది. ఇక ఛండీఘర్ పరంగాచూస్తే కాంగ్రెస్ పార్టీ ఛండీఘర్ ఒక్కస్థానం లోనే పోటీచేస్తుంది. ఇపుడు ఈస్థానం బిజెపిచేతిలో ఉంది. 2014నుంచి ఈ స్థానంలో కిరణ్‌ఖేర్ కొనసాగుతున్నారు. కాంగ్రెస్ నుంచి పోటీచేసిన పవన్‌కుమార్ బన్సాల్ గెలవలేకపోయారు.

హర్యానాలో కూడా ఆప్ ఒకస్థానంలో పోటీచేయాలని నిర్ణయించింది. గుజరాత్ తరహాలోనే బిజెపి హర్యానాలోకూడా గట్టి పట్టుతో ఉంది. మొత్తం 10స్థానాలను గెలుచుకుంది. 60శాతం ఓట్లు కూడాసాధించింది. కాంగ్రెస్ పార్టీ 29శాతం కంటే తక్కువ ఓట్లనే రాబట్టుకోగలిగింది. గత ఎన్నికల్లో ఆప్ పోటీచేయలేదు. రాష్ట్ర అసెంబ్లీకి కూడా గతంలో పోటీచేయలేదు. దీనివల్లనే బిజెపి 90స్థానాల్లో 40వరకూ గెలుచుకుంటే కాంగ్రెస్ 31 స్థానాల్లో గెలిచింది. ఇక గోవా పరంగాచూస్తే ఆప్ అంతకుముందే వెంజీ విగాస్ దక్షిణగోవానుంచి పోటీచేస్తారని ప్రకటించింది. ఇపుడు బెనౌలిమ్ ఎమ్మెల్యేను ఉపసంహరించి కాంగ్రెస్ పార్టీకి కేటాయిస్తోంది. 2019లో ఈస్థానంనుంచి ఫ్రాన్సిస్కో సర్దిన్హా గెలిచారు. ఉత్తరగోవా స్థానంలో ఎవరు పోటీచేస్తారన్నది తేలాల్సి ఉంది. పంజాబ్‌లో మాత్రం మొత్తం 13స్థానాల్లో పోటీచేస్తామని ప్రకటించింది.

# మాల్దీవుల్లోకి చైనా పరిశోధక నౌక!



**మాలె, ఫిబ్రవరి 22:** భారత్‌తో దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ, చైనా పరిశోధక నౌక షియాంగ్ యాంగ్ హాంగ్-03 మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించింది. రాజధాని మాలె తీరంలో ఇది లంగరు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 4,300 టన్నుల బరువున్న ఈ నౌక హిందూ మహాసముద్రం అడుగు భాగంలోని ఉపరితలంపై పరిశోధన చేయనున్నట్లు తెలిసింది. ఫలితంగా ఇక్కడిసముద్ర జలాల్లో జలాంతర్గాముల సంచారానికి అవసరమైన మార్గాలను గుర్తించే అవకాశం బీజింగ్‌కు లభిస్తుందని నావికాదళ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఈ నౌక చైనాలోని థర్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి చెందింది. సముద్రగర్భంలోని పరిస్థితులు, ఖనిజాన్వేషణ, ఇతర అంశాలపై పరిశోధనలు జరపడమే దీని ముఖ్య ఉద్దేశం. జనవరిలో చైనాలోని సన్యా నుంచి బయలుదేరిన ఈ పరిశోధక నౌక త్వరలో మాలె తీరంలో నిలిచి ఉండనుంది. ఇది మరికొన్ని రోజుల్లో తమ జలాల్లోకి ప్రవేశించనుందని, అయితే ఇది ఎలాంటి పరిశోధనలు నిర్వహించదని మాల్దీవులు గత నెల ప్రకటించింది. అయినప్పటికీ, ఇప్పటికే శ్రీలంక వెళ్లిన తరహా నౌకలు వారి కార్యకలాపాలను జలాల వరకే పరిమితం చేయకుండా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. అవి మాల్దీవులు, శ్రీలకం మధ్యనున్న జలాల్లో జిగ్‌జాగ్ పద్ధతిలో కదలడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. మాల్దీవులతో దౌత్య ఉద్రిక్తతలవేళ, హిందూ మహాసముద్రంలో చైనా ప్రభావం విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ పరిశోధక నౌక కదలికల్ని భారత్ నిశితంగా గమనిస్తోంది. దళాలను ఉపసంహరించుకోనుంది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు వైద్య విద్యార్థులు మృతి

**చెన్నై, ఫిబ్రవరి 22:** తమిళనాడులో గురువారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరువణ్ణామలై సమీపంలో ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వైద్య విద్యార్థులు తిరువణ్ణామలై నుంచి తిండివనానికి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వస్తోన్న కారు, చిన్న కంగేయనూరు వద్ద అనూహ్యంగా ముందున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. అనంతరం కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వైద్య విద్యార్థులను విల్లుపురం జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. వీరు తిండివనం మెడికల్ కాలేజీలో మెడిసిన్ చేస్తున్నట్లు ధ్రువీకరించారు.

స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన బాధితులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే ప్రయత్నాం చేశారు. అయితే అప్పటికే వారంతా చనిపోయారు. నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకని పోస్టుమార్టం నిమిత్తం తిరువణ్ణామలై ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదం ఎలా జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. తెల్లవారుజామున 3 గంటలకు జరిగిన ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో తీవ్ర అలజడి రేగింది. ప్రమాదంగురించి విద్యార్థుల కుటుంబాలకు పోలీసులు సమాచారం అందించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# 'లఖ్‌పతి దీదీలు' దేశంలోనే అగ్రగామిగా ఎపి

## తర్వాతి స్థానాల్లో బీహార్, పశ్చిమబెంగాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** గ్రామీణ ప్రాంత మహిళల స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం లఖ్‌పతి దీదీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. గ్రామాల్లోని డ్వాక్రా మహిళలకు ఏడాదికి కనీసం లక్షరూపాయల స్థిరమైన ఆదాయాన్ని కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం దేశంలో లఖ్‌పతి దీదీలు సంఖ్య కోటి దాటింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వద్ద అందుబాటులో ఉన్న డేటా ప్రకారం 13.65 లక్షల మంది మహిళలతో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. తర్వాతి స్థానాల్లో బీహార్, పశ్చిమబెంగాల్ ఉన్నాయి. ఈ జాబితాలో అట్టడుగున లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు 242, గోవా 206 మంది ఉన్నారు. గతేడాది ప్రధాని మోడీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో గ్రామాల్లో 2 కోట్ల మంది మహిళలను లఖపతి దీదీలు చేయాలన్నదే తన కల అని ప్రకటించారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రభుత్వం లక్ష్యాన్ని 3 కోట్లకు పెంచారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద అమలు చేస్తున్న పథకం లక్ష్యాన్ని మూడేళ్లలో చేరుకోవాలని నిర్దేశించారు. గ్రామీణ మహిళలకు శిక్షణ, ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్సింగ్, బ్యాంక్, క్రెడిట్ లింకేజీలతో సహాయం చేస్తుంది. తద్వారా వారు వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో సంవత్సరానికి రూ.1లక్ష స్థిరమైన వార్షిక ఆదాయాన్ని పొందుతారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ 10 కోట్లకు పైగా కుటుంబాలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి మహిళల సారథ్యంలోని అభివృద్ధి అనే ప్రభుత్వం దార్శనికతను నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డేటా ప్రకారం అతిపెద్ద రాష్ట్రమైన యుపిలో 6.68 లక్షలు, గుజరాత్‌లో 4.94 లక్షలు, తమిళనాడు 2.64 లక్షలు, కేరళలో 2.31 లక్షలు ఉండటం గమనార్హం. ఎపి, బీహార్, బెంగాల్ తర్వాత మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నిలిచాయి. రాజస్థాన్ 2.02 లక్షలు మంది లఖ్‌పతి దీదీలు ఉన్నారు. ఆసక్తికరంగా లడఖ్ వంటి చిన్న కేంద్రపాలిత ప్రాంతంలో 51,723 లక్షపతి దీదీలు ఉండగా, జమ్మూ కశ్మీర్‌లో 29,070 మంది మహిళలు ఉండటం గమనార్హం. ఈశాన్యప్రాంతంలో అసోం 4.65 లక్షల మంది మహిళలతో ముందంజలో ఉండగా మేఘాలయ, మిజోరం, మణిపూర్, నాగాలాండ్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. గత 10 సంవత్సరాలుగా స్వయం సహాయక సంఘాల నిరర్థక ఆస్తులు గణనీయంగా క్షీణించడానికి హ్యాండ్ హోల్డింగ్ చర్యలు కారణమని కేంద్రం పేర్కొంది. కిందిస్థాయి నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులతో అనుసంధానంలో బిజినెస్ కరస్పాండెంట్ సఖిస్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. వీరు ప్రస్తుతం డ్వాక్రా మహిళలకు బ్యాంకింగ్ లావాదేవీల్లో సహాయం చేస్తున్నారు.

# వెనిజులాలో బంగారం గని కూలి 23మంది మృతి

**కారాకాస్,ఫిబ్రవరి 22:** సెంట్రల్ వెనిజులాలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న ఓపెన్ పిట్ బంగారు గని అకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 23 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అంగొస్తురా మునిసి పాలిటీలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లాలోకా అనే ప్రాంతంలోని గనిలో గోడ కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లా లోకా అనే ప్రాంతానికి గనిలో గోడకూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు 23 మంది మృతదేహాలను వెలికి తీశామని, మరో 11 మంది గాయపడినట్లు తెలిసిందని బొలివర్ రాష్ట్ర గవర్నర్ ఎంజెల్ మార్కానో అక్కడి మీడియాకు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై వెనిజులా ప్రెసిడెంట్ నికోలస్ మదురో స్పందించారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలాల కింద ఉన్నవారని గుర్తించి, రక్షించాలన్నారు. సివిల్ డిఫెన్స్ బృందాలను ఇప్పటికే పంపామని తెలిపారు. బొలివర్ గవర్నర్ ఎంజెల్ మార్కోనోతో మాట్లాడి, సహాయక చర్యలపై ఆరా తీసినట్లు ప్రెసిడెంట్ పేర్కొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.18.00 లక్షల విలువ గల 1 పనికి షార్ట్ నోట్ నెం. EE/R&B/GNT/112/2023-24, తేది: 20.02.2024 ద్వారా కోరబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 28.02.2024, మ.3.30గం. వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, గుంటూరు.
DIPR.No. 13156/CL/Advt/1/1/2022-23 తేది: 22.02.2024



pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A ఇ-వేలం- స్థిరాస్తి/ల యొక్కబహిరంగ అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువదగు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్స్ : 011-23357171, 23357172, 23705414, వెబ్ : www.pnbhousing.com.
విజయవాడ బ్రాంచ్ : PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ #39-3-1, 2వ అంతస్తు, అంజనేయులు జ్యూయలర్స్ పైన, ఎమ్.జి.రోడ్, విజయవాడ-520010

| రుణం నెం./రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత /హామీదారు(లు) /చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయ బడుచున్న మొత్తం & తేది (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన అప్పులు ఏవైనా (K) |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| HOU/VJWD/0321/876648 B.O.విజయవాడ [illegible] | 14970650.74 17.01.2023 నాటికి | భౌతిక స్వాధీనం | గుంటూరు జిల్లా ... SRO ... గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ... 2-12-39 ... వార్డ్ నం-18, ... NO.1091/2018/TS.II. తేది: 20.12.2018 ప్రకారం PROCS ... RS.NO.68/A4 ... 500 ... 418.06 ... [illegible] | రూ. 16575000 | రూ. 16,57,500 | 26.03.2024 ఉ.10.00గం. నుండి సా.5.00గం.ల | రూ. 1 లక్ష | 14-03-2024 ఉ.10.00గం. నుండి సా.5.00గం.ల | 27/03/2024 మ.01.00గం. నుండి మ. 2.00 గం.ల మధ్య | తెలియదు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు ... PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ...

ప్రదేశం: విజయవాడ, తేది: 23.02.2024 సం/- అధీకృత అధికారి, M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.



విద్యార్థులకు గ్రాడ్యుయేట్‌లను అందిస్తున్న దృశ్యం

## దేశాన్ని శాసించేది ఒక్క సాంకేతిక పరిజ్ఞానమే

### -కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం తిరుపతి కేంద్రంగా మంజూరు చేసిన ఐఐటిని మరో పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి సమీపంలో ఏర్పాటు చేసి విద్యారంగంతోపాటు ఆధ్యాత్మిక రంగంలో కూడా రాణించేటట్లుచేయడం ముదావహమని కేంద్ర విద్యాశాఖ మంత్రి, స్కిల్ డెవలప్‌మెంట్‌శాఖధర్మేంద్రప్రదాన్ అన్నారు. తిరుపతి ఐఐటి 4,5వ ఉమ్మడి స్నాతకోత్సవ వేడుకలను గురువారం ఏర్పేడులోని ఐఐటి క్యాంపస్‌లో నిర్వహించారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ చేతులమీదుగా హాజరైన సభకు జెఎస్‌డబ్ల్యు గ్రూప్ చైర్మన్ సంస్థకు చెందిన సజ్జన్ జిందాల్ అధ్యక్షత వహించగా డైరెక్టర్ సత్య నారాయణ స్వాగతం పలికారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 2015లో పునాదిరాయి వేసుకున్న ఐఐటి శాశ్వతక్యాంపస్ నిర్మాణం పూర్తి చేసేందుకు చేసిన కృషిని వివరించారు. శాశ్వత క్యాంపస్‌లో ఏడాదిగా భారతదేశంలోనే నంబర్ 1 గా రాణించుటకు అధ్యాపకులు నిర్వహిస్తున్న అకడమిక్ కార్య కలాపాలను, పరిశోధనలను సభకు వివరించారు. భారతదేశంలోని పేరెన్నికగన్న ఐఐటిల సరసన చేరుటకు కృషి చేస్తున్నామని సభకు వివరించారు. సదుపాయాలు, సంప్ర దాయాలు బాగు.. బాగు.. జె ఎస్ డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్, విద్యా సంస్థల గవర్నర్ల బోర్డు ఛైర్‌పర్సన్ సజ్జన్ జిందాల్ మాట్లాడుతూ తిరుపతి ఐఐటిని తీర్చిదిద్దడంలో కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చొరవ అనిర్వచనీయం అన్నారు. ఈసంస్థ అభివృద్ధికి కేంద్రప్రభుత్వం రూ.830కోట్లు మంజూరు చేయడం మౌళిక సదుపాయాలకు రూ.230కోట్లు విడుదల చేయడం గమనిస్తే ఈకేంద్ర విద్యాసంస్థను అభివృద్ధి చేయుటకు చూపుతున్న శ్రద్ధ ఎంతచెప్పినా తక్కువే అన్నారు. అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, సాంప్రదాయక వృత్తి మార్గాలకు అతీతంగా అన్వేషించడం ఉత్పత్తి ,ఆరోగ్య సంరక్షణ వ్యవసాయం, ఇంధనం వంటి విభిన్న రంగాల్లో సాంకేతిక పురోగతి జాతికి మేలుచేయడం కోసం ఉపయోగించడం అభినందనీయం అన్నారు. ఇది విశేషమైన విజయం అన్నారు. సాధనకు విద్యార్థులు అధ్యాపకులు సిబ్బందిని ప్రశ సించారు. ఇక్కడ ఉత్తీర్ణులైన విద్యార్థులు గొప్ప పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని దేశాని సేవచేయాలని ఆకాంక్షించారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ మాట్లాడుతూ 355మంది విద్యార్థులకు బిటెక్ డిగ్రీలు, 106మందికి ఎం.టెక్ డిగ్రీలు, ఇద్దరికి డ్యూయల్ డిగ్రీలు, 74 ఎంఎస్సీ, 17 ఎంఎస్(పరిశోధన) డిగ్రీలు 21 పిహెచ్‌డిలు తన చేతులమీదుగా ఇవ్వడం గర్వకారణం అన్నారు. 2022లో అత్యుత్తమ అకడమిక్ పనితీరు కోసం బి.టెక్ ప్రోగ్రాంలో సౌమిత్రో వ్యాపారి రాష్ట్రపతిచే బంగారు పతకాన్ని అందుకోవడం మరియు కరిక్యులర్ మరియు ఎక్స్‌ట్రా కరిక్యులర్ పనితీరును ప్రదర్శించి ప్రభాత్‌రెడ్డి లంకిరెడ్డి గవర్నర్‌చే అవార్డు అందుకోవడం 22023లో అత్యుత్తమ విద్యాపనితీరుకోసం పనితీరు ప్రదర్శించి రాష్ట్రపతిచే బంగారు పతకం అందు కున్నారు. దేబీషీదాస్, మిస్టర్ నోబుల్‌సాజిలుకు రాష్ట్రపతి చేతులుగా బంగారు పతకాలు అందుకోవడం సంతోషమన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేట్‌లను అందించి ప్రశంసించారు. తప ప్రసంగంలో కాన్వొకేషన్‌ను మూసివేస్తున్నట్లు ఛైర్మన్, బిఓజి ప్రకటించారు.



## అంత రిక్షంలో ఇన్‌శాట్ 3డిఎస్ పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఈ నెల 17న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి చేరిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు సక్రమంగా ఉన్నట్లు ఇస్రో గురువారం ప్రకటించింది. భూకేంద్రాల నుంచి ఈ ఉపగ్రహంలోని ద్రవ ఇంజన్లను ఇప్పటికి నాలుగుసార్లు మండించినట్లు ఉపగ్రహం దిశ అనుకున్న స్థాయిలో జరుగుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇప్పటికి నాలుగు సార్లు ల్యామ్ (ద్రవ ఇంజన్ అపోజి మోటార్)ను మండించినట్లు చెప్పారు. నిర్దేశించిన అపోజి కక్ష్యకు చేరుతుందని పేర్కొన్నారు. నిర్దేశిత జియో సింక్రనస్ కక్ష్యలో ఇన్‌శాట్ 3డిఎస్ ప్రవేశించిన కారణంగా ఈ నెల 28న మరో కీలక పరిశోధన జరుగుతుందని, అప్పటి నుంచి ఈ ఉపగ్రహం సేవలు భూకేంద్రాలకు అందు తాయని పేర్కొన్నారు. శ్రీహరికోటలో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రాకెట్లను నిర్మించడానికి రూపొందించిన అనుసంధాన భవనం 27న జాతికి అంకితం చేయనున్నారు. పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటి (పిఫ్)ను షార్ అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మించారు. పిఎస్ఎల్‌వి తరహా రాకెట్ల నిర్మాణం మరింత వేగంగా జరిగేందుకు ఇది ఉపయోగపడుతుంది.

# తిరుమల సమాచారం

## ప్రజలకు శుభాలుకలగాలి:కేంద్రమంత్రి భగవత్‌కరద్



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు కేంద్రమంత్రి భగవత్‌కరద్ తెలిపారు. స్వామివారి దయతో అంతామంచిజరుగుతుందని ఆకాంక్షించారు. గురువారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు. కేంద్రమంత్రి వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఉన్నారు.

## ఎంపి ఎన్నికల్లోనూ తెలంగాణాలో కాంగ్రెస్ సత్తాచాటుతాం

### - ఎంపి అనిల్‌కుమార్ యాదవ్



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా ప్రజల ఆకాంక్షమేరకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటై, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మళ్ళీ జరగ నున్న ఎంపి ఎన్నికల్లో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటుతామని ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ తెలి పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణాను ఇచ్చిందని, తెలంగాణా ప్రజల మనోభావాలను తెలుసుకునిపరిపాలన చేసేలా అన్ని విధాలా సహాయసహకారాలందిస్తుందని అన్నారు. గతంకంటే భిన్నంగా తెలంగాణాలో పాలన చేసి ప్రజల సంతోషాన్ని చూరగొంటుందన్నారు. కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేలా ఏఐసిసి అధిష్టానంలోని సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి, మల్లిఖార్జున ఖర్గేకు తగిన శక్తిని ప్రసాదించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రమణదీక్షితులుపై టిటిడి చర్యలు తీసుకోవాలి

### ఆగమశాస్త్రబద్ధంగానే ఆలయంలో నిత్య పూజాకైంకర్యాలు

### ఆయన ప్రధాన అర్చకుడి హయాంలోనే ఆలయంలో మరమ్మతులు

### - తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆగమ శాస్త్ర బద్ధంగానే స్వామివారికి నిత్యం పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్నామని శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణు గోపాలదీక్షితులు, కృష్ణ శేషాచల దీక్షితులు తెలిపారు. మాజీ ఆలయ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు ఉద్దేశపూర్వ కంగానే టిటిడిపై ఆరోపణలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రమణ దీక్షితులును నాలుగు సంవత్సరాల క్రింద టే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల ఆలయంలో గౌరవ ప్రధాన అర్చ కులుగా నియమించినా విధులకు హాజరు కావడం లేదని అన్నారు. ఆయన కుటుంబంలో ఎవ్వరూ కూడా విధులకు హాజరుకావడం లేదని ,జీతాలు మాత్రం తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో ఆలయ ప్రధాన అర్చకులుగా వ్యవహరించిన రమణదీక్షితులు హయాంలోనే ఆలయంలో మరమ్మతులు జరిగాయని వీరివురూ తెలిపారు. రెండురోజుల క్రిందట సోషల్‌మీడియాలో రమణదీక్షితులు పేరున తిరుమల ఆలయంలో కైంకర్యాలు ఆగమబద్ధంగా జరగడం లేదని, టిటిడి అధికారులు తీరుపై విమర్శలు గుప్పించారు. అంతేగాక వెంకన్న సేవలు, కైంకర్యాలు పర్యవేక్షించే పెద్దజీయర్,చిన్నజీయర్ స్వాములు పై కూడా ఆరోపణలు చేశారు. ఈ ఉదంతంపై గురువారం ఉదయం తిరుమలలోని అర్చకనిలయంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఇద్దరైన వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్న రమణదీక్షితులు ఆరోపణలపై స్పందించారు. స్వామివారి ఆలయంలో ఆగమ శాస్త్ర ప్రకారమే పూజా కైంకర్యాలు నిర్వ హిస్తు న్నామన్నారు. అయితే ఆయన ఉద్దేశపూర్వకం గానే ఆరోపణలు చేస్తుండటం విచారకర మన్నారు. ఆలయంలోని రంగ నాయకుల మండపంలో కూడా ఆయన హయాంలోనే మరమ్మతులు చేశారన్నారు. ఆలయంలో తవ్వకాలు అంటూ తరచూ ఆయన చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదన్నారు. టీచొక్కా, లుంగీ ధరిస్తే క్రిస్టియన్‌గా పేర్కొంటున్న ఆయన. టిటిడిపై ఆరోపణలు చేసే సమ యంలో ధరించిఉన్న దుస్తులు కూడా అవేనన్నారు. మాజీ ప్రధాన అర్చకులుగా బాధ్యత విస్మరించి చేస్తున్న ఆరోపణలపై టిటిడి ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతోనే తరచూ అవాస్తవ ఆరోపణలు చేస్తూ, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. టిటిడి అధికారులు రమణదీక్షితులుపై చర్యలు తీసుకుని భక్తుల మనోభావాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి రమణ దీక్షితులు ఎక్స్ వేదికగా టిటిడిపై వ్యాఖ్యలు తన గొంతుకాదని, అనవసరంగా తనను అప్రతిష్టపాలు చేయడానికి ఎవరో పనిగట్టుకుని చేస్తున్న ఆరోపణలని ఖండించారు.

## పల్స్‌పోలియో విజయవంతం చేసేందుకు సన్నద్ధం కండి

### : వైద్యఆరోగ్యశాఖ ప్రధానకార్యదర్శి యంటి.కృష్ణబాబు

**రాష్ట్రవ్యాప్తంగా 53,35,519మందికి పోలియోచుక్కలు**

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** నేషనల్ ఇమ్యూనైజేషన్ డే అయిన మార్చి 3వతేదీ దేశవ్యాప్తంగా నిర్వహించే పల్స్ పోలియోను మన రాష్ట్రంలో విజయవంతం చేసేందుకు ఆరోగ్య శాఖాధికారులు సన్నద్ధం కావాలని వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి యం.టి.కృష్ణబాబు అది కారులను ఆదేశించారు. మార్చి 3వతేదీన రాష్ట్ర వ్యాప్తంగా 5సంవత్సరాలలోపు వయసు గల 53,35,519మంది చిన్నారులకు పోలియో నివారణా చుక్కల మందు వేసేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు అమరావతిలోని రాష్ట్రసచివాలయంల 5వబ్లాక్ సమావేశ మందిరంలో పల్స్ పోలియో-2024పై రాష్ట్రటాస్క్‌ఫోర్స్ సమావేశం కృష్ణబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాల క్రితమే మన దేశం పోలియో రహిత దేశంగా మారినప్పటికీ పొరుగుదేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్నాయన్నారు. మన దేశంలోని చిన్నారులు పోలియో బారిన పడకుండా నివారణగా పల్స్ పోలియో నిర్వహిస్తున్నట్లు వివరించారు. పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. పల్స్ పోలియో పై అవగాహన కల్పిం చేందుకు పెద్దఎత్తున ప్రచారం చేయాలని ఇందుకోసం బ్యానర్‌లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్చి 3న పోలియో నివారణా చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు మార్చి 4వతేదీ ఇంటింటికీ వెళ్ళి పోలియో చుక్కలు వేయాలని కృష్ణబాబు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె.నివాస్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ అనిల్‌కుమార్, చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావు, పిఓ డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు : కలెక్టర్ ఢిల్లీరావు



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ డిల్లీరావు తదితరులు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న పదవతరగతి, ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షలకు జిల్లాలో పకడ్బందిగా ఏర్పాట్లు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్రవిద్యాశాఖామంత్రి బోత్స సత్యన్నారాయణ, పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్, కమీషనర్ సురేష్‌కుమార్ ఇంటర్మీడియట్ విద్య కమీషనర్ సౌరబ్‌గౌర్ తదితరులతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు పాఠశాల విద్య, ఇంటర్ మీడియట్ అధికారులతో గురువారం సచివాలయం నుండి వర్చువల్ సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జగ్రత్తలు, పొం పాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు ఇచ్చారు. ఈసమావేశంలో పాల్గొన్న డిల్లీరావు మాట్లాడుతూ మార్చి 1నుండి 20వతేదీ వరకు ఇంటర్, మార్చి 18 నుండి 30వరకు పదవతరగతి పరీక్షలు జరుగనున్నందున జిల్లాలోని అధికారుల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేసామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం 40,082మంది విద్యార్థులు, 35,494మంది ద్వితీయసంవత్సరం పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ వివరించారు. 33,007మంది విద్యార్థినీవిద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. ప్రశ్నాపత్రాల తరలింపు, బందోబస్తు ఏర్పాట్లు, భద్రతాచర్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టిక్కెట్లను చూపిస్తే ఆర్టీసిబస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షాకేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈకార్యక్రమంలో ఇంటర్‌మీడియట్ విద్యాదికారి సిఎస్ఎస్ఎన్.రెడ్డి, డిఎస్ఈఓ యూవి. సుబ్బారావు, ఏడి కెఎన్‌వి.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సూరంపాలెంలో జగనన్న ఇళ్ల పట్టాల బాగోతం

### జగనన్న పట్టా ఇచ్చారు - స్థానిక నేతలు మార్చేశారు

### అధికారులు పట్టించుకోవడం లేదు - కన్నీటి పర్యంతమవుతున్న మహిళ

**గండేపల్లి , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** దేవుడు వరమిచ్చిన పూజారి వరమివ్వడు అన్న చందంగా నిరుపేద రాలునైన తనకు జగనన్న ఇళ్ల పట్టా ఇచ్చారని ఎంతో సంతోషపడి శంకుస్థాపన చేసుకున్న తరుణంలో విధి వక్రీకరించి తన కుమారుడు రోడ్డు ప్రమాదానికి గురికావడంతో 8 నెలల పాటు కాకినాడ ఆసుపత్రి పాలవ్వడంతో గత్యంతరం లేక తన తండ్రి ఇంటి వద్దకు వెళ్లిపోయామని అదే అదునుగా ఇంటి స్థలాన్ని ఆక్రమించి గ్రామానికి చెందిన అనంత దుర్గాదేవి రెండంతస్తుల భవనాన్ని నిర్మించుకుందని కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన పలివెల వీరలక్ష్మి కన్నీటి పర్యంత మవుతూ బోరున విలపిస్తూ తెలిపింది.. ఆ వివరాలిలా ఉన్నాయి.. పలివెల వీరలక్ష్మి మాట్లాడుతూ తన భర్త వీరబాబు 17 సంవత్సరాలుగా పక్షవాతంతో మాటలేక కాళ్ళు చేతులు చచ్చుపడి బాధపడుతున్నాడని తనకు ముగ్గురు సంతానమని పెద్ద కుమారుడు ఏడు సంవత్సరాల క్రితం కరెంట్ షాకుతో చనిపోగా, అమ్మాయికి వివాహం చేశానని, చిన్న కుమారుడు సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని తనకు సర్వే నెంబర్ 11/1లో ఆరో నెంబరు పట్టాతో ఇళ్ళ పట్టా ఇచ్చారని దానిలో తాను సంవత్సరం క్రితం శంకుస్థాపన చేసుకుని ఇంటి నిర్మాణానికి ఐరన్, ఇసుక సిద్ధం చేసుకోగా తన చిన్న కుమారుడు రోడ్డు ప్రమాదానికి గురికావడంతో కాకినాడ ఆసుపత్రిలో జాయిన్ చేసి చికిత్స అనంతరం రాజగోపాల్ కొత్తూరులో తన తండ్రి ఇంటి వద్ద నివాసం ఉన్నామన్నారు.

## టిడిపి, జనసేన, బిజెపి పొత్తుపై త్వరలోనే స్పష్టత

### - రాష్ట టిడిపి అధినేత అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ బిజెపి.జనసేనలతో పొత్తుపై త్వరలోనే స్పష్టత వస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. ఎన్‌డిఏలోకి తమ పార్టీని ఆహ్వానించారన్నారు.ఈ విషయంలో ఎటువంటి సందేశం లేదన్నారు.గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం .జనసేన పార్టీ సమన్వయ కమిటీ సమావేశ:లో రెండు తీర్మానాలు చేసామన్నారు. పొత్తును స్వాగతించిన తెలుగుదేశం- జనసేన కేడర్‌ను అభినందిస్తూ తీర్మానం చేసామన్నారు.మీడియాపై దాడులను తప్పు పడుతూ సమన్వయ కమిటీ రెండో తీర్మానం చేసిందన్నారు.తెలుగుదేశం - జనసేన మధ్య గొడవలు పెట్టేందుకు వైకాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. ఎన్‌డీఏలో టీడీపీ రాష్ట్ర,దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని భాగస్వామ్యం పెట్టుకోవాలను కుంటుందన్నారు.ఇక పొత్తులు పెట్టుకోనే సమయంలో కొన్ని త్యాగాలు తప్పవని, టిక్కెట్లు కోల్పోయిన వాళ్ళు బాదపడొద్దని అధినేతలిద్దరూ చెప్పారని గుర్తు చేసారు.జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మరింత తీవ్రతరం చేస్తోందన్నారు.

# టిడిపిలోనూ 'డెప్యుటేషన్' రాజకీయం!

### మంత్రి బొత్సకు దీటుగా గంటాను చీపురుపల్లి నుంచి నిలబెట్టే యోచన

### విశాఖలోనే పోటీ చేసే ఉద్దేశంలో గంటా

### చీపురుపల్లిని ఆశిస్తున్న కిమిడి నాగార్జుకు షాక్!

**టి.రాధాకృష్ణ/విజయనగరం:** ఏపీలో 'డెప్యుటేషన్' రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం ఇదొక ట్రెండ్‌గా, ఒక ఫ్యాషన్‌గా మారింది. వైసీపీ ఇప్పటికే పలువురు ఎమ్మెలే ్యలను, ఎంపీలను పక్క నియోజకవర్గాలకు, పక్క జిలా ్లలకు డెప్యుటేషన్ మీద పంపించింది. ఇదే తరహాలో టీడీపీ కూడా పార్టీ నేతల డెప్యుటేషన్‌కు శ్రీకారం చుట్టింది...ఆ దిశగా అడుగులు కూడా వేస్తోంది.విజయనగరం జిల్లా చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణను ఢీ కొట్టేందుకు విశాఖకు చెందిన మాజీ విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావును చీపురుపల్లి బరిలో దింపాలని టీడీపీ హై కమాండ్ యోచిస్తోంది.బొత్సను ఢీ కొట్టాలంటే కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తే కాకుండా అర్థ బలం, అంగ బలం పుష ్కలంగా ఉన్న గంటా శ్రీనివాసరావే సరైన అభ్యర్థి అని టీడీపీ అధిష్టానం ప్రగాఢంగా విశ్వసిస్తోంది. కాబట్టే ఈ మేరకు గంటా శ్రీనివాసరావు ముందు చీపురుపల్లి ప్రతిపాదన ఉంచింది. ఇప్పుడు కూడా విశాఖ నుంచే పోటీ చేయాలని ఆయన భావిస్తున్నారు. కానీ తాజాగా పార్టీ అధిష్టానం చేసిన చీపురుపల్లి ప్రతిపాదనతో గంటా శ్రీనివాసరావు షాక్‌కి గురయ్యారు. ఈ నేపథ్యంలో హై కమాండ్ ప్రతిపాదనపై సీరియస్‌గా ఆలోచిస్తున్నారు. తన అనుయాయులు, శ్రేయోభిలాషులతో ఇలా అయితే ఎలా ఉంటుందీ అని సుదీర్ఘంగా మంతనాలు సాగిస్తున్నారు. కూడికలు, తీసివేతలతో బలా బలాలు బేరీజు వేసుకుంటున్నారు..ఇదే విషయాన్ని గంటా శ్రీనివాసరావే స ్వయంగా మీడియాకు వెల్లడించారు. తానైతే విశాఖ నుంచే పోటీ చేయాలని భావిస్తున్నానని స్పష్టం చేశారు. పార్టీ తన ముందుంచిన చీపురుపల్లి ప్రతిపాదనపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఆయన చెప్పారు..పార్టీ హై కమాండ్‌తో మళ్ళీ మాట్లాడి ఒక నిర్ణయానికి వస్తానని ఆయన పేర్కొన్నారు. కాగా బొత్స సత్యనారాయణపై గంటా శ్రీనివాసరావు పోటీ చేస్తే ఉంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అంతేకాకుండా ఈ అంశం ఉత్తరాంధ్రాలో హాట్ టాపిక్‌గా కూడా మారింది. ఎందుకంటే, ఇప్పటి వరకూ పోటీ చేసిన ప్రతీసారీ గంటా శ్రీనివాసరావు గెలుస్తూనే వచా ్చరు. ఒక వేళ ఆయన చీపురుపల్లి నుంచి బరిలో దిగితే ఇప్పుడు కూడా అదే సీన్ రిపీటయ్యి బొత్స ప్రభావానికీ, ప్రాభవానికీ గంటా శ్రీనివాసరావు గంట కొడతారా లేక ఆయన సెంటిమెంట్‌కే బ్రేక్ పడుతుందా అని సర్వత్రా చర్చ జరుగుతోంది.అలాగే, గంటా శ్రీనివాసరావుకి టీడీపీ హై కమాండ్ పొమ్మనలేక పొగబెట్టిందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది.ఎందుకంటే, విశాఖ జిల్లాను వదిలి పక్కనున్న విజయనగరం జిల్లాకు వెళ్ళేందుకు గంటా శ్రీనివాసరావుకి ససేమిరా ఇష్టం లేదని అంటున్నారు. ఈ కారణంగానే హై కమాండ్‌కి ఏం చెప్పాలో, ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో, ఏ నిర్ణయం తీసుకుంటే తదనంతర రాజకీయ పరిణామం, తన రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందోనని గంటా మల్లగుల్లాలు పడుతున్నారని కూడా వినవస్తోంది...ఇదిలా ఉండగా ఇప్పటి వరకూ చీపురుపల్లి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జునకు టీడీపీ హై కమాండ్ షాకిచ్చిందనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. పార్టీ హై కమాండ్ గంటా శ్రీనివాసరావుకి చీపురుపల్లి ఆఫర్ ఇవ్వడంతో నాగార్జున షాక్‌కి గురవడంతో పాటు నిరుత్సాహానికి లోనయ్యారని కూడా టీడీపీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. ఈ కారణంగానే మనస్తాపంతో ఆయన ఒకటి రెండు రోజుల నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని,

పార్టీ పెద్దల ఫోన్లకు సైతం అందుబాటులోకి రావడం లేదని కూడా చెబుతున్నారు.వెరసి, గంటా శ్రీనివాసరావుకి టీడీపీ హై కమాండ్ చేసిన తాజా ప్రతిపాదన ఆయనతో పాటు చీపురుపల్లి నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశమైంది...

ఆ నియోజకవర్గంలో అసమ్మతి రాజేసేలా చేసింది..ఈ నేపథ్యంలో హై కమాండ్ చేసిన ప్రతిపాదనకు గంటా శ్రీనివాసరావు ఊ..అంటారా..?..లేక ఊ...ఊఊ..అంటారా అనేది వేచి చూడాలి..!.




## పాకిస్థాన్ కంటే భ్రష్టుగా మారిన ఎపి

### మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

**కుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పాకిస్తాన్ కంటే భ్రష్టుగా మారిందని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. గురువారం కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపికి ఈసారి 150 సీట్లు వస్తే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ పాలనలో ప్రజలు సంతోష ంగా లేరన్నారు. కేవలం ముగ్గురు పారిశ్రామిక వేత్తల కోసమే మోడీ పని చేస్తున్నారనా న్నరు. బిజెపి పాలనలో నిత్యావసరాల ధరలు, పెట్రో,డీజిల్, గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. అన్నింటిపై ట్యాక్సులు వసూలు చేస్తున్నారన్నారు. దళితులు, మైనార్టీలు, ఉద్యోగ వర్గాలు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయన్నారు. సిఎం జగన్ రాష్ట్రాన్ని పూర్తిగా అవినీతి మయం చేశారని విమర్శించారు. ప్రతి ఎమ్మెల్యే రోజుకు 10లక్షలు, మంత్రి కోటి రూపాయలు లేకుండా ఇళ్లకు చేరడం లేదని ఆరోపించారు. ఇక సిఎం అయితే ఇసుక, మద్యంలతో వేలకోట్లు సంపాదిస్తున్నా రన్నారు. ఒకప్పుడు ఏమీలేని చంద్రబాబునాయుడు సైతం కోటీశ్వరుడైపోయారని జగన్, బాబులు వినాయకులైపోయారని విమర్శించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని అర్థరాత్రి పూట ఢిల్లీలో అమిత్‌షా కాళ్ల వద్ద తాకట్టు పెట్టారన్నారు. 14 ఏళ్ల సిఎంగా పనిచేసిన చంద్రబాబుకు ఇంకో ఐదేళ్లు ఎందుకు అవసరమని ప్రశ్నించారు. రాజధానిపై చం ద్ర బాబు ఆలోచనలు మానాలన్నారు. చంద్రబాబు రాయలసీమకు ఏమీ చేయలేదన్నారు.

# యువత క్రీడల్లో పోటీపడాలి.. నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం విశేషంగా కృషిచేస్తుందని, యువత క్రీడల్లో పోటీపడటం ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవటంతోపాటు క్రీడా స్ఫూర్తి, గెలుపోటములను సమానంగా స్వీకరించగల సామర్థ్యం వృద్ధి చెందుతాయని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి డిపో క్రీడా మైదానంలో గత 13 రోజులుగా యువనేత సామినేని వెంకట కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సర్దార్ సామినేని విశ్వనాధం-పద్మావతి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్స్ గురువారం ఫైనల్స్ తో ముగిశాయి. విజేతలను అభినందిస్తూ విప్ ఉదయభాను బహుమతి ప్రధానంచేశారు. యువత క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని, అనేక రకాలుగా భవిషత్తులో మేలు జరుగుతుందని అన్నారు. కాగా టీమ్ స్టే అండర్ భాను యూత్ వారు నిర్వహించిన పోటీలో విన్నర్స్ కు రూ.40 వేలు, రన్నర్కు రూ.25 వేలు, మూడవ స్థానం సాధించిన టీమ్కు రూ.15 వేలు వంతున నగదును ఉదయభాను బహూకరించారు. శ్రీగాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీ ్మనరసింహశాస్త్రి విజేతలకు పతకాలు, జ్ఞాపికలు అందజేశారు. కాగా జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం గ్రామంలో శ్రీవిశాల ముత్యాలమ్మ తల్లి ప్రతిష్టామహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయభాను ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తాడేపల్లిలో నెడ్ కాప్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర నూతన పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ చైర్మన్గా నియమితులైన సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని రవికుమార్ను అభినందించారు.

# శ్రీకాళహస్తిలో మహాశివరాత్రికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనంకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఈవో ఎస్వి.నాగేశ్వరరావులు సంయుక్తంగా తెలిపారు. గురువారం వీరు ఇంజనీరింగ్ అధికారులతో కలసి క్యూలైన్లు సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, కార్పార్కింగ్, విఐపిలు, ప్రోటోకాల్ విఐపిల ఏర్పాట్లును క్షుణ్ణంగా పరిశీలించారు.

**కట్టుదిట్టమైన క్యూలైన్లు:** ఈఏడాది మహాశివరాత్రి పర్వదినం శుక్రవారం రావడంతో అమ్మవారికి ఎంతో ప్రాధాన్యత ఉందని చెబుతూ వచ్చిన ప్రతి భక్తుడు స్వామిఅమ్మవార్లను మళ్ళీమళ్లీ దర్శించుకోవాలనుకునే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు మీడియాకు వివరించారు. మహాశివరాత్రి పర్వదినాన ఈఏడాది రెండు లక్షల మందికి పైగా దర్శనంకు రావచ్చని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గతంతో పోల్చుకుంటే భిన్నంగా నిర్వహించుటకు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కొన్ని మార్పులు చేర్పులు చేసినట్లు వివరించారు. ఇందులో ప్రధానంగా క్యూలైన్ల ఏర్పా ట్లును కట్టుదిట్టం చేశా మన్నారు. పటిష్టమైన క్యూ లైన్లతో పాటు పార్కింగ్ సదుపాయాలు కూడా చేపట్టా మన్నారు. సర్వదర్శనానికి వచ్చే భక్తులను శివయ్య గోపురం నుంచి (రెండవ గోపురం) అనుమతిస్తా మన్నా రు. ప్రత్యేకదర్శన టిక్కెట్లు రూ.200 రూ.500 కొను గోలు చేసిన భక్తులను, మూడవ గోపురం నుంచి అనుమతిస్తా మన్నారు. అలాగే ప్రోటోకాల్ విఐపిలను దక్షిణ గోపురం నుంచి ప్రవేశం ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్, ఇఓలు తెలిపారు. ఈఏడాది సామాన్య భక్తులకు సుదర్శనం కోసం చర్యలు తీసున్నా మన్నారు. 20వేల చదరపు అడుగుల క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నామని ఈ క్యూలైన్లలో పదివేల మంది భక్తులు ఉండేటట్లు ప్రణాళిక రూపొందించామన్నారు. ఇక్కడ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీరు ఏర్పాటు చేశామన్నారు. దర్శనం చేసుకున్న భక్తులు ఇబ్బంది పడకుండా బయటకు వెళ్ళు దారిని రంగులగోపురం బిక్షాల గోపురం నుంచి తేరువీధిలోకి ఏర్పాటు చేశా మన్నారు.

**విఐపిల పార్కింగ్కు ఏర్పాట్లు:** మహాశివరాత్రి పర్వదినాన స్వామిఅమ్మవార్ల దర్శనానికి వచ్చే విఐపిలు ప్రోటోకాల్ వాహనాలను బూడిద మిట్ట నుంచి కైలాససదన్ గంగా సదన్కు మళ్ళించి పార్కింగ్ కోసం బూడిద మిట్టలోని ఇళ్ళ వారితో చర్చించి ఒప్పించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈరోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ను తొలగించి మరోచోట ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. శ్రీనివాసులు, ఎస్వీనాగేశ్వరరావు, ఎసి మల్లిఖార్జున్ ప్రసాద్, ఈఈ నూకరత్నమ్మ, ఎఈఓ ధనపాల్, టెంపుల్ సూపరిండెంటెంట్ నాగభూషణం, ఇంజనీరింగ్శాఖకు చెందిన వేణుగోపాల్రెడ్డి, పవన్కుమార్, శివకిషోర్, ప్రసాద్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.




క్యూలైన్లును పరిశీలిస్తున్న ఇఓ, ఛైర్మన్లు

# తాడిపత్రిలో నేనే గెలుస్తా - రాష్ట్రానికి మళ్లీ సీఎం జగనే

## - జెసి సోదరులు టికెట్లు అడుక్కునే స్థాయికి దిగజారారు - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి శాసనసభ స్థానం నుంచి జెసి సోదరులు 30 ఏళ్లు పాలించారు. వాళ్ల పాలనలో ప్రజలు ఎంతో ఇక్కట్లకు గురయ్యారు. అప్రజాస్వామ్యం అప్పట్లో రాజ్యమేలింది. ఐదేళ్ల వైసీపీ పాలనలో తాడిపత్రి ప్రాంతంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోంది. స్వేచ్ఛగా ఎవరైనా ఏ పార్టీ వారైనా నిరసనలు, ఆందోళనలు చేసుకునే పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. తాడిపత్రి నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ తాడిపత్రిలో పెద్దారెడ్డిమార్క్ అంటే ఏమిటో చూపించానని, తాడిపత్రి ప్రాంతంలో ఫ్యాక్షన్ భూతం అడుగు పెట్టనివ్వలేదని, ఇప్పుడు తాడిపత్రి ప్రాంత ప్రజలు వ్యాపారస్తులు సంతోషంగా ఉన్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెల్లడించారు. గురువారం ప్రభాతవార్తకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. తాడిపత్రి ప్రాంతంలో ఒకప్పుడు జెసి సోదరుల ఆటవిక పాలన నడిచింది. వాళ్లు చెప్పిందే వేదంగా అధికారులు యత్నించేవారు. తాడిపత్రిలో స్వేచ్ఛగా నిరసన చేయాలన్నా ఎదురుగా మాట్లాడాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ప్రజాస్వామ్య వాతావరణం తాడిపత్రి ప్రాంతంలో వర్ధిల్లుతోంది. స్వేచ్ఛా యుత, ప్రజాస్వామ్య వాతావరణాన్ని వైసీపీ పాలనలో మేము తీసుకొచ్చాం. తాడిపత్రిలో స్వతంత్ర్యంగా ఎవరైనా పనులు చేసుకోవచ్చు.. నిరసనలు సైతం చేయవచ్చని నిరసనలు చేసే స్థితికి తీసుకొచ్చామని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అభిప్రాయ పడ్డారు. పతాడిపత్రి నియోజకవర్గాన్ని పార్టీ పరంగా వైసీపీని అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్లామన్నారు. మంచి నీటి సమస్యలు, నీటి పారుదల సమస్యలను పరిష్కరించామన్నారు. గడపగడపకు ప్రభుత్వంతోపాటు తాడిపత్రిలో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపికగా విని వాటిని పరిష్కరించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించినట్లు ఎమ్మెల్యే పెద్దారెడ్డి తెలిపారు. తాడిపత్రి ప్రాంతంలో ఒకవైపు వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతోపాటు మరోవైపు గడపగడపకు ప్రభుత్వం పాదయాత్ర ద్వారా ప్రజలను తరచూ కలుసుకోవడం ద్వారా గతంలో కంటే ఇప్పుడు తాడిపత్రిలో వైసీపీ బలపడిందని నేను గెలుస్తాను, రాష్ట్రంలో 120 సీట్లుపైగా తెచ్చుకుని తమ నేత వైఎస్ జగన్మోహన్రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా ధీమా వ్యక్తం చేశారు. 30 ఏళ్ల జేసి కుటుంబం పాలనలో వాళ్లు పల్లెల్లో పర్యటించినప్పుడు రచ్చ బండల మీద కూర్చుని వాళ్లకు కావాల్సిన వారిని పిలిపించుకుని మాట్లాడే వారని, కొద్ది సేపు రచ్చ బండలపైనే చిట్చాట్ చేసి వారి ఇళ్ల వద్దకు కూడా వెళ్లకుండానే తిరుగు ముఖం పట్టేవారని అయితే నా రూటే వేరు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత గడప గడపకు ప్రభుత్వం పేరుతో చురుగ్గా పర్యటించి, ఇంటింటికీ వెళ్లి వారి మనస్సును గెలిచానని పాదయాత్ర మళ్లీ చేసి వారితో అనుబంధాన్ని ఇంకా పెంచుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తాడిపత్రిలో మార్పు తీసుకురావాలని ఉండేదని అప్పట్లోనే పాదయాత్ర కూడా చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. గతానికి బిన్నంగా తాడిపత్రి ప్రాంత ప్రజల్లో మార్పు తీసుకొచా ్చనని, రాబోయే రోజుల్లో తాడిపత్రి ప్రాంతాన్ని ఇ ంకా అభివృద్ధి చేసిచరిత్ర సృష్టిస్తానన్నారు. గతంలో జెసి కుటుంబీకులు తాడిపత్రి నియోజకవర్గంలో ఒక్కో మండలంలో ఒక్క విధంగా ఉన్న రాజకీయ వాతావరణాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని తమ స్వార్థం కోసం రాజకీయం చేసే వారన్నారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత తాడిపత్రిలో ఎక్కడ ఫ్యక్షన్ రాకుండా చర్యలు తీసుకున్నానని, ఫ్యాక్షన్ గ్రామాల్లో సైతం మార్పు తీసుకొచ్చానని ఆయన తెలిపారు. ఫ్యాక్షన్ వల్ల ఎదురయ్యే ఇబ్బందులు తనకు తెలుసని అందుకే ఫ్యాక్షన్ భూతం ఈ



ప్రాంతంలోకి చొరబడకుండా ప్రజల్లో చైతన్యవంతం చేస్తూ వచ్చానని, అవి ఫలితాలు ఇచ్చాయన్నారు. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్రెడ్డిపై ఎక్కువ కేసులు రావడానికి కారణం పర్మిట్లేని లారీలను కొనడం, వెహికల్ఇన్సు రెన్స్ లేకపోవడం లాంటి సంఘటనల్లోనే వాళ్లపై కేసులు పెరిగాయని, ఆ కేసులు కూడా చూపించుకుని తమపై ఎన్నో కేసులు ఉన్నాయని చెప్పకుంటున్నారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోలేదని జేసి సోదరులేనని ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు పంపి కేంద్ర నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తుంటే వాటిని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్రెడ్డి అడ్డుకున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు. ట్రాఫిక్ పోలీస్స్టేషన్ నిర్మించేందుకు నిధులు లేవని, పోలీసు ఉన్నతాధికారులు చెప్పారని,

సొంత నిధులతో పోలీస్స్టేసన్ను నిర్మిస్తుంటే కోరుకు వెళ్లి అడ్డుకున్నారని, ఆర్డిఓ ఆఫీస్ నిర్మాణాన్ని సైతం అడ్డుకున్నారని, ఎస్సీలకు, బిసిలకు నిర్మిస్తున్న ఇళ్లకు కూడా జెసి కుటుంబం అడ్డుకుందని ఎమ్మెల్యేపెద్దారెడ్డి వెల్లడించారు. అభివృద్ధి పనులను అడ్డుకున్నది వాళ్లేనని చెప్పుకొచ్చారు.

# నగరి ఓటర్ల జాబితాలో అవకతవకలు

## -రాష్ట్ర ఎన్నికల కమిషనర్కు షరీఫ్ ఫిర్యాదు

**అమరావతి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు జిల్లా నగరిలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్కు శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ఫిర్యాదుచేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్న బిఎల్వో తేజస్విపై చర్యలు తీసుకోవాలని కోరారు.. వైకాపా నేతలతో అంటకాగుతూ, టిడిపి సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. అక్రమాలను ప్రశ్నించినందుకు బిఎల్వో తేజస్విని ఫిర్యాదుతో టిడిపి నేతలపై తప్పుడు కేసులు పెట్టికుట్రలుచేస్తున్నారని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ నెం: 41లోని ఓటర్ల జాబితా పున:పరిశీలించి టిడిపి నేతలపై నమోదుచేసిన కేసులు ఎత్తివేసేలా చూడాలని షరీఫ్ తన వినతిపత్రంలో కోరారు.

# మధ్యాహ్న భోజనం వికటించి, విద్యార్ధులకు అస్వస్థత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిని నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన గోపాలపురం మండలం, యర్రవరంలో బుధవారం చోటు చేసుకుంది. దీంతో వారిని



గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు. దీనిపై స్పందించిన ఎంఈఓ శ్రీనివాసరావు చికిత్స పొందుతున్న విద్యార్థులను గురువారం పరామర్శించారు. ఇదిలా ఉండగా... ఆ పాఠశాల వంట కార్మికులను మార్పు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి 'ధర్మాన' వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**అమరావతి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల విధుల్లో వలంటీర్లు పాల్గొనాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యలను రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు.. ఈ మేరకు సాక్ష్యాధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేశారు..

వలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉండరాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అనానరు. ఎన్నికల సంఘం ఆదేశాలను అధికార నాయకులు యదేచ్ఛగా ఉల్లంఘిస్తు న్నారని అచ్చెన్నాయుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారం చేయాలని మంత్రులే బహిరంగంగా చెబుతున్నారని పేర్కొన్నారు.

# అక్కసుతోనే మీడియాపై వైఎస్సార్సీ కక్ష

## -అవినీతిని ప్రశ్నించటమే నేరమా? మీడియా సమావేశంలో టిడిపి నేత కొలికపూడి శ్రీనివాసరావు



**అమరావతి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్కు నిజంగా ధైర్యముంటే, ఆయన సిఎంగా రాష్ట్రాన్ని, ప్రజల్ని ఉద్ధరించిఉంటే చంద్రబాబుసవాల్కు ఎందుకు స్పందించలేదని టిడిపి నేత కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు.. జగన్ సిఎంగా దిగిపోయేలోపు తానంటే గిట్టని పత్రికలు, చానళ్లను పిలిచి మీడియా సమావేశమైనా నిర్వహించి, తాను ఎవరికీ భయపడనని నిరూపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుస్తామనే నమ్మకం ఉంటే , ఆయన ఒంటరిగా పోరాడే పులే అయితే తనకు గిట్టనిమీడియా సంస్థల్ని స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వాలని కోరారు. వైకాపా ప్రభుత్వంలో మీడియాపై దాడులు ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారాయన్నారు. జగన్ సిఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతిపక్షాల కంటే ఎక్కువగా మీడియాను టార్గెట్ చేశారని అన్నారు. ఏ సభలో,ఏ సందర్భంలో మాట్లాడినా సిఎం మీడియా సంస్థల్ని, చంద్రబాబు, పవన్కళ్యాణ్ను అనకుండా ఊరుకోవంట లేదని అన్నారు. గతంలో వైఎస్గానీ, ఇపుడు జగన్గానీ ప్రత్యేకంగా మీడియా సంస్థలనే టార్గెట్ చేయటం వెనుక దాగిన వాస్తవాలు ఇప్పటి తరానికి తెలియాల్సి ఉందని శ్రీనివాసరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. నిజంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాను,. ప్రజల్ని బాగుచేశాననే నమ్మకం జగన్కు ఉంటే.. చంద్రబాబు విసిరిన సవాల్ను జగన్ ఎందుకు స్వీకరించలేదని కొలికపూడి ప్రశ్నించారు. టిడిపి-జనసేన పార్టీలనుచూసి ఎక్కువగా భయపడుతుంది జగనే అని అన్నారు. . ఆయన నిజంగా పులి అయితే తన హయాంలో జరిగిన అభివృద్ధి , ప్రజలకు అందించిన సంక్షేమం , గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై విలేకరులతో నేరుగా మాట్లాడి, వారు అడిగే ప్రతిప్రశ్నకు కచ్చితమైన సమాధానం చెప్పాలని 'కొరికపూడి' సూచించారు.

# బోద, కుష్టు వ్యాధితో బాధపడేవారికి వడ్డీలేని రుణాలు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గురువారం లె ప్రా సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జగ్గయ్యపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి)లో ఇన్ఛార్జి డిప్యూటి సివిల్ సర్జన్ డాక్టర్ హరీష్ ముఖ్యఅతిధిగా పాల్గొని లె ప్రా సొసైటీ 35వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగంగా బోద, కుష్టు వ్యాధితో బాధపడేవారికి చిరు వ్యాపారాలు చేసుకునే నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10 వేలు వంతున ఐదుగురికి రూ.50 వేల చెక్కులను డాక్టర్ హరీష్ అందజేశారు. సంస్థ రాష్ట్ర సమన్వయకర్త మామిడి రాధిక మాట్లాడుతూ తమ సంస్థ దేశంలో 9 రాష్ట్రాల్లో 5 వ్యాధులపై పనిచేస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్లో కుష్టు, బోధ వ్యాధితోపాటు హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల కోసం స్వయం సంరక్షణ శిబిరాలు నిర్వహించి వారికి అవసరమైన మందులు, సలహాలు ఇవ్వటంతోపాటు వారికి ప్రత్యేక పాదరక్షలను కూడా అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలకు చెందిన ఐదుగురికి జీవనోపాధి కల్పనకు ఆర్థిక సహాయం వడ్డీలేకుండా పంపిణీచేస్తున్నట్లు వెల్లడించారు. కాగా కార్యక్రమంలో ప్రభుత్వవైద్యశాల సిబ్బంది, హెచ్వి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఏఆర్టి విభాగం నుండి సుజాత, టిబి విభాగం నుండి నాగరాజు, శ్రేయస్సు సిబ్బంది పాల్గొన్నారు.



వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీచేస్తున్న జగ్గయ్యపేట సిహెచ్సి ఇన్ఛార్జి డిప్యూటి సివిల్ సర్జన్ డాక్టర్ హరీష్

# నేడు విజయవాడలో ఉమ్మడి కార్యాచరణ కోసం తెలుగుదేశం,జనసేన సమన్వయకమిటీ సమావేశం

**విజయవాడ.ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పొత్తుతో తెలుగుదేశం,జనసేన పార్టీలు ముందుకు సాగుతామని ప్రకటించాయి.రెండు పార్టీలు అనేకంశాల్లో కలిసి పనిచేస్తున్నా, పొత్తుల విషయంలో ప్రచారానికి సంబంధించి ఉమ్మడి కార్యచరణ అనుకున్న రీతిలో లేదు.నాయకుల ప్రకటనలకు,కార్యకర్తల ప్రకటపలకు నడుమ సయోధ్య లేదనే విమర్శలున్నాయి.వీటన్నింటికి చెక్ పెట్టేందుకు ఆ రెండు పార్టీలు సిద్దమయ్యాయి.ఈ నెల23న ఈ రెండు పార్టీల నాయకులు విజయవాడ బేటీ అవుతున్నారు.రెండు పార్టీలో కలిసి ముందుకు నడవటం, పొత్తులో సీట్లు కేటాయింపు తదితరంశాలపై ఉన్న గందరగోళ పరిస్థితులకు విజయవాడలో జరిగే సమన్వయ కమిటీ బేటీలో తెరవేయనున్నారు.ఏప్రిల్ మూడో వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందనే కథనాల నేపథ్యంలో, విజయవాడలో సమన్వయ కమిటీ సమావేశం కీలకంగా మారనుంది.

# ఎన్జీటి నివేదికలో ఇసుక కుంభకోణం బట్టబయలు

## - ఐదేళ్లలో ఎలాంటి పాలసీ లేకుండా ప్రభుత్వం ఇసుక దోపిడీ

### టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు నక్కా ఆనంద్బాబు ధ్వజం



**అమరావతి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా ప్రభుత్వం సాగిస్తున్న ఇసుక దోపిడీని ప్రతిపక్షాలు, ప్రసారమాధ్యమాలు ఎప్పటి నుంచో ప్రశ్నిస్తున్నాని, టిడిపి అధినేత చంద్రబాబు 6 నెలల క్రితమే ఇసుకాసురుడు జగన్రెడ్డి రూ.40 వేలకోట్ల ఇసుక దోచేశారని, ఆధారాలతో సహా వాస్తవాలను ప్రజల ముందు ఉంచారని టిడిపి సీనియర్ నేత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్బాబు పేర్కొన్నారు. గురువారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఐదేళ్లలో ప్రత్యేక పాలసీ లేకుండా దోపిడీయే పాలసీగా జగన్ ఆయన ప్రభుత్వం యధేచ్ఛగా ఇసుక దోపిడీకి పాల్పడుతోందన్నారు.. ఇసుక దోపిడీపై మీడియా, ప్రతిపక్షాలు ఎంతగా మొత్తుకున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జరిగే ఇసుక దోపిడీపై హైకోర్టు, సుప్రీం కోర్టులో, ఎన్జిటి లో పలుకేసులు నమోదుఅయ్యాయని తెలిపారు.. రాష్ట్రంలో ఇసుక దోపిడీపై ఎన్జీటీలో విచారణ జరిగేటపుడు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఇసుక తవ్వకాలు జరగటం లేదని బొంకారన్నారు. మరోసారి హైకోర్టులోమూడు రోజులోన్ల మూడు విరుద్ధవాదనలుచేశారన్నారు. రాష్ట్రంలో యధేచ్ఛగా సాగుతున్న ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ స్టే ఇస్తే, జగన్ సర్కార్ సుప్రీం కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకుందని ఆనంద్బాబు తెలిపారు. జగన్రెడ్డి తన దోపిడీని కొనసాగించటానికి న్యాయస్థానాల్ని తప్పుదారి పట్టించటానికి కూడ ప్రజల సొమ్మునే వినియోగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న విచ్చలవిడి ఇసుక దోపిడీని, కేంద్ర పర్యావరణ , అటవీశాఖ, కేంద్ర పొల్యూషన్బోర్డు నివేదిక బహిర్గతం చేసిందన్నారు.

రీచ్లలో జరిగే తవ్వకాలు, రవాణాను గూగుల్ టేకౌట్ చిత్రాల ద్వారా బయటపెట్టిందని తెలిపారు. జేపీ వెంచర్స్ నుంచి ప్రభుత్వానికి రూ.1,528 కోట్లు వచ్చాయనటం పచ్చి అబద్ధమని, ప్రభుత్వమే జేపీ సంస్థకు వివిధ కారణాలు చెప్పి రూ.1200 కోట్లకుపైగా చెల్లించిందన్నారు. జగన్ ఇసుక దోపిడీకి సహకరిస్తున్న కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, గుత్తేదారుల సంస్థలు శిక్షర్హులే అని అన్నారు. జగన్రెడ్డి ఆయన ప్రభుత్వం సాగిస్తున్న అడ్డగోలు ఇసుక దోపిడీకి సహకరిస్తున్న కలెక్టర్లు అందరూ కచ్చితంగా జైలుకెళ్లటం ఖాయమని ఆనంద్బాబు తెలిపారు. 25 మంది కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థిస్తూ, కేంద్ర ప్రభుత్వ విభాగాలకు తప్పుడు నివేదికలు ఇచ్చారని సదరు విచారణ కమిటీ తేల్చిందన్నారు. తప్పుడు సమాచార మిచ్చిన కలెక్టర్లు అందరూ శిక్షార్హులే అని పేర్కొన్నారు. కేవలం ఇసుక దోపిడీలోనే ఇంతమంది కలెక్టర్లు తప్పుచేసినట్టు తేలితే, ఇతరత్రా జరిగే దోపిడీల్లో ఇంకెందరి ప్రమేయం ఉందో చెప్పాల్సి ఉందన్నారు.

రాష్ట్రంలో జేపీ వెంచర్స్ సంస్థ ఇసుక తవ్వకాలు సాగిస్తోందని, సదరు సంస్థకు కాంట్రాక్టు ఇచ్చినందుకు ఏపీ ప్రభుత్వానికి రూ.1528 కోట్ల ఆదాయం వచ్చిందని మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ద్వివేదీ చెప్పటం పచ్చి అబద్ధం అని అన్నారు. జేపీ సంస్థ ప్రభుత్వానికి రూపాయికూడా కట్టలేదన్నారు. జగనన్న కాలనీలకు ఇసుక సరఫరా చేశారని, ప్రభుత్వం గృహనిర్మాణ శాఖ నుంచి జేపీ సంస్థకు రూ.1100 కోట్లు చెల్లించిందన్నారు. నాడు-నేడు పథకం కింద పాఠశాలల మరమ్మతులకు ఇసుక అందించారని రూ.80 కోట్లు, ఆర్అండ్బి కింద రూ.50 కోట్లుచెల్లించారని అన్నారు. 2023 నవంబర్ వరకు జగన్ సర్కార్ జేపీ వెంచర్స్ పేరుతో ఇసుక దోపిడీకి పాల్పడిందన్నారు.

# జాతీయ రహదారి పనుల్లో నష్టపరిహారం ఇవ్వలేదంటూ హైవేపై బాధితులు రాస్తారోకో

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్న 516 ఈజాతీయ రహదారి నిర్మాణపనుల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి ఎనిమిది నెలలు అయినా నష్టపరిహారం ఇవ్వకపోవడంతో గురువారం 516 ఈజాతీయ రహదారిపై జెడ్డంగి గ్రామంలో బాదితులు రాస్తారోకోని నిర్వహించారు. జెడ్డంగిలో మూడు రోడ్ల కూడలి వద్ద జరిగిన రాస్తారోకో వద్దకు మండల తహాశీల్దారు డి.వి.సత్యనారాయణ, సిఐసన్యాసినాయుడు, డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ చేరుకుని సమస్యను తెలుసుకున్నారు. ఈసందర్భంగా రామకృష్ణ, మురళీకృష్ణ, తాతారావులు తహాశీల్దారుతో మాట్లాడుతూ పరిహారం కోసం ఎనిమిది నెలలుగా జిల్లా కలెక్టర్, సబ్కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగామని, అధికారులు ఇద్దరూ బదిలీపై వెళ్ళిపోయినా సమస్య అలాగే ఉందన్నారు. ఇళ్ళు, భూములు కోల్పోయినవారికి పరిహారం ఇవ్వలేదని, రోడ్డు విస్తరణ పనుల్లో తొలగించిన చేతిపంపులు స్థానంలో కొత్తపంపులు ఏర్పాటు చేయలేదన్నారు. అప్రోచ్ రోడ్లు వెంటనే వేయాలన్నారు. త్రాగునీటి పైపు లైన్లు వెంటనే వేసి త్రాగునీటి సమస్య తీర్చాలని అధికారులకు వివరించారు. హైవే ఏఇ, కాంట్రాక్టరు, ఆర్డబ్ల్యుయస్ ఏఇ, సబ్కలెక్టర్ కార్యాలయఅధికారులు వచ్చి సమస్యపై స్పష్టత చెప్పేవరకూ కదలమని అన్నారు. రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు నిలిచిన వాహనాలను పంపించడంతోరోడ్డు కాంట్రాక్టరు లారీలు కదలనీయమని అడ్డుగా కూర్చొవడం జరిగింది. రోడ్డు కాంట్రాక్టరు భరత్ అక్కడకు వచ్చి తన పరిధిలో పనులు చేస్తున్నామని, పరిహారం విషయంలో అధికారులదే భాద్యత అని అన్నారు. హైవే అధికారులు అనారోగ్యాలతో ఉన్నారని కాంట్రాక్టరు భరత్ అన్నారు.నేరుగా హైవే ఏఇ పోన్లో ఆందోళన చేస్తున్న రామకృష్ణతో మాట్లాడుతూ సమస్యపై వివరాలు సబ్కలెక్టర్ కార్యాలయం నుండి అందాల్సి ఉందన్నారు. అందితే వాటిని ఉన్నతస్థాయి అధికారులకు పంపి వేగంగా పరిహారం అందటానికి కృషి చేస్తామన్నారు. సబ్కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన డిప్యూటీ తహాశీల్దారు శ్రీధర్ మాట్లాడుతూ మావద్ద ఉన్న నష్టపరిహార బాదితులు వివరాలను హైవే వారికి పంపుతామని అన్నారు. అక్కడ నుండి ఆవివరాలు విజయవాడ ఆర్వో కార్యాలయానికి వివరాలు వెళ్ళాలన్నారు. అక్కడ నుండి నేరుగా సొమ్ములు బ్యాంక్ఖాతాలో జమ అవుతాయన్నారు. ఈసమస్య పరిష్కారానికి 20 రోజులు సమయం పడుతుందన్నారు. సమస్యలపై పెద్దలు అర్జీని ఇచ్చి ఆందోళనను విరమించారు. తహాశీల్దారు డి.వి. సత్యనారాయణ, డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ, సిఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, విఆర్వో, వైసిపి కన్వీనర్ సర్పంచ్ జెడ్పిటిసి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం చీఫ్ ఆర్గనైజర్గా కర్లపాటి నియామకం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు జిల్లా ఆర్యవైశ్య సంఘం చీఫ్ ఆర్గనైజర్గా నియమితులయ్యారు. గురువారం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు రాజారావుకు కృతజ ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘ పురోభివృద్ధికి, ఔన్నత్యానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు.

కాగా శ్రీనివాసరావుకు సంఘ పదవిని కల్పించటంపట్ల పలువురు ఆర్యవైశ్య నాయకులు అభినందించారు.

23-2pg10.qxd:23-2pg10.qxd 01/01/01 6:47 AM Page 1



# ఐపిఎల్ 2024 షెడ్యూలు వచ్చేసిందోచ్!

## మార్చి 22నుంచి ఏప్రిల్ 7 వరకూ తొలి షెడ్యూలు

### సిఎస్కే వర్సెస్ ఆర్సీబీ తొలి మ్యాచ్ చెన్నైలో...



**న్యూఢిల్లీ:** వేసవిలో క్రికెట్ సందడి ఊపందుకుంటోంది. ఐపిఎల్ 2024 షెడ్యూలు విడుదలయింది. వచ్చేనెల 22నుంచి ఐపిఎల్ టోర్నీ షురూ అవుతోంది. చెన్నై వేదికగా తొలిమ్యాచ్ జరుగుతుంది. ప్రారంభ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరులు తలపడతాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఐపిఎల్ టోర్నీని రెండుదశల్లో నిర్వహిస్తారు. ఈక్రమంలోనే తొలి 15 రోజుల షెడ్యూలును గురువారం విడుదలచేసారు. వచ్చేనెల 22నుంచి ఏప్రిల్ ఏడవ తేదీవరకూ 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. వారాంతాల్లో ఒకేరోజు రెండేసి మ్యాచ్‌లునిర్వహిస్తామని ఐపిఎల్‌ఛైర్మన్ అరుణ్‌ధుమాల్ తెలిపారు. ఢిల్లీ వేదికగాజరిగే మ్యాచ్‌లను వైజాగ్‌లో నిర్వహిస్తారు. తొలిదశలో వైజాగ్‌లో రెండు మ్యాచ్‌లు మార్చి 31, ఏప్రిల్ 3తేదీల్లో జరుగుతాయి. ఢిల్లీలో రైతుల అందోళన, సార్వత్రిక ఎన్నికల రద్దీకారణంగా మ్యాచ్‌లు వైజాగ్‌లోనే నిర్వహిస్తారు. వైజాగ్‌లో ఐపిఎల్ 2012నుంచి ఇప్పటివరకూ 13 ఐపిఎల్ మ్యాచ్‌లు జరిగాయి.

| తేదీలు | జట్లపేర్లు | వేదిక |
|---|---|---|
| మార్చి 22 | చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు | చెన్నై |
| మార్చి 23 | పంజాబ్‌కింగ్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ | మొహాలి |
| మార్చి 23 | కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ | కోల్‌కత్తా |
| మార్చి 24 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ లక్నో సూపర్‌జెయింట్స్ | జైపూర్ |
| మార్చి 24 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ | అహ్మదాబాద్ |
| మార్చి 25 | రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ పంజాబ్‌కింగ్స్ | బెంగళూరు |
| మార్చి 26 | చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ | చెన్నై |
| మార్చి 27 | సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ | హైదరాబాద్ |
| మార్చి 28 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ ఢిల్లీకేపిటల్స్ | జైపూర్ |
| మార్చి 30 | లక్నో సూపర్‌జెయింట్స్ వర్సెస్ పంజాబ్‌కింగ్స్ | లక్నో |
| మార్చి 31 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ | అహ్మదాబాద్ |
| మార్చి 31 | ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ చెన్నై సూపర్‌కింగ్స్ | వైజాగ్ |
| ఏప్రిల్ 01 | ముంబయి ఇండియన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ | ముంబయి |
| ఏప్రిల్ 02 | రాయల్ ఛాలెంజర్స్ వర్సెస్ లక్నో సూపర్‌జెయింట్స్ | బెంగళూరు |
| ఏప్రిల్ 03 | ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ | వైజాగ్ |
| ఏప్రిల్ 04 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ | అహ్మదాబాద్ |
| ఏప్రిల్ 05 | హైదరాబాద్ వర్సెస్ చెన్నై సూపర్‌కింగ్స్ | హైదరాబాద్ |
| ఏప్రిల్ 06 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు | జైపూర్ |
| ఏప్రిల్ 07 | ముంబయి ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ | ముంబయి |
| ఏప్రిల్ 07 | లక్నో సూపర్‌జెయింట్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ | లక్నో |




# రాంచీ టెస్టు ఇంగ్లండ్‌కు చావోరేవో

## నేటి నాల్గో మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసిన భారత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ చావోరేవో కింద మ్యాచ్‌ను ఎదుర్కోబోతోంది. భారత పర్యటనల్లో వరుసగా రెండు ఓటములతో షాక్ తినన ఇంగ్లండ్‌కు శుక్రవారం రాంచీలో జరిగే టెస్టు కీలకంగా మారింది. నాలుగో టెస్టులో గెలుపొంది సిరీస్‌ను సమం చేయాలని స్టోక్స్ సేన భావిస్తోంది. అందుకుని నాలుగో టెస్టుకు ఇద్దరును తప్పించి వారి స్థానంలో బలమైన మరో ఇరువురు ఆటగాళ్లను రప్పించి జట్టును మరింత పటిష్టం చేసింది. ఇందుకు మార్క్‌వుడ్, రెహాన్ అహ్మద్‌లను తప్పించి, ఫామ్‌లో ఉన్న పేసర్ ఓలీరాబిన్సన్, యువ స్పిన్నర్ షోయబ్ బషీర్‌లను తుది జట్టుకి తీసుకుంది. తదుపరి తమ జట్టులోని ఆటగాళ్ల పేర్లను ప్రకటించింది. ఇంగ్లండ్ జట్టులో జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీపోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), టామ్ హార్ట్లే, ఓలీ రాబిన్సన్, జేమ్స్ అండర్సన్, షోయబ్ బషీర్‌లు ఉన్నారు. కాగా ఐదు టెస్టుల సిరీస్‌ను విజయంతో ఆరంభించిన ఇంగ్లండ్ అనూహ్యంగా వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. టాపార్డర్, మిడిలార్డర్ వైఫల్యంతో విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టుల్లో దారుణ ఓటమిని ఇంగ్లండ్ జట్టు చవి చూసింది.

సిరీస్‌లో కీలకమైన రాంచీ టెస్టులో గెలుపే ల్యంగా స్టోక్స్ సేన సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ స్టోక్స్ బౌలింగ్ చేసే చాన్స్ లేకపోలేదు. నిరుడు మోకాలి సర్జరీ తర్వాత బ్యాటింగ్‌కే పరిమితమైన అతడు ఈ సిరీస్‌లో తొలిసారి బౌలింగ్ చేయనున్నాడు. మరోవైపు విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టు విజయాలతో జోరుమీదున్న టీమిండియా నాలుగో టెస్టులోనూ విజయంపై కన్నేసింది. రాంచీ వేదికగా జరిగే నాలుగో మ్యాచ్‌లోనే సిరీస్ పట్టేయాలనే లక్ష్యంతో వ్యూహాలు పన్నుతోంది.

అందులో భాగంగానే స్పిన్ పిచ్ సిద్ధం చేసింది. అయితే భారత బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ పిచ్ ఎలా రియాక్ట్ అవుతుందో చెప్పలేనని అన్నాడు. పిచ్ పగుళ్ల ఉనన మాట వాస్తవమేనని, కానీ రాంచీ పిచ్ ఎప్పుడు టర్న్ అవుతుంది, ఎంత మేరకు స్పిన్నర్లకు అనుకూలిస్తుంది అనేది మాత్రం చెప్పలేనని రాథోర్ పేర్కొన్నారు.

## తొలిమ్యాచ్‌లోనే తలపడుతున్న మాజీ కెప్టెన్లు!




**ముంబయి:** ఐపిఎల్ 17వ సీజన్‌లో భాగంగా బిసిసిఐ ప్రకటించిన 21 మ్యాచ్‌ల షెడ్యూలులో తొలిమ్యాచ్ లోనే ఇరువురు టీమిండియా మాజీ కెప్టెన్లు తలపడుతున్నారు. తొలిమ్యా చ్‌ను చెన్నై వేదికగా సీఎస్కే ఆర్సీబీలు ఆడుతున్నాయి. ఇప్పటికే ఈ మ్యాచ ్‌ను ఇరుజట్ల అభిమానులు ధోనీ వర్సెస్ కోహ్లీ అంటూ మీడియా హంట్ కొనసాగిస్తున్నారు. ఐపిఎల్ విన్నర్ వర్సెస్ రన్నరప్ విధానానికి బిసిసిఐ స్వస్తిచెప్పింది. ఐపిఎల్2022 వరకూ గతసీజన్ ఫైనలిస్టులమధ్య కొత్తసీజన్ ఓపెనింగ్ మ్యాచ్ ఉండేది. 2021లో ఫైనలిస్టులు చెన్నై, కోల్‌కత్తాలమధ్యనే 2022 ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. 2022లో గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్తాన్ రాయల్స్ ఫైనల్స్‌కు చేరాయి. కానీ గత ఏడాది ఆరంభమ్యాచ్‌చెన్నై గుజరాత్ జట్లమధ్య జరిగింది. మరో నెలరోజుల్లోజరిగే 17వ సీజన్‌లోకూడా తొలిమ్యాచ్‌లో చెన్నై, ఆర్సీబీతో తలపడుతోంది. దీనితో విన్నర్ రన్నరప్‌లమధ్య తొలిమ్యాచ్ సాంప్రదాయానికి బిసిసిఐ గుడ్‌బై చెప్పింది. జట్టు మాజీ సారథి, చెన్నై జట్టుకు ఐదు టైటిల్స్ అందించిన దిగ్గజం మహేంద్రసింగ్‌ధోనీకి చివరిసీజన్‌గా భావిస్తున్న ఐపిఎల్ 17లో ఆతడు మార్చి 22న చేపాక్ స్టేడియం వేదికగా ఆర్సీబీతో మ్యాచ్‌లోకి దిగుతున్నాడు. మరోవైపు భారత్‌లో ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌నుంచి తప్పుకున్న కోహ్లీకూడా స్వల్ప విరామం తర్వాతనేరుగా ఐపిఎల్‌బరిలోకి దిగుతున్నాడు. ఇద్దరికీ సోషల్‌మీడియాలో భారీ ఫాలోయింగ్‌ఉంది. ఈ రెండుజట్లమధ్య ఇప్పటివరకూ 30మ్యాచ్‌లు జరిగితే చెన్నై జట్టు 20 మ్యాచ్‌లు, బెంగళూరు పది మాత్రమే నెగ్గింది.

### భారత్ క్రికెట్ బోర్డుకు తప్పుడు సమాచారం

## అయ్యర్ కుట్రలు బయటపెట్టిన ఎన్‌సిఎ నివేదిక




**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఆడితే దేశానికి లేదంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు అనే విధంగా భారత్ జట్టులోని కీలక ఆటగాళ్ల అందరూ వ్యవహరిస్తున్నారు. ఒక వేళ జట్టులో స్థానం కోల్పోతే ఇంటికెళ్లి విశ్రాంతి తీసుకుంటాం తప్ప దేశవాళీ క్రికెట్ ఆడేది లేదంటూ మొండికేస్తున్నారు. ఈ విషయంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) హెచ్చరించినా వాటిని వారు పెడచెవిని పెడుతున్నారు. దీనిపై వత్తిడి తెస్తే దాని నుండి తప్పించుకునేందుకు తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. ఈ విధంగానే అలాంటి పని చేసి భారత యువ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అడ్డగా బుక్కయ్యాడు.

ఇంగ్లడ్‌తో చివరి మూడు టెస్టులకు ప్రకటించిన భారత్ జట్టులో శ్రేయస్ అయ్యార్‌కు చోటు దక్క లేదు. గాయం కారణంగా అతనికి విశ్రాంతినిచ్చారని తొలుత వార్తలు వచ్చినప్పటికీ అది ప్రధాన కారణం కాదని తరువాత తెలిసింది. పరుగులు సాధించడంలో విఫలమవ్వడంతోనే సెలక్టర్లు అతనిపై వేటు వేశారు. అయితే వెన్ను నొప్పి అంటూ జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)కి వెళ్లిన అయ్యర్ దాన్ని సాకుగా చుపుతూ రంజీ ట్రోఫీ నుండి వైదొలిగాడు. శుక్రవారం నుండి ముంబై-బరోడా జట్ల మధ్య రంజీ ట్రోఫీ కార్వర్టల్ ఫైనల్స్ జరగనుండగా, అయ్యర్ అందుబాటులో ఉండట్లేదని ముంబై అసోసియేషన్ ప్రకటించింది. ఇక్కడే అయ్యార్ పన్నిన కుట్ర బట్టబయలైంది. ఎన్సీఏ అధికారులు బిసిసిఐకి ఇచ్చిన తాజా నివేదిక అయ్యర్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఉంది. ప్రస్తుతానికి అయ్యర్‌కు గాయమేదీ లేదని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని ఎన్సీఏ అధికారులు బిసిసిఐకు నివేదికను ఇచ్చారు. దీంతో అయ్యర్ మొండి వైఖరిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇక యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ కూడా ఇదే దారి అనుసరిస్తున్నాడు. దేశ వాళీ క్రికెట్ ఆడితేనే మానసిక అలసటతో దూరమైన ఇషాన్ కిషన్ తిరిగి భారత్ జట్టులోకి వస్తాడని హెచ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ చెప్పినప్పటికీ అతను బరిలోకి దిగ లేదు. దీనిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా తయరయింది.

## తొలిదశలో 4 మ్యాచ్‌లు ఆడుతున్న ఆరెంజ్ ఆర్మీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 17వ సీజన్‌లో మాజీ ఛాంపియన్‌సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తొలిమ్యాచ్‌ను మార్చి 23న ఆడుతుంది.కోల్‌కత్తాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. తొలిమ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ కోల్‌కత్తానైట్‌రైడర్స్‌తో తలపడనుంది. భాగ్యనగరంలోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఎస్సార్‌హెచ్ మొదటి షెడ్యూలులో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మార్చి 27న ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ జట్టు ఐదుసార్లు ఛాంపియన్‌ముంబయి ఇండియన్స్‌ను ఢీకొంటుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 15 రోజుల షెడ్యూలునుప్రకటించిన బిసిసిఐ తొలి దశలో 21 మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. వీటిలోనే హైదరాబాద్ జట్టు నాలుగు మ్యాచ్‌లు ఆడాలి. మార్చి 23న కెకెఆర్‌తో తొలిమ్యాచ్ ఆడే సన్‌రైజర్స్ ఆ తర్వాత ముంబయి ఇండియన్స్‌తో మార్చి 27వ తేదీ, అదేనెల 31వ తేదీ గుజరాత్ జెయంట్స్‌తోను ఆహ్మదాబాద్‌లో ఆడుతుంది. సన్‌రైజర్స్ జట్టులో అబ్దుల్ సమద్, అభిషేక్‌శర్మ, ఎయిరడెన్ మార్క్‌రమ్, మార్కో జాన్సెన్; రాహుల్‌త్రిపాఠి, వాషింగ్టన్‌సుందర్, గ్లెన్‌ఫిలిప్స్, సన్వీర్‌సింగ్; హెన్రిచ్ క్లాసెన్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ అగర్వాల్, టి నటరాజన్, అన్మోల్‌ప్రీత్‌సింగ్, మయాంక్ మార్కండే, ఉపేంద్రసింగ్ యాదవ్; ఉమ్రాన్ మాలిక్, నితీష్‌కుమార్‌రెడ్డి, ఫజల్‌హక్ ఫరూఖీ, షాబాజ్ అహ్మద్, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, పాట్‌కమిన్స్, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్‌సింగ్, జతవేద్ సుబ్రహ్మణ్యన్‌లు జట్టులో ఉంటారు.

## 'ఎక్స్' ఖాతాల నిలిపివేతకు కేంద్రం ఆదేశం!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** భారత ప్రభుత్వం కొన్ని నిర్ధిష్ట ఖాతాలు, పోస్టులపై చర్యలు తీసుకోవాల్సిందిగా తమకు ఆదేశాలు జారీ చేసిం దని ప్రముఖ సామాజిక మాధ్య మ సంస్థ ఎక్స్ బుధవారం వెల్లడించింది. అందుకనుగుణం గా వాటిని నిలిపివేశామని తెలిపింది. అయితే ఇలాంటి చర్య లతో తాము విభేదిస్తున్నామని పేర్కొంది. తమ వేదికపై ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపింది. తమ విధానాలకు అనుగుణంగా భారత ప్రభుత్వ ఆదేశాలను సవాలు చేస్తూ రిట్ అప్పీలు దాఖలు చేసినట్లు ఎక్స్ వెల్లడించింది. ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపింది. అలాగే తమ చర్యల కారణంగా ప్రభావిత మైన యూజర్లకు నోటీసులు కూడా అందించామని చెప్పింది. చట్టపరమైన పరిమితుల కారణంగా, ప్రభుత్వ ఆదేశాలను బహిర్గతం చేయలేకపోతున్నామని తెలిపింది. కానీ పారదర్శకత కోసం వాటిని అందరి ముందు ఉంచడం చాలా అవసరమని వ్యాఖ్యానించింది. లేదంటే జవాబుదారీతనం లోపిస్తుందని, ఏకపక్ష నిర్ణయాలకు దారితీస్తుందని భావిస్తున్నట్లు పేర్కొంది. ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగుతున్న రైతుల ఆందోళనలకు సంబంధించిన దాదాపు 177 ఖాతాలను బ్లాక్ చేయాలని కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ ఎక్స్‌ను ఆదేశించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. అన్నదాతల ఆందోళనతో పంజాబ్-హర్యానా సరిహద్దులోని ఖనౌరీ బుధవారం యుద్ధ భూమిని తలపించిన విషయం విదితమే. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడం, అన్నదాతలు రాళ్ల రువ్వడం లాంటి ఘటనలతో ఒక్కసారిగా హింస చెలరేగింది. ఈ తరుణంలో ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు ఎక్స్ ప్రకటించడం విశేషం.



## బైజూస్ రవీంద్రన్‌పై ఇడి లుక్ అవుట్ నోటీస్..

**ముంబై, ఫిబ్రవరి 22:** కొన్ని నెలల కిందట ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ విద్యకు వేదికగా నిలిచిన బైజూస్ సంస్థ భవిష్యత్తు అంధకారంలోకి జారుకుంటోంది. దేశీయ స్టార్టప్ కంపెనీ ఆర్థిక పరిస్థితిపై అంతర్జాతీయంగానూ నీలినీడలు అలుముకుంటున్నాయి. శుక్రవారం హై-వోల్టేజ్ ఇన్వెస్టర్ల సమావేశానికి ముందు బైజూ రవీంద్రన్ కళ్ల 'లుక్ అవుట్ నోటీసు', ఎడ్టెక్ కంపెనీ వ్యవస్థాపకుడికి దేశంలో జరిమానా విధించకుండా చూసేందుకు బైజూ రవీంద్రన్‌పై లుక్ అవుట్ సర్క్యూలర్ జారీచేయాలిన ఈడీ పట్టుబట్టింది. బైజూస్ దేశం నుంచి విదేశీ నిధులను తరలించిందని, వాటిని విదేశాల్లో పెట్టుబడులకు పంపినట్లు పేర్కొంది. ఇది ఫెమా-1999 నిబంధనలను ఉల్లంఘనగా పేర్కొంది. భారత ప్రభుత్వానికి ఆదాయాన్ని కోల్పోయేలా చేసిందని ఈడీ ఆరోపించింది. కంపెనీపై ఏప్రిల్ 2023 దాడి తర్వాత 2011-2023 వరకు కంపెనీ సుమారు రూ.28వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పొందినట్లు బైజూస్‌పై ఫెమా సెర్చ్ వెల్లడి చేసినట్లు ఈడీ ప్రకటించింది. ఈ క్రమంలో




కంపెనీ వివిధ దేశాలకు దాదాపు రూ.9,754 కోట్లను తరలించినట్లు కనుగొంది. బైజూ రవీంద్రన్‌కు ఇప్పటికే లుక్ అవుట్ నోటీసు జారీచేయబడింది. బైజూకి చెందిన కొందరు పెట్టుబడిదారులు అతనిని తొలగించాలని డిమాండ్‌చేశారు. దీంతో ఈ శుక్రవారం రవీంద్రన్ హై-వోల్టేజ్ ఇజిఎంని ఎదుర్కోవలసి వచ్చింది. రవీంద్రన్ గత మూడేళ్లగా ఢిల్లీ- దుబాయ్ మధ్య ఎక్కువగా ప్రయాణిస్తున్నట్లు వెల్లడైంది. బైజూ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలుచేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు స్పందించింది. ఎంపిక చేసిన పెట్టుబడి దారులు ఫిబ్రవరి 23న సమావేశమైన ఇజిఎంలో ఆమోదించాలని ప్రతిపాదించిన ఏదైనా తీర్మానం ఈ పిటిషన్‌పై తుది విచారణ, పరిష్కారమయ్యే వరకు చెల్లదని ఉత్తర్వులో పేర్కొంది. అయితే షెడ్యూల్ ప్రకారం ఇజిఎంను కొనసాగించేందుకు కోర్టు అనుమతించింది. ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్-1996లోని సెక్షన్ 9 కింద బైజూ పిటిషన్ దాఖలు చేశారు. చట్టపరంగా బైజూ విషయంలో జరిగిన తప్పులను వారు ఎత్తిచూపారు. ప్రస్తుతం స్టార్టప్ కంపెనీ విదేశీ మారకద్రవ్య ఉల్లంఘన ఆరోపణలను కూడా ఎదుర్కొంటోంది.

## టెల్కోల్లో నంబర్‌వన్ జియో ఆ తర్వాతే ఎయిర్‌టెల్!

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశంలోని అన్ని టెల్కోల కంటే రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, భారతీ ఎయిర్‌టెల్‌లు మాత్రమే ఎక్కువ చందాదారులను రాబట్టుకోగలిగాయి. ముఖేష్ అంబానీ ఆధ్వర్యంలోని జియో 39.94 లక్షల నికర చందాదారులున్నారు. నవంబరులో 34.47 లక్షల మందిని చేర్చుకున్నట్లు ట్రాయ్ ప్రకటించింది. డిసెంబరు నెల గణాంకాలను పరిశీలనచేస్తే తర్వాతస్థాయిలో భారతీ ఎయిర్‌టెల్ నిలిచింది. 18.5 లక్షలతో రెండో కంపెనీగా నిలిచింది. అంతకుముందు నెలకంటే ఎక్కువమందిని చేర్చుకోగలిగింది. అంతకుముందు నెలకంటే కొంత ఎక్కువ మందిని చేర్చుకోగలిగింది. సునీల్‌భారతి మిట్టల్ అధ్వర్యంలోని కంపెనీకి నవంబరులో నికరంగా 17.47 లక్షలమంది చందాదారులు వచ్చిచేరారు. ఇక ఇతరత్రా వొడాఫోన్ ఐడియా 13.68 లక్షలమంది చందాదారులను కోల్పోయింది. అంతకుముందునెలలో కూడా 10.73 లక్షలమంది చందాదారులు ఇతర నెట్‌వర్క్‌లవైపు మళ్లిపోయారు. మొత్తంగా నవంబరు డిసెంబరునెలల్లో మొబైల్ కనెక్షన్లు 35.78శాతం పెరిగాయి. 43.22 లక్షలకు చేరినట్లు ట్రాయ్ ప్రకటించింది. బిఎస్ఎన్ఎల్ పరంగాచూస్తే కొంత మంద గమనంతో ఉంది. 1.5 లక్షల మంది చందాదారులను నష్టపోయింది. అంతకుముందు నెల కంటే సుమారు 84శాతం మంది తగ్గారు. ఇపుడు కొనసాగుతున్న చందాదారులపరంగా చూస్తే 98.9 శాతంతో ఎయిర్‌టెల్ ముందంజలో ఉంది. జియో క్రియాశీలక చందాదారులు 92.32 శాతానికి తగ్గారు. అంతకుముందు నెలలో 93.87శాతం ఉన్న చందాదారుల సంఖ్య కొంతమేర తగ్గింది. మొబైల్ పోర్టబిలిటీ కోసం డిసెంబరులో 1.24 కోట్లమంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా చూస్తే దేశవ్యాప్తంగా 91.47 కోట్ల మంది మొబైల్ పోర్టబిలిటీకి విజ్ఞప్తులు పంపించినట్లు తేలింది.





## భారత్‌హైవేస్ ఇన్విఐటి రూ.2500 కోట్ల ఐపిఒ

**ముంబై, ఫిబ్రవరి 22:** భారత్ హైవేస్ ఇన్విట్ మౌలికవనరుల ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు గురువారం ఐపిఒను ప్రకటించింది. 2500 కోట్ల మేర నిధులు సమీకరించేందుకు ఐపిఒను ఈ నెల 28 నుంచి జారీచేస్తున్నట్లు ప్రకటించింది. ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ ఇన్‌ఫ్రా రంగంలో మరింతగా బలపడుతున్న ఈ సంస్థ మార్చి ఒకటి వరకూ బిడ్ల కొనుగోలుకు గడువు విధించింది. ధరలు 98 నుంచి 100 రూపాయలుగా ఉన్నట్లు భారత్‌హైవేస్ ఇన్విఐటి ప్రకటించింది. ఈ నిధుల సమీకరణతో వచ్చిన మొత్తాన్ని ప్రాజెక్టు ఎస్పీవీలకు రుణపరపతిని అందించి వారి దీర్ఘకాలిక బకాయిలు చెల్లించుకునే వెసులుబాటును కల్పిస్తామని ప్రకటించింది. ఈ సంస్థను ఆస్తులు సంపాదించడం, పర్యవేక్షించడం, విభిన్న మౌలికవనరుల రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా హైవే ఇన్విఐటిని ఏర్పాటుచేసింది. ప్రాథమికంగా ఈ పోర్టుఫోలియోలో ఏడు రోడ్డుప్రాజెక్టులున్నాయి. హైబ్రిడ్ యాన్యుయిటీ మోడల్‌లో ఉంటుంది. పంజాబ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 497.292 కిలోమీటర్ల నిడివి గల రోడ్లను ఆధునీకరిస్తోంది. అదనంగా ఈఇన్విఐటి జీఆర్ ఇన్‌ఫ్రాతో ఒప్పందం చేసుకుంది. కొన్ని రోడ్డు ప్రాజెక్టులను ఇన్విఐటికి తొలి బిడ్డర్‌గా ఆఫర్ అందించే హక్కులు పొందింది. కాగాఈ ఐపిఒలో వచ్చే 75శాతం మొత్తం అర్హులైన సంస్థాగత బిడ్డర్లకు కేటాయించారు. 25శాతం ఇతర ఇన్వెస్టర్లు అంటే ఎన్ఐఐలకు కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 150యూనిట్లు దరఖాస్తుచేయాలి. ఆ తర్వాత 150 యూనిట్ల గుణికాల్లో బిడ్లు దాఖలుచేయవచ్చు.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాల మధ్య నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 535.15 పాయింట్లు పెరిగి 73,158.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 162.40 పాయింట్లు పెరిగి 22,217.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.84గా ముగిసింది. హెచ్‌సిఎల్‌టెక్, ఐటిసి, మహీంద్రాఅండ్‌మహీంద్రా, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి, విప్రో, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, భారతీఎయిర్‌టెల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## అనంత్-రాధిక ప్రీ వెడ్డింగ్‌కు కార్పొరేట్ సెలబ్రిటీలు..

**ముంబై, ఫిబ్రవరి 22:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ, నీతాఅంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ త్వరలో ఓ ఇంటివారు కాబోతున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్‌ను వివాహమాడనున్నారు. 2022 డిసెంబర్‌లోనే వీరికి నిశ్చితార్థం జరగ్గా, ఈ యేడాది జులైలో వీరు వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఈ పెళ్లి వేడుక కంటే ముందు గుజరాత్‌లోని జామ్‌నగర్ అతిపెద్ద ఈవెంట్‌కు వేదిక రానుంది. దీనికి వివిధ దేశాలకు చెందిన అపర కుబేరులు, వివిధ కంపెనీల సిఇఒలు, పలు దేశాల రాజకీయ ప్రముఖులు రానుండడంతో సందడి వాతావరణం నెలకోనుంది. మార్చి 1-3 తేదీల మధ్య జామ్‌నగర్‌లోని రిలయన్స్ కాంప్లెక్స్‌లో అనంత్-రాధిక ప్రీవెడ్డింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌కు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, అడోబ్ సిఇఒ శంతను నారాయణ్ హాజరుకానున్నారు. వీరితో పాటు బ్లాక్‌రాక్ సిఇఒ ల్యారీ పింక్, బ్లాక్‌స్టోన్ ఛైర్మన్ స్టీఫెన్ స్క్వార్జ్‌మ్యాన్, డిస్నీ సిఇఒ బాబ్ ఐగర్, ఇవాంకా ట్రంప్, ఖతార్ ప్రధాని మహ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్‌థాని విచ్చేయనున్నారు. మోర్గాన్ స్టాన్లీ, బ్యాంకు ఆఫ్ అమెరికా, బెర్క్‌షైర్ హాథ్‌వే వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో పాటు కెనడా, స్వీడన్, ఆస్ట్రేలియా, బొలీవియా దేశాల మాజీ ప్రధానులు, భూటాన్ రాజు, రాణి తదితరులు ఈ వేడుకకు హాజరుకానున్నారు.



# వాణిజ్యం

## 10 లక్షల కోట్ల డాలర్లకు భారత్: డబ్ల్యూఇఎఫ్ అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** రాబోయేకొన్నేళ్లలో భారత్ 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని 'ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఇఎఫ్)' అధ్యక్షుడు బోర్గే బ్రెండే అంచనా వేశారు. ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మూడో స్థానానికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌లో ఉన్న ఆశావహ దృక్పథం ప్రస్తుతానికి ప్రపంచంలో మరెక్కడా కనిపించడం లేదని గురువారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. సమయంవచ్చినప్పుడు భారత ప్రభుత్వ సహకారంతో డబ్ల్యూఇఎఫ్ ఇండియా సమ్మిట్ ద్వారా తిరిగి దేశానికి రావాలనుకుంటున్నట్లు బ్రెండే తెలిపారు.



యేటా జనవరిలో దావోస్ కేంద్రంగా జరిగే డబ్ల్యూఇఎఫ్ సమావేశానికి ప్రధాని మోడీకి ఎప్పటికీ ఆహ్వానం ఉంటుందని తెలిపారు. భారత్ కొన్నేళ్లపాటు ఏడు శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేశారు. గత కొంతకాలంగా దేశంలో కీలక సంస్కరణలు చోటుచేసుకున్నాయని తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా ఊపందుకున్నాయని పేర్కొన్నారు. తయారీ కార్యకలాపాలు పెద్దఎత్తున జరుగుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు సంప్రదాయ పద్ధతిలో కంటే డిజిటల్ వాణిజ్యమే వేగంగా విస్తరిస్తోందని బ్రెండే తెలిపారు. ఈ తరుణంలో డిజిటల్ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతిని కొనియాడారు. మరోవైపు వచ్చే కొన్నేళ్లలో అంతర్జాతీయ వేదికలపై దౌత్యపరంగా భారత్ తనదైన పాత్ర పోషిస్తుందన్నారు. చాలా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం నుంచి భారత్ దూరంగా ఉండగలిగిందన్నారు. పొరుగు దేశాలతో సవాళ్లు ఎదురైనప్పటికీ, వాటిని సమర్థంగా ఎదుర్కోగలిగిందని తెలిపారు. భారత్ 2027 నాటికి ఐదు లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ జెఫరీస్ అంచనా వేసింది. తద్వారా జర్మనీ, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపింది. 2030నాటికి పదిలక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులు భారత్‌ను విస్మరించడం సాధ్యమయ్యే పనికాదని అభిప్రాయపడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14